ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
తాడేపల్లిగూడెం
: fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
10-4-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 68 పేజీలు: 10+4 వెల: 6.50

విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం

బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమత

5లో

## మోడీ ఏదో రోజు దేశాన్ని అమ్మేస్తారు



### మతతత్వ విధానంతో నాడు వలసపాలకులు నేడు సంఘ్ పాలకులకు లబ్ది

### దేశసార్వభౌమాధికార సాధనకు రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేపట్టాలి

### బ్యాలెట్‌తో ఎన్నికలు జరపాలి, గోల్‌మాల్ ఇవిఎంలు ఇక మనకొద్దు

### అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

**హైదరాబాద్, ఏప్రిల్ 9,ప్రభాతవార్త:** దేశంలో కార్పొరేట్ సంస్థల గుత్తాధిపత్యంతో సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్ళుతుందని ఇలాగే కొనసాగితే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని ఏదో ఒకరోజు అమ్మేస్తారని అఖిలభారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం గుజరాత్‌లోని సర్దార్ వల్ల భాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన సిడబ్ల్యుసి సమావేశంలో ఆయన పాల్గొని ప్రధానమంత్రి నరేంద్రమోడి విధానాలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మలికార్జున్ ఖర్గే తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దేశంలోని సామాన్య ప్రజల సొమ్మును కొందరు సంపన్న స్నేహితులకు మోడీ ప్రభుత్వం దోచిపెడుతోందని ఆరోపించారు. ఏకఛత్రాధిపత్యంతో నడిచే వ్యాపార సామ్రాజ్యాలను నిర్మించి పేదలను మరింత పేదలుగా చేయిస్తున్నారని దుయ్యబట్టారు. దేశంలోని పలు ప్రభుత్వరంగ సంస్థలను నరేంద్రమోడీ ఇష్టారాజ్యంగా స్నేహితులకు కట్టబెట్టడాన్ని అందరూ కళ్లారా చూస్తున్నారని అన్నారు.
ఈ దేశాన్ని కుల్లగుత్తాగా అమ్మేసేరోజు మరెంతో దూరంలో లేదని ఆయన >>2

# పన్ను ఎగవేతకు ఎఐతో చెక్

## సొంత రాబడులు పెరిగితేనే రాష్ట్ర వృద్ధి

## ఆదాయశాఖల సమీక్షలో చంద్రబాబు



**విజయవాడ, ఏప్రిల్ 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలా సొంతంగా ఆదాయం పెంచుకునేలా పూర్తి స్థాయి కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. పన్నుల వసూళ్లు పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ పనిచేయాలన్నారు. మరిన్ని ఆదాయ మార్గాలను వెతకడంతో పాటు, ఎక్కడ ఆదాయం తక్కువగా నమోదవుతుందో దానికి గల కారణాలను వెతికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. పన్నుల చెల్లింపుల దగ్గర నుంచి రశీదులు, నోటీసులు జారీ ప్రక్రియ అంతా ఆన్‌లైన్‌లో జరగాలని చెప్పారు. బుధవారం సచివాలయంలో ఆదాయార్జన శాఖల అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించింది. ఫలితంగా మనం అధికారంలోకి వచ్చినప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని చూసాం, నిర్మాణాత్మకంగా అడుగులు వేస్తూ ఈ 10నెలల్లో ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టామన్నారు. తల్లికి వందనం, రైతులకు పెట్టుబడిసాయం ఇతర సంక్షేమ పథకాల అమలుకు సిద్ధమవుతున్నామన్నారు. పాలన వ్యవస్థలో అనేక మార్పులు తీసుకుని వస్తున్నామన్నారు. ఈ క్రమంలో రాష్ట్రానికి ఆర్థిక అర్జన పెంచుకోవాలన్నారు.

**పన్నుఎగవేతలు ఉండకూడదు**

మున్సిపల్ శాఖ ఇచ్చిన ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల ద్వారా రాష్ట్రంలో వెయ్యి మందికి పైగా బిల్డర్లు అసలు రిజిస్టర్ కాలేదని ఏఐ గుర్తించింది. అయితే, తప్పనిసరిగా జీఎస్టీ రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికే ప్రభుత్వం ఎటువంటి ఆమోదాలైనా తెలపాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. పన్ను ఎగవేతదారులను పసిగట్టేందుకు ఎఐని వినియోగించుకోవాలని చెప్పారు. అన్ని ఆదాయార్జన శాఖల్లోనూ ఇదే తరహా ప్రక్రియ అమలు చేసి పకడ్బందీగా పన్ను వసూళ్లు చేయాలన్నారు. టెక్నాలజీని వినియోగించుకోవడం ద్వారా వ్యాపారులకు పన్ను చెల్లింపులు, అనుమతులు వంటివి సులభతరం అవుతున్నాయనే విషయాన్ని వారికి తెలియజేయాలన్నారు. గత ప్రభుత్వంలా వ్యాపారులను వేధించడం కూటమి ప్రభుత్వ విధానం కాదని... వారితో సమన్వయం చేసుకుంటూ నిబంధనల ప్రకారం రావాల్సిన పన్నులన్నీ చెల్లించేలాచూడాలని ముఖ్యమంత్రి అన్నారు. పన్నుచెల్లింపుదారులు, జిఎస్టీ పోర్టల్, ఏపీ రాష్ట్ర డేటా సెంటర్, ఎపిసిటిడి... ఇలా మొత్తం శాఖల సమాచారాన్ని ఎఐతో అనుసంధానించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పన్ను చెల్లింపుదారులకు నోటీసుల జారీకి, గ్రీవెన్స్‌లు స్వీకరించడానికి ఎఐని వినియోగించి ప్రభుత్వ యంత్రాంగంలో మరింత వేగం పెంచవచ్చని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న రాష్ట్ర సొంత ఆదాయ లక్ష్యం రూ.1,37,412 కోట్లను 100 శాతం ఆర్జించేలా అన్ని శాఖలు కృషి చేయాలని చెప్పారు.

**రాష్ట్ర సొంత ఆదాయంలో 2.2 శాతం వృద్ధి**

2023-24 ఆర్థిక సంవత్సరంతో పోల్చుకుంటే 2024-25కి గాను రాష్ట్రానికి సొంతంగా ఆదాయంలో 2.2శాతం వృద్ధి నమోదైంది. రాష్ట్ర ప్రభుత్వానికి పన్నుల రూపంలో వచ్చే ఆదాయంలో వృద్ధి 4.1 శాతం పెరగ్గా, పన్నేతర ఆదాయం మాత్రం ఆశించిన స్థాయిలో లేదు. జిఎస్టీలో 4.9 శాతం వృద్ధి, ప్రొఫెషనల్ ట్యాక్స్‌లో 15.2శాతం వృద్ధి, ఎక్సైజ్ ఆదాయంలో 24.3 శాతం వృద్ధి నమోదైంది. మనం సమర్థవంతంగా అడుగులు వేస్తే మంచి ఆదాయం సాధించ వచ్చు నన్నారు. పన్నేతర ఆదాయ వర్గాల్లో మనం సరైన దృష్టిని పెట్టనందు వల్లనే అనుకున్న లక్ష్యాలను సాధించలేదన్నారు. ఈ విషయంలో మనం >>2




## ప్రజలవద్దకే పాస్‌పోర్టు సేవలు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొబైల్ పాస్‌పోర్టు సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఇందుకు అధికారులు నలుగురు సిబ్బందితో కూడిన పాస్‌పోర్టు సేవా మొబైల్ వ్యాన్ సిద్ధం చేశారు. కార్యాలయానికి వెళ్లలేని వారు మారుమూల ప్రాంత ప్రజలు ఊరిలోనే ఉండి ఈ వ్యాన్ సాయంతో పాస్‌పోర్టు పొందొచ్చు. వ్యాన్ ఎప్పుడు, ఎక్కడికి వస్తుందో అధికారులు సంబంధిత వెబ్‌సైట్‌లో ముందుగానే పేర్కొంటారు. పాస్‌పోర్టు తీసుకోవాల్సిన వారు ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకొని, వ్యాన్ వద్దకు వెళ్తే సరి. అక్కడ సర్టిఫికెట్లు పరిశీలించి వేలిముద్రలు ఫోటోలు తీసుకుని ప్రక్రియ పూర్తి చేస్తారు. వెరిఫికేషన్ పూర్తయ్యాక పాస్‌పోర్టు పోస్టులో ఇంటికే పంపిస్తారు. ఈ వాహనాన్ని మంగళవారం విజయవాడ ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం ప్రారంభం సందర్భంగా పరిచయం చేశారు. త్వరలో పూర్తిస్థాయి సేవలు అందుబాటులోకి తేనున్నట్లు అధికారులు తెలిపారు.

# మహిళలపై నేరాలను అరికట్టాలి

## గంజాయి నియంత్రణపై ఉక్కుపాదం

## హోం మంత్రి అనిత ఆదేశాలు


బుధవారం మీడియాతో మాట్లాడుతున్న హోంమంత్రి అనిత

**శ్రీకాకుళం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త:** మహిళలు, బాలికలు భద్రతకు మొదటి ప్రాధాన్యత ఇస్తూ, జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టాలని విశాఖపట్నం రేంజ్ పరిధిలో గల పోలీస్ అధికారులను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత సూచించారు. రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత శ్రీకాకుళం జిల్లాకు విచ్చేసిన సందర్భంగా బుధవారం ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించి ముందుగా పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపినాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి, విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎఎస్పీ అంకిత సురాన రాష్ట్ర హోం శాఖమంత్రి వంగలపూడి అనిత పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జానపద కళాకారుల చేసిన తప్పెటగుళ్ళ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం జిల్లా పోలీస్ కార్యాలయం సమీక్ష సమావేశ మందిరంలో విశాఖపట్నం రేంజ్ పరిధిలో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల పోలీసు అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కెవి.మహేశ్వరరెడ్డి శ్రీకాకుళం జిల్లాలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, ఫోక్సో, గంజాయి వంటి మాదక ద్రవ్యాలు కేసులు, గ్రేవ్ ప్రాపర్టీ కేసులు నమోదు, నేర నియంత్రణ చర్యలు, కేసులు దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, సిసి కెమెరాలు ఏర్పాటు, డ్రోన్ కెమెరాల నిఘా, పర్యవేక్షణ, శక్తి పెట్రోలింగ్ బృందాల పనితీరు, సిబ్బంది వారి సంక్షేమ కార్యక్రమాలు తదితర ముఖ్యమైన అంశాలపై హోమ్ మినిస్టర్‌కు జిల్లా ఎస్పీ శ్రీకాకుళం జిల్లా సంబంధించిన నేర గణంకాలు తెలియజేశారు.
విశాఖపట్నం రేంజ్ పరిధిలో నేర నియంత్రణ చర్యల్లో భాగంగా గడచిన 10 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత అంశాలలో మహిళలు, బాలికలు సంబంధించిన నేరాలు, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాలు నివారణ, సైబర్ కేసులు నమోదు, నేరగాళ్ల నేర ప్రవృత్తి గురించి క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తూ నేరాలు అరికట్టేందుకు జిల్లా ఎస్పీలతో పాటు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది కష్టపడి పని చేస్తున్నారని రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర హోం శాఖామంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీసు ప్రతిష్ట పెంచేలా ప్రతి అధికారి సిబ్బంది సమన్వయంతో కలిసి విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు దశల వారీగా పోలీసు శాఖకు మౌలిక వసతులు కల్పిస్తామని ఈ క్రమంలో పోలీసు వాహనాలు, ఫింగర్ ప్రింట్ పరికరాలు, సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలను అందిస్తామని పేర్కొన్నారు. శిక్షలు శాతం పెంచేందుకు మరింత కేసులు దర్యాప్తు చేయాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి బృందాలు ద్వారా సెల్ఫ్ డిఫెన్స్ శిక్షణ తరగతులు నిర్వహించాలని, ప్రత్యేక కార్యాచరణతో డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేయించాలని ఆమె అన్నారు.
పురుష విద్యార్థులకు చట్టాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక ఒక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంపై నైపుణ్యం కలిగి ఉన్న సిబ్బందిని నియమించి సైబర్‌కేసులు త్వరితగతిన చేధిం >>2

## సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

**విజయవాడ, ఏప్రిల్9, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి రాజధాని అమరావతిలో సొంతింటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారు. చంద్రబాబు, భువనేశ్వరి, లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్‌లు పూజా కార్యక్రమం నిర్వహించారు. వెలగపూడి సచివాలయం వెనక నం.9 రహదారి పక్కనే ఇంటి నిర్మాణం చేపట్టారు.
స్థలంలో నైరుతి మూలన శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఎక్కువ భాగం పచ్చదనం, మొక్కల కోసం కేటాయించారు. నిర్మాణ బాధ్యతను ఎస్ఆర్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించారు. తాత్కాలిక హైకోర్టు, సచివాలయం మధ్యన ఉన్న ఈ స్థలానికి నాలుగు వైపులా రోడ్లు ఉండడం విశేషం. తూర్పున ఎన్10 రోడ్డు, ఉత్తరం వైపు ఇ6 రహదారులు ఉన్నాయి. పశ్చిమం, దక్షిణాన లేఅవుట్‌లోని అంతర్గత రోడ్లు వెళ్తాయి. ఈ ప్లాట్‌కు అనుకుని రోడ్డు ఉంది. దీని పక్కనే ఉన్న వెయ్యి చదరపు గజాల ప్లాట్‌ను మల్కాపురం గ్రామానికి చెందిన రైతు నుంచి కొనుగోలు చేసినట్లు తెలిసింది.
గతేడాది డిసెంబరులో వెలగపూడి రెవెన్యూ పరిధిలో 5 ఎకరాల విస్తీర్ణంలోని నివాస ప్లాట్‌ను అదే గ్రామానికి చెందిన రైతు కుటుంబం నుంచి సిఎం చంద్రబాబు కుటుంబ >>2

## 23 వరకు వంశీ రిమాండ్ పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. గన్నవరం టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో ఆయన రిమాండ్‌ను మరోసారి సిఐడి న్యాయస్థానం పొడిగించింది. ఏప్రిల్ 23 వరకు రిమాండ్ విధిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో వంశీతో పాటు రిమాండ్ ఖైదీలుగా ఉన్న మరో తొమ్మిది మందిని బుధవారం నాడు సిఐడి అధికారులు న్యాయస్థానంలో హాజరు పరిచారు. అటు, సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో ఆయనకు న్యాయస్థానం మంగళవారం నాడు రిమాండ్‌ను పొడిగించింది. ఈ నెల 22 వరకు రిమాండ్ పొడిగిస్తూ విజయవాడ ఎస్సీ, ఎస్టీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు గ్రీన్ సిగ్నల్

## రూ. 1332 కోట్లతో తిరుపతి కాట్పాడి డబ్లింగ్ పనులు

**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అంశాలు కొలిక్కి వస్తున్నాయి. విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్రం దృష్టి సారించింది. ఇందులో భాగంగా అమరావతి హైదరాబాద్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే పట్టాలెక్కనుంది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక రూపకల్పనకు రోడ్లు, ఉపరితల రవాణా సత్వర చర్యలను ప్రారంభించాలని కేంద్ర హోం శాఖ ఆదేశించింది .దీంతో తొందర్లోనే అమరావతి రింగ్ రోడ్డు, హైదరాబాద్ రీజినల్ రింగ్ ఉత్తర భాగం అనుమతులురానుండగా ప్రక్రియ ప్రారంభం కానుంది. ప్రభుత్వ ఉన్నతాధికారులతో గత నెల 3న జరిగిన కేంద్ర హోంశాఖ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చట్టంలోని లేని ఇరు రాష్ట్రాలకు చెందిన ముఖ్యమైన అంశాలపైనా పురోగతి లభించింది. ఫిబ్రవరి 3న కేంద్ర హోంశాఖ కార్యదర్శి నేతృత్వంలో జరిగిన సమావేశానికి వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆంధ్రప్రదేశ్ తెలంగాణా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**తిరుపతి - కాట్పాడి డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం**

తిరుపతి నుంచి కాట్పాడి వరకు రూ.1,332 కోట్లతో డబ్లింగ్ పనులకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన వివరాలను కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. ఈ ప్రాజెక్టు ద్వారా తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి కోట క్షేత్రాలకు లక్షల్లో భక్తులు తరలి వస్తారని చెప్పారు. తిరుపతి, వెల్లూరు ప్రాంతాలు వైద్య, విద్య హబ్‌లుగా ఉన్నాయని అన్నారు. దీనితో రాయలసీమ రీజియన్‌కు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్స్, సిమెంట్, స్టీల్ తయారీ కంపెనీలకు కూడా లబ్ధి పొందుతాయని ఆయన వివరించారు ఈ ప్రాజెక్టు ద్వారా చిత్తూరు, తిరుపతి, వెల్లూరు జిల్లాకు లబ్ధి చేకూరుతుందని అశ్వినీ వైష్ణవ్ వివరించారు. ఇందులో భాగంగా 17 మేజర్, 327 మైనర్ వంతెనలువస్తున్నాయని చెప్పారు. అదేవిధంగా 7 పైవంతెనలు, 30 అండర్ >>2

## ఎపి భవన్ పౌరసరఫరాల శాఖ దుకాణంలో మంత్రి నాదెండ్ల తనిఖీలు


బుధవారం ఎపిభవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న మంత్రి నాదెండ్ల

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీలో ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో ప్రజా ఫిర్యాదు మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణంలో బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. షాపులో బియ్యం నాణ్యతను మంత్రి నాదెండ్ల, పౌరసరఫరాల శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్ , ఎపి భవన్ రెసిడెంట్ కమిషనర్ లవ్ అగర్వాల్ పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం ఎక్కువగా ఉందని గమనించారు. అలాగే బియ్యం బస్తా తూకంలో తేడా రావడంతో సిబ్బందిపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.
పౌర సరఫరాల శాఖ పేరుతో ఇక్కడ బియ్యం షాపు నడిపిస్తున్నారని.. వెంటనే షాపును సీజ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమ్మే బియ్యంలో నాణ్యత లేదని.. 26 కేజీల బియ్యం బస్తా 25 కేజీలు మాత్రమే ఉందని తెలిపారు. వేయింగ్ మిషన్ కూడా సరిగా పనిచేయడం లేన్నారు. 26 కేజీల బియ్యం బస్తాను చెక్ చేయగా.. అందులో నూకల >>2

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### కోస్తాంధ్ర జిల్లాల్లో విస్తారంగా వర్షాలు

### పలు చోట్ల పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రానున్న 24 గంటల్లో ఉరుములతో కూడిన వర్షాలుకురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరించింది. నైరుతి, పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఉత్తర, దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. విశాఖపట్నంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉండటంతో కోస్తాంధ్రకు ఎల్లోఅలర్ట్ జారీచేశారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ రోణంకి కూర్మనాథ్ బుధ, గురువారాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఏప్రిల్ 11న తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.
పిడుగులు పడే అవకాశం ఉన్నందున, ప్రజలు చెట్ల కింద నిలబడవద్దని సూచించారు. ప్రస్తుతం ఏపీలో పగటి ఉష్ణోగ్రతలు అధికంగానే ఉంటున్నాయి. అయితే గత మూడు రోజులుగా సాయంత్రం సమయంలో ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో వడగళ్ళ వానలు పడుతున్నాయి.

# గంజాయి నిర్మూలనకు ఈగల్ టీంలు

## బెల్టుషాపుకు మద్యంసరఫరాచేస్తే కఠిన చర్యలు: మంత్రి కొల్లు రవీంద్ర



**తిరుపతి, ఏప్రిల్ 9ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ను సారా రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా నవోదయం-2ను అమలుచేసేందుకు చర్యలు తీసుకుంటు న్నామని రాష్ట్రగనులు, ఎక్సైజ్‌శాఖల మంత్రి కొల్లురవీంద్ర ప్రకటించారు. గంజాయి నిర్మూలనకు హోమ్‌శాఖతో సమన్వయం చేసుకుంటూ ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసుకున్నామన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా బెల్టు షాపులు నడుస్తూ, వారికి మద్యం సరఫరా చేసేవారిపై చట్టప్రకారం కేసు నమోదు చేసి, కఠిన చర్యలుతీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. రాష్ట్రంలోని ఎక్సైజ్ అధికారులకు ఆదేశాలిచ్చామన్నారు. బుధవారం ఉదయం తిరుపతిలోని సావేరీ అతిధిగృహంలో రాష్ట్ర ఎక్సైజ్ అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. 2019-24 మధ్యకాలంలో ఐదేళ్ళు ఎక్సైజ్ వ్యవస్థను అప్పటి వైసిపి ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. మద్యనిషేధం హామీతో జగన్ అధికారంలోకి వచ్చి మద్యం వ్యాపారాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్నారు. కొత్తపాలసీ పేరుతో వ్యవస్థను విచ్చిన్నం చేసిందన్నారు. రాష్ట్రంలోని డిస్టలరీలనుండి మద్యం షాపుల వరకు వైసిపి నేతలు తమ ఆధీనంలోకి తీసుకుని చలాయించా రన్నారు. 2024లో టిడిపి కూటమి అధికారంలోకి రాగానే కొత్తమద్యం పాలసీని తీసుకువచ్చి అమలుచేశామన్నారు. గతంలో జె బ్రాండ్ మద్యం మాత్రమే విక్రయించారని ఇప్పుడు 6రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని శ్రీకారం చుట్టామన్నారు. అత్యంత పారదర్శకంగా డిప్ నిర్వహించి మద్యం షాపులను కేటాయించామన్నారు. పారదర్శక లైసెన్స్‌లు కేటాయింపుల్లో 1,800కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. టూరిజం పెంపుకు స్టార్ హోటళ్ళకు లైసెన్స్‌ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. అన్ని దుకాణాల్లో డిజిటల్ పేమెంట్ విధానం అమలుచేసి మరింత పారదర్శకత తీసుకువచ్చామని మంత్రి తెలిపారు.



బుధవారం సొతింటి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న సిఎం చంద్రబాబు కుటుంబ సభ్యులు

# సొంతిటి నిర్మాణానికి సిఎం చంద్రబాబు శంకుస్థాపన

>> సభ్యులు కొనుగోలు చేశారు. ఇటీవలే ప్లాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ కూడా పూర్తైంది. జీ ప్లస్ వన్ మోడల్‌లో సొంతింటి నిర్మాణానికి సిఎం శ్రీకారం చుట్టారు. ఏడాదిలోపే నిర్మాణం పూర్తి చేసి గృహప్రవేశం చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇంటి నిర్మాణ ప్లాన్‌ను లోకేశ్ కుటుంబసభ్యులకు వివరించారు. ఈశాన్యంలో ఉండడంతో వాస్తు కోసం తీసుకున్నట్లు సమాచారం. దీన్ని సెక్యూరిటీ పోస్టు, సందర్శకుల వాహనాలు నిలిపేందుకు వినియోగించనున్నారు. వేడుక తిలకించేందుకు పెద్దఎత్తున అక్కడికి వచ్చిన రాజధాని రైతులు కార్యక్రమం ముగిసిన వెంటనే జై చంద్రబాబు, జై అమరావతి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చంద్రబాబు, లోకేశ్‌లు కాన్వాయ్ ఆపి రైతులందరినీ ఆప్యాయంగా పలకరించారు. చంద్రబాబు, లోకేశ్‌లకు రైతులు శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబానికి వెలగపూడి గ్రామస్థులు పట్టు వస్త్రాలు సమర్పించారు. సీఎం కుటుంబ సభ్యులు భూమి పూజ కార్యక్రమం పూర్తి చేసుకుని ఉండవల్లి వెళ్లారు.

# దేశాన్ని అమ్మేస్తారు

>> ఆవేదన చెందారు. పదకొండేళ్లుగా బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఏదో ఒక రీతిలో భారత రాజ్యాంగంపై దాడి చేస్తోందని సమాఖ్య స్ఫూర్తికి తూట్లు పొడుస్తున్నదని విమర్శించారు. రాజ్యాంగ సంస్థలు, సూత్రాలపై దాడి చేస్తోంది. వాటిని రక్షి ంచడానికి మనం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. భారత్‌పై అమెరికా విధిస్తున్న 26 శాతం సుంకాలపై పార్లమెంటులో చర్చించాలని తాము పట్టుబట్టినా, వారు పట్టించుకోలేదన్నారు. భారతదేశం తటస్థ విధానంకు పూర్తిగా తిలోదాకాలు వదిలారని అమెరికాకు మోకరిల్లుతున్నారని దుయ్యబట్టారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై ప్రధాని మోదీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. మతతత్వ విధానాలతో వలస వచ్చిన విదేశీ పాలకులు స్వతంత్రానికి పూర్వం లబ్ధిపొందే వారని ఇప్పుడు మన దేశంలోని మతతత్వం పునాదులపై రాజకీయాలు చేస్తూ ప్రజలను విభజించి సంఘపర్‌వార్ శక్తులు ఎన్నికల్లో గెలిచి మన పాలకులే ఆ పనిని చేస్తున్నారని ఖర్గే దుయ్యబట్టారు. బ్యాలెట్ పేపర్‌తో దేశంలో ఎన్నికలను నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో విపక్షాలను మోసపూరితంగా ఓడించారని ఖర్గే వాపోయారు.యావత్ ప్రపంచం ఇవిఎంల నుంచి బ్యాలెట్ పేపర్ వైపుగా మారుతుంటే, ఇంకా దేశంలో ఇవిఎంలను వినియోగిస్తుండటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఇవిఎంలతో జరుగుతున్నదంతా మోసమేనని ఖర్గే ఆరోపించారు. యావత్ దేశంలోని యువతరం గళమెత్తి మాకు బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికలు కావాలి అని తప్పకుండా అంటారని మల్లికార్జునఖర్గే జోస్యంచెప్పారు. ఇవిఎంల గురించి మేం ప్రశ్నిస్తే, వాళ్లు నిరూపించమని అడుగుతారని కానీ నానాటి నమ్మకం పోతున్నదని అన్నారు. అధికార పార్టీకి లబ్ధి చేకూరేలా, విపక్ష పార్టీలకు నష్టం జరిగేలా వాళ్లు ఇవిఎంలలో మార్పులు చేయించుకున్నారు. మహారాష్ట్ర లాగే హరియాణాలో జరిగింది ఇలాగే అని ఆయన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై విమర్శలు చేశారు. ఓటర్ల జాబితాలను తప్పులతడకగా ఇష్టానుసారంగా తయారు చేస్తున్నారు. మహారాష్ట్రలో బిజెపికి 90 శాతం అసెంబ్లీ సీట్లు రావడం వెనుక మతలబు ఇవిఎంలే అని ఆయన అన్నారు. గతంలో ఎన్నడూ ఆ పార్టీకి అన్ని సీట్లు రానే లేదని గుర్తుచేశారు. ఇదంతా మోసం వల్లే సాధ్యమైందని ఆరోపించారు వాళ్లు ప్రజాస్వామ్యాన్ని కాల రాస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు విమర్శించారు. మేం తప్పకుండా నిజాన్ని బయటపెడతాం,దొంగ తప్ప కుండా దొరుకుతాడు,మా న్యాయవాదులు, నాయకులు దానిపై పనిచేస్తున్నారనని, ప్రస్తుతం మనం రెండో స్వాతంత్ర్య ఉద్యమం చేస్తున్నామని మల్లికార్జున ఖర్గే అన్నారు.

# దేశానికి గుర్తింపుకోసం జైనమతం విశేష కృషి: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** భారత దేశానికి గుర్తింపు తీసుకురావడంలో.. జైన మతం వెలకట్టలేని పాత్రను పోషించిందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచానికి సవాళ్లుగా మారిన ఉగ్రవాదం, యుద్ధం, పర్యావరణ పరిరక్షణ లాంటి సమస్యలకు.. జైన మత విలువలు సమాధానం ఇవ్వగలవన్నారు. నవకర మహామంత్ర దివస్ సందర్భంగా ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రాచీన మతానికి చెందిన సంప్రదాయాన్ని, వారసత్వాన్ని, ప్రబోధనలను రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలిపారు. పార్లమెంట్ బిల్డింగ్ లో జైన తీర్థంకరుల విగ్రహాలు ఉన్నట్లు చెప్పారు. జైన మతంలో ఉన్న అనేకాంతవాదం గురించి ఆయన ప్రస్తావించారు. నిజం అనేది అనేక రూపాల్లో వ్యక్తం అవుతుందన్నారు. జైన మతంలో ఒకరిపై ఒకరు ఆధారపడుతారన్న వాస్తవాన్ని గుర్తింపు ఉందని, అందుకే వాళ్లు స్వల్ప స్థాయిలో కూడా హింసను ఆమోదించరన్నారు. శాంతి, సామర్యం, పర్యావరణ పరిరక్షణలో ఇదే కీలకం అన్నారు. భారతీయ ఆధ్యాత్మిక వైభవానికి జైన సాహిత్యం వెన్నుముకగా నిలుస్తుందన్నారు.

# అమరావతి రాజధాని ప్రాంతంలో క్రడా కొత్త భవనం

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సిఆర్డీఎ) నూతన కార్యాలయాన్ని అమరావతి ప్రాంతంలోకి మారుస్తున్నారు.ఇందుకోసం ప్రత్యేక భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారు.. సిఆర్డీఎ (క్రడా)ప్రధాన కార్యాలయాన్ని విజయవాడ నుంచి అమరావతిలోని రాయపూడి ప్రాంతానికి మార్చనున్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన సిఆర్డీఎ ప్రాజెక్టు కార్యాలయ నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నిర్మాణం మరో రెండు నెలల్లో పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాంగణానికి మారితే రాజధాని పనుల పర్యవేక్షణ మరింత సులభతరంగా ఉంటుంది. ప్రాజెక్టు ఆఫీసుకు ఎదురుగా ఉన్న స్థలంలో ప్రీఫ్యాబ్రికేటెడ్ తరహాలో మూడు నిర్మాణాలు చేపడుతున్నారు. రాజధాని పనులు మొదలుకానున్న నేపథ్యంలో ఉద్యోగుల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. పలువురిని డిప్యుటేషన్‌పై తీసుకుంటున్నారు. వీటిని వీలైనంత త్వరగా పూర్తి చేస్తే పురపాలక శాఖ అనుబంధ విభాగాలైన టిడ్కో, మెప్మా, తదితర వాటిని ఇందులోకి మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అన్నీ ఒకేచోట ఉంటే మెరుగైన పర్యవేక్షణ ఉంటుందని యోచిస్తున్నారు. గత ఏడాది అమరావతి పునర్నిర్మాణ పనులకు సీఎం చంద్రబాబు ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా భవన నిర్మాణాన్ని చూసి మార్పులు సూచించారు. ఈ మేరకు ఇటీవల సిఆర్డీఎ అధికారులు పలు నమూనాలు రూపొందించి ప్రజల ఓటింగ్ ద్వారా ఒకదానిని ఎంపిక చేసి, దాని ప్రకారం నిర్మిస్తున్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడి నుంచి రాజధాని నగరంలో పారిశుద్ధం, వరదలు, ట్రాఫిక్, భద్రత, వాతావరణం, తదితర వాటిని పర్యవేక్షిస్తారు.భవిష్యత్తు అవసరాలకు సరిపోయేలా గత టిడిపి ప్రభుత్వ హయాంలో సీడ్ యాక్సెస్ రోడ్డు పక్కన రాయపూడి వద్ద రూ.69 కోట్లతో పనులు ప్రారంభించారు. మొత్తం 3.62 ఎకరాల్లో ఏడు అంతస్తులతో డిజైన్ చేశారు. కార్యాలయంలో మొత్తం బిల్టప్ ఏరియా 2.42 లక్షల చదరపు అడుగులు. 2.51 ఎకరాలలో ఉద్యానవనాన్ని అభివృద్ధి చేయాలన్నది ప్రణాళిక. రాజధాని ప్రాంతం సీఆర్డీఏకు కీలకం కావడంతో అమరావతిలోనే ఉండాలన్నది చంద్రబాబు ఆలోచన. దీనికి తగ్గట్లు స్మార్ట్‌సిటీ నిధులతో నిర్మాణాన్ని ప్రారంభించారు. అయితే 2019లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిలిచిపోయింది. 2,3,4 అంతస్తులు సిఆర్డీఎ వినియోగించుకోనుంది. 5, 6 అంతస్తులు ఏడీసీఎల్‌కు ఉద్దేశించారు. ఏడో అంతస్తులో పురపాలక మంత్రి పేషీ, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి, డిటిసిపి కార్యాలయాలు ఉంటాయి. ప్రస్తుతం గ్లాస్ బిగింపు, ఎలివేషన్ పనులు సాగుతున్నాయి. లోపల ఉద్యోగులు, అధికారుల ఛాంబర్లు సిద్ధమవుతున్నాయి. కార్యాలయం వెనక వైపు యుటిలిటీ బ్లాక్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయి.

# పన్ను ఎగవేతకు ఎఐతో చెక్

>> గట్టిగా దృష్టి పెట్టాలన్నారు.ఎలా ఇవి రాబట్టాలో ఒక మంచి ఆలోచన చేయాలన్నారు.

**నూతన ఎక్సైజ్ పాలసీ సక్సెస్**

కొత్త ఎక్సైజ్ పాలసీ ప్రకటించిన దగ్గర నుంచి ఆదాయాన్ని పరిశీలిస్తే ప్రభుత్వానికి వచ్చే ఆదాయం గతం కన్నా మెరుగుపడింది. అక్టోబర్ 2024 నుంచి మార్చి 2025 వరకు రూ. 4,330 కోట్ల ఆదాయం రాగా, దాదాపు 33 శాతం ఎక్సైజ్ ఆదాయం పెరిగింది. అలాగే, మున్సిపల్ శాఖలో 202324 కంటే 2024 25లో రూ.500 కోట్లకు పైగా ఆదాయం అదనంగా వచ్చింది. పన్నులకు సంబంధించి ఇంకా సుమారు రూ.2,500 కోట్ల బకాయిలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆస్తులకు సంబంధించిన పన్నులు, అలాగే, ఖాళీ స్థలాల పన్నులు అధికంగా వసూలు కావాల్సి ఉన్నాయి. మార్చి నెలలో ప్రకటించిన 50 శాతం వడ్డీ రాయితీ ప్రకటించడంతో కేవలం 6 రోజుల్లోనే మొత్తం ఆస్తిపన్నులు రూ.240 కోట్లు వసూలయ్యాయని అధికారులు చెప్పారు. మనం నాణ్యమైన మద్యాన్ని వినియోగదారునికి అందస్తున్నామన్నారు.,ఎక్కడా బెల్టు దుకాణాలు లేకుండా చర్యలు చేపట్టామన్నారు.నిబంధనలను పక్కనపెట్టి మద్యం ధరలు పెంచి అమ్మినా,బెల్టు షాపులు నిర్వహించిన నిర్మోహ్మాటంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# నేరాలను అరికట్టాలి

>> చాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్‌పోస్టులు వద్ద నిరంతరం వాహన తనిఖీలు నిర్వహించి గంజాయి వంటి మాదక ద్రవ్యాలు అక్రమ రవాణా అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యాలయాలు, గృహ సముదాయాలు, గ్రామీణ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయించాలని తద్వారా నేరాలు నియంత్రణతో పాటు నేరాలు ఛేధించేందుకు అధికారులు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్‌లకు వచ్చే మహిళలు ఫిర్యాదుదారులు పట్ల పోలీస్ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించి వారు సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి త్వరితగతిన పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. నేర నియంత్రణలో సాంకేతికతను, సిసి కెమెరాలను, డ్రోన్స్ వినియోగించాలన్నారు. నేర నియంత్రణలో సిసి కెమెరాల ఏర్పాటుకు ఎక్కువ ప్రాధాన్యత కల్పించాలని, ముఖ్య కూడళ్లు, ప్రాంతాలు, రద్దీ ప్రదేశాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీని ఆదేశించారు. హోంశాఖామంత్రి అనితకు శ్రీకాకుళం జిల్లా పోలీస్ శాఖ తరపున దుశ్శాలువతో సన్మానించి జ్ఞాపికలను రేంజ్ డిఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి, ఇతర పోలీసు అధికారులు అందజేశారు. ఈ సమీక్ష సమావేశంలో రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వరరెడ్డి,విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ అంకిత సురాన, అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, డీఎస్పీలు సి.హెచ్.వివేకానంద, వివి అప్పారావు, శేషాద్రి, రాంబాబు, భవ్యరెడ్డి, రాఘవులు, శ్రీనివాసరావు, ఎస్బీ సీఐ ఇమ్మాన్యూయెల్ రాజు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బంగ్లా యూనస్ సర్కారుకు భారత్ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** భారత్‌కు సముద్ర ప్రాంతం లేదని అందువల్ల బంగాళాఖాతంపై సమగ్రపర్యవేక్షణఅధికారాలు బంగ్లాదేశ్‌కే ఉన్నాయంటూ ఆదేశ కేర్‌టేకర్‌చీఫ్ మహ్మద్ యూనస్‌చేసిన వ్యాఖ్యలపై భారత్ భారీ షాక్ ఇచ్చింది. బంగ్లా ఎగుమతులకోసం 2020లో ఇచ్చిన ట్రాన్షిప్‌మెంట్ సదుపాయం రద్దుచేస్తూ కేంద్ర పరోక్ష పన్నులబోర్డు కస్టమ్స్ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. 2020 జూన్ 29న ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దుచేయాలనినిర్ణయించారు. అయితే భారత్‌లోకి ఇప్పటికే ప్రవేశించిన కార్గో రవాణాకు అనుమతి ఉంటుందని వెల్లడించింది. 2020 ఉత్తర్వులప్రకారం బంగ్లాదేశ్‌కు చెందినెగుమతులు భారత్‌మీదుగా భూ,జల,వాయుమార్గాల్లో నేపాల్‌భూటాన్, మైన్మార్ వెళ్లేందుకు అనుమతి ఉంది. ఇపుడు దీనిని రద్దుచేయడం వల్ల బంగ్లాకు గట్టిషాక్ ఇచ్చినట్లయిందని నిపుణులు చెపుతున్నారు. టెక్స్‌టైల్స్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులు ఈ రద్దు ఎంతో మేలుచేస్తుందని అంచనా వేస్తున్నారు. ఇక యూనస్ వ్యాఖ్యలపై విదేశాంగమంత్రి జైశంకర్ కౌంటర్ ఇచ్చారు. బంగాళాఖాతలో భారత్‌కు పొడవైన తీరరేఖ ఉందన్నారు. చైనాలో పర్యటించిన తాత్కాలిక సారథి యూనస్ మాట్లాడుతూ భారత్‌లోని ఈశాన్యరాష్ట్రాలు పూర్తిగా భూపరివేష్టితమై ఉన్నందున బంగాళా ఖాతానికి మేమే సంరక్షకులమని ఇదొక పెద్దప్రయోజనాలకు అవకాశం కల్పిస్తోందని, అందుకే మా దేశంలో పెట్టుబడులుప ఎట్టండని యూనస్‌చైనాను ఆహ్వానిస్తూవ్యాఖ్యలుచేసిన సంగతి తెలిసిందే. తదనంతరం బిమ్‌స్టెక్ సదస్సు సందర్భంగా థాయిలాండ్ వచ్చిన యూనస్‌ప్రధానిమోడీతో భేటీ కావడం అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు, హసీనా అప్పగింతవంటి అంశాలు చర్చకు వచ్చాయి.

## నాదెండ్ల తనిఖీలు

>> శాతం ఎక్కువగా ఉందని గమనించారు. కాకినాడకు చెందిన ఈశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి 2021లో షాపు కేటాయించినట్లు తెలుస్తుంది. బియ్యంలో నాణ్యత లేదని వెంటనే షాప్ సీజ్ చేయాలనిమంత్రి నాదెండ్ల ఆదేశించారు. మరో నెల రోజుల్లోగా ఏపీ పౌర సరఫరాల శాఖ తరపున రేషన్ స్టోర్‌ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. నాణ్యమైన బియ్యంతో పాటు ఇతర సరులకును అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. మంత్రి నాదెండ్ల ఆదేశాల మేరకు ఎపి భవన్‌లోని పౌరసరఫరాల శాఖ దుకాణాన్ని అధికారులు సీజ్ చేసారు.దుకాణదారుపై కేసు నమోదు చేసారు.

## గ్రీన్ సిగ్నల్

>> పాస్ బ్రిడ్జలు రానున్నట్లు తెలిపారు. 104 కి.మీ మార్గం రోడ్డుకు బదులు రైలు మార్గానికి రద్దీ మళ్లుతుందన్నారు. తద్వారా 20 కోట్ల కిలోల కార్బన్‌డయాక్సైడ్ తగ్గ తుందని తెలిపారు. అదేవిధంగా 4 కోట్ల లీటర్ల డీజిల్ పొదుపు అవుతుందని వెల్లడించారు.

## తెలంగాణ సిఎ రేవంత్‌పై మంత్రి సత్యకుమార్ తీవ్ర ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఏప్రిల్9:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆంధ్రప్రదేశ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని రేవంత్ రెడ్డి గాడ్సేతో పోల్చుతూ చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. రేవంత్‌రెడ్డి తన ఎన్నికల హామీలను నెరవేర్చలేని అసమర్థ ముఖ్యమంత్రి అని విమర్శించారు. తన చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకే ఆయన మోడీని గాడ్సేతో పోల్చారని అన్నారు. తుమ్మితే ఊడిపోయే పదవిని కాపాడుకోవడం కోసం ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఇలాంటి వ్యాఖ్యలతో ప్రజల దృష్టిని మరల్చడం రేవంత్‌కు అలవాటుగా మారిందన్నారు.సిఎంపదవిని కాపాడుకోవడం కోసం ఆయన స్థాయికి మించి అర్థంపర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపిని అడ్డుకోవడం నెహ్రూ, ఇందిరా, రాజీవ్,సోనియా,రాహుల్ గాంధీ కుటుంబానికే సాధ్యం కాలేదని, ఇక గాంధీ కుటుంబం మోచేతి నీళ్లు తాగే రేవంత్ వల్ల ఏమవుతుందని ఎద్దేవా చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 10-04-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
శుక్ల త్రయోదశి రా1.02
పూర్వఫల్గుణి మ.12.26
వర్జ్యం రా.8.27 - రా.10.14
దు.ఉ.10.05-10.55, 2) మ.3.03-3.53
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం:** ముఖ్యుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మిథునం:** అనుకోని ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. వృత్తివ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ధనలాభం

**కర్కాటకం :** బంధువులతో కలిసి సంతోషంగా గడుపుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. దూరప్రాంతాల నుండి శుభ వార్తలు అందుకుంటారు. నూతన వస్తులాభాలు.

**కన్య :** ముఖ్యమైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**తుల :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకుంటారు. విందు, వినోదాలలో పాల్గొంటారు. వస్తులాభం

**వృశ్చికం:** ఋణబాధలు ఎదురై చికాకులు పెడతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. శ్రమకు తగ్గిన ఫలితం కష్టమే.

**మకరం:** ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహ కరంగా ఉంటాయి. నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** అనుకోని అతిథులనుండి శుభవార్తలు అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తాయి. వస్తు సేకరణ.

**మీనం:** ఉద్యోగాలలో మార్పులు వుంటాయి. కీలక నిర్ణయాలలో జాప్యం జరిగినా నిదానంగా తీసుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



పోర్చుగల్ రాజధాని లిస్బన్‌లోని రాధాకృష్ణ మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఢిల్లీలో ఆ వాహనాలపై ఇక నిషేధమే..!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** వాహనదారుల గుండె ఝల్లుమ భారీ షాకిచ్చింది ప్రభుత్వం. పెట్రోల్, డిజీల్‌తో నడిచే ద్విచక్ర వాహనాలు, సీఎన్‌జీతో నడిచే ఆటోలపై నిషేధం విధిస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. త్వరలోనే అనగా వచ్చే ఏడాది(2026) ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. ఇంతకు ఈ నిషేధం ఎక్కడ అమలు కానుంది అంటే దేశ రాజధాని ఢిల్లీలో. వాయు కాలుష్యంతో తీవ్రంగా ఇబ్బందిపడుతున్న నగరాల్లో ఢిల్లీ ప్రథమ స్థానంలో ఉంది. చలికాలంలో అయితే ఈ సమస్య మరింత పెరుగుతుంది. వాయు కాలుష్య సమస్య పరిష్కారం కోసం ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని పెంచేందుకు అనేక చర్యలు తీసుకుంటుంది. త్వరలోనే ఎలక్ట్రిక్ వెహికల్ పాలసీ 2.0ని అమలు చేసేందుకు రెడీ అవుతోంది. దానిలో భాగంగా కీలక నిర్ణయం తీసుకుంది.

దీని ప్రకారం.. ఆగస్ట్ 15 , 2026 నుంచి ఢిల్లీలో కొత్త సీఎన్‌జీ ఆటోరిక్షాలను రిజిస్టర్ చేయవద్దని ఢిల్లీ ఇంటిగ్రేటెడ్ మల్టీ మోడల్ ట్రాన్సిస్ట్ సిస్టమ్(డీఐఎంటీఎస్), ఢిల్లీ ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్(డీటీసీ) ఆదేశాలు జారీ చేసింది. అలానే ఇప్పటికే ఉన్న సీఎన్‌జీ ఆటోరిక్షాల పర్మిట్లను రెన్యూవల్ చేయవద్దని ఆదేశించింది. అంతేకాక పదేళ్ల దాటిన సీఎన్‌జీ ఆటోరిక్షాలను బ్యాటరీతో నడిచే వాహనాలుగా మార్చాలని సూచించింది. ఆగస్టు 15 తర్వాత కేవలం ఎలక్ట్రిక్ ఆటోరిక్షాలకు మాత్రమే అనుమతి ఉందని ఢిల్లీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

అలానే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌పై కూడా నిషేధం విధిస్తూ డీఐఎంటీఎస్, డీటీఎస్ నిర్ణయం తీసుకుంది. 2026, ఆగస్టు 15 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. అంతేకాక 2026, ఆగస్టు 15 తర్వాత సరుకు రవాణా కోసం వినియోగించే పెట్రోల్, డిజీల్, సీఎన్‌జీతో నడిచే టూవీలర్స్‌కు సంబంధించి కొత్త రిజిస్ట్రేషన్‌లు చేయడానికి అవకాశం లేదని స్పష్టం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య నివారణ చర్యల్లో భాగంగానే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని అధికారులు తెలిపారు. కొత్తగా వాహనాలు కొనుగోలు చేద్దామని భావించే వారు ప్రభుత్వ నిర్ణయాల గురించి తెలుసుకుని.. నిర్ణయం తీసుకోవడం ఉత్తమం అంటున్నారు.

## వైద్యుల పర్యవేక్షణలోనే పవన్ చిన్న కుమారుడు



**విజయవాడ ఏప్రిల్ 9 ప్రభాతవార్తప్రతినిధి:** డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కి సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మంగళవారం అక్కడ జరిగిన అగ్నిప్రమాదంలో బాలుడి కాళ్లు, చేతులకు గాయాలు కావడం ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లిన విషయంతెలిసిందే. ఈ నేపథ్యంలో సింగపూర్ వెళ్లిన పవన్ ఆస్పత్రికి చేరుకున్నారు. మార్క్ శంకర్‌ను చూసిన అనంతరం వైద్యులతో ఆయన మాట్లాడారు. మార్క్ కోలుకుంటున్నాడని ఊపిరితిత్తుల్లో పొగ పట్టేయడం మూలంగా తలెత్తే ఆరోగ్య పరమైన ఇబ్బందులపై పరీక్షలు చేస్తున్నామని వైద్యులు పవన్‌కు తెలిపారు. మార్క్ శంకర్‌కు తొలుత అత్యవసర వార్డులో చికిత్స అందించిన వైద్యులు బుధవారం ఉదయం గదికి మార్చారు. మరో మూడు రోజులపాటు పర్యవేక్షణలో ఉంచి పలు పరీక్షలు చేయాల్సి ఉందని వైద్యులు తెలిపారు.

**పవన్ కుమారుడు త్వరగా కోలుకోవాలని జనసేన పూజలు....**

డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ త్వరగా కోలుకోవాలని విజయనగరం జిల్లా రాజాంలోని జనసేన నాయకులు ఆకాంక్షించారు. ఈ మేరకు శ్రీ పోలిపల్లి పైడితల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జనసేన రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొగిరి సురేష్‌బాబు ఆధ్వర్యంలో ఈ పూజలు చేశారు. సింగపూర్‌లో మంగళవారం జరిగిన అగ్నిప్రమాదంలో పవన్ కుమారుడు మార్క్ శంకర్ గాయపడిన విషయం తెలిసిందే.

# సొంతమైదానంలో చెలరేగిన గుజరాత్ టైటాన్స్

## 58పరుగుల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ఓటమి



**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** ఐపిఎల్ 2025లో 23వ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ సునాయాసంగా విజయం సాధించింది. రాజస్థాన్ రాయల్స్‌పై 58 పరుగుల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన నిర్ణీత 20 ఓవర్లలో 217 పరుగులుచేసి ప్రత్యర్థికి 218 పరుగుల టారెగట్ ఇచ్చింది. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాజస్థాన్ రాయల్స్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌట్ అయింది. గుజరాత్ జట్టుకు వరుసగా ఇది నాలుగో విజయం కావడంతో జట్టు సంబరాల్లో మునిగిపోయింది. దీనితో ముందుగా గుజరాత్ టైటాన్స్ టేబుల్ టాపర్‌గా నిలిచింది. నాలుగు మ్యాచ్‌ల్లో గుజరాత్ ఆరుపాయింట్లతో ఉంటే ఈ మ్యాచ్‌గెలిచి టేబుల్‌టాపర్‌గా నిలిచింది. రాజస్థాన్ రాయల్స్ 4 మ్యాచ్‌ల్లో 4 పాయింట్లుసాధించగా సంజుసామ్‌సన్‌కెప్టెన్సీలోని జట్టు గడచిన రెండుమ్యాచ్‌ల్లో విజయం సాధించి నాలుగుపాయింట్లు సాధించింది. మంచుప్రభావం ఉంటుందన్న కారణంతోకెప్టెన్ సంజూ శాంసన్ బౌలింగ్‌నిర్ణయించాడు. ఇక గుజరాత్ ఇన్నింగ్స్‌లో సాయిసుదర్శన్ 53 బంతుల్లో 8 ఫోర్లు, మూడు సిక్సరలతో 82 పరుగులుచేసి అద్భుతం సృష్టించాడు. మరోవైపు జోస్‌బట్లర్ 36 పరుగులతో ఆకట్టుకున్నాడు.షారుఖ్‌ఖాన్ 20 బంతుల్లో 36 పరుగులుచేయగా రాహుల్ తేవాటియా చివరిలో 12 బంతుల్లో24పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రషీద్‌ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులుచేసాడు. మొత్తంగా గుజరాత్ టాప్ ఆర్డర్, బిడిలార్డర్ బ్యాటర్లు మంచి ప్రదర్శనతో మ్యాచ్‌సులువుగా గెలిచింది. ఇక బౌలింగ్‌పరంగా రాజస్థాన్ బౌలర్ తుషార్ దేశ్‌పాండే 4 ఓవర్లలో 53 పరుగులిచ్చి 2 వికెట్లుతసాడు. మహీ‌ష్ తీక్షణ కూడా 54పరుగులు ఇచ్చి రెండు వికెట్లుతీసారు. జోఫ్రా ఆర్చర్ ఒక వికెట్‌తీసి కట్టుదట్టింగా బౌలింగ్‌చేసాడు.సంధీప్‌శర్మకు ఒక వికెట్ దక్కింది. రాజస్థాన్ బౌలింగ్ విభాగం ఎక్కువ విసిరిన వౌడ్‌బాల్‌లకు17 వైడ్స్‌సహా మొత్తం 18 ఎక్స్‌ట్రాలవరకూ ఉన్నాయి. ఆరార్‌పరిస్థితినిచూస్తే గుజరాత్‌కు బాగా కలిసివచ్చింది.

# ఆతిథ్య రంగంలో పెట్టుబడులకు ఏపి సరైన వేదిక

## - దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో మంత్రి కందుల దుర్గేష్

## - తొలి రోజు దాదాపు 20కి పైగా ప్రముఖ సంస్థలతో భేటీలు.. ఎపికి రమ్మని ఆహ్వానాలు ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ



20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ లో పెట్టుబడిదారులతో మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆతిథ్య రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా ముంబయి పర్యటనకు వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్ బృందం బుధవారం దాదాపు 20కి పైగా ప్రఖ్యాత హోటల్స్, ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ముంబయిలోని ది వెస్టిన్ ముంబయి పోవై లేక్ లో ఏప్రిల్ 810 వరకు జరుగుతున్న దక్షిణాసియా 20వ హోటల్ ఇన్వెస్ట్ మెంట్ కాన్ఫరెన్స్ వర్క్ షాప్ లో భాగంగా మారియట్, ఐహెచ్ జీ, ఐహెచ్ సీఎల్, అకార్, చాలెట్, ఇమాజికా వరల్డ్ ఎంటర్ టైన్ మెంట్ లిమిటెడ్, హయా, బీఎన్ కే గ్రూప్, వెంటివ్ హాస్పిటాలిటీ, పార్క్ హోటల్స్, లెమన్ ట్రీ, వెస్టిన్, బ్లాక్‌స్టోన్, హిల్టన్,సుబా హోటల్స్, ది బీచ్ ఎహెచ్ఎస్, అంబుజా నోటియా, ఎస్ఆర్ టీ హోటల్స్, రాయల్ ఆర్కిడ్ వంటి జాతీయ, అంతర్జాతీయ ప్రఖ్యాత సంస్థలతో భేటీ అయ్యారు. అదే విధంగా ఆతిథ్య రంగంలోని కీలక వాటాదారులు, పరిశ్రమ నాయకులు, హోటల్ పెట్టుబడిదారులు, డెవలపర్లు, ఆపరేటర్లు మరియు దక్షిణాసియా అంతటా ఉన్న ఇతర నిపుణులను కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని, కేంద్ర ప్రభుత్వ సహకారం తమకు మెండుగా ఉందని తెలుపుతూ పర్యాటకులకు గమ్యస్థానాలుగా ఉన్న విశాఖపట్నం, తిరుపతి,అమరావతి,రాజమండ్రి వంటి ప్రధాన నగరాల్లో లగ్జరీ రిసార్ట్స్ , హోటల్స్ నెలకొల్పాలని ఆహ్వానించారు. ఈ క్రమంలో పర్యాటక రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ సరైన వేదిక అని, పెట్టుబడులు పెట్టేందుకు ఇదే సరైన సమయమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వారికి వెల్లడించారు. ప్రభుత్వం తరపున కల్పించే మెరుగైన రాయితీలను వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలను పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కల్పిస్తామని స్పష్టంగా వివరించారు. భేటీ అనంతరం పలువురు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ఆసక్తిని కనబరిచారు. మంత్రి కందుల దుర్గేష్ తో పాటు పర్యాటక శాఖ సెక్రటరీ అజయ్ జైన్, టూరిజం ఎండీ ఆమ్రపాలి కాట, ఏపీ టూరిజం అథారిటీ ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ నోడల్ ఆఫీసర్ సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు.



విలేకర్లతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

# రాష్ట్రంలో చంద్రబాబు పోలీసులకు స్వేచ్ఛను ఇచ్చారు

## - పోలీసులపై జగన్ చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణం - మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం పోలీసులకు పూర్తి స్వేచ్ఛన ఇచ్చాంని చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు అవకాశాలు కల్పించారని, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు. వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి సత్యసాయి జిల్లా పర్యటనలో పోలీసుల మీద చేసిన వ్యాఖ్యలు అత్యంత దారుణమని, ఆ విధమైన భాషను ఓ మాజీ ముఖ్యమంత్రి మాట్లాడటం ఆయన సంస్కారం ఏమిటన్నది అర్థం చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. అనంతపురం జిల్లా విడపనకల్లులో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. ప్రశాంతంగా ఉన్న జిల్లాలో కులాల మధ్య, మతాల మధ్య ఫ్యాక్షన్ చిచ్చు రేపుందుకు వైసిపి యత్నిస్తోందని ఆయన విమర్శించారు. ఈ విషయంలో ప్రజలు అప్రమత్తంగా మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒక గ్రామంలో జరిగిన సంఘటనను ఆధారంగా చేసుకుని రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందని వైఎస్.జగన్ ఆరోపించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయ కక్ష సాధింపు చర్యలు లేకుండా రాజ్యాంగ పరిపాలన అందిస్తున్నారన్నారు. తప్పు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటున్నారని, తప్పు చేసిన వారిని జైళ్లకు కూడా పంపుతున్నామని, అలాంటి వారికి బెయిల్ కూడా రావడం లేదని ఆయన వెల్లడించారు.

# 270 కేజీల గంజాయి స్వాధీనం లారీ డ్రైవర్ అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఏప్రిల్ 9.(ప్రభాతవార్త)** ఏజెన్సీ ప్రాంతం నుండి 270 కేజీలు గంజాయి తరలిస్తుండగా బొమ్మూరు పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ రూ. 13 లక్షల 50 వేలు ఉంటుందన్నారు. దీనిపై జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్ విలేకరులకు తెలిపిన వివరాలు. గంజాయి తరలిస్తున్నారని సమాచారం రావడంతో దివాన్ చెరువు జాతీయ రహదారి జీరో పాయింట్ సమీపంలో తనిఖీలు చేపట్టగా 270 కేజీల గంజాయి ఒక కంటైనర్ లారీలో ఉన్నట్లు గుర్తించారు. గంజాయి, లారీ సీజ్ చేసి డ్రైవర్‌ను అరెస్టు చేసి విచారించారు. నర్సీపట్నం ఏజెన్సీ ప్రాతం నుండి హర్యానాకు గంజాయి రవాణా చేస్తున్నారని చెప్పారు. అయితే లారీలో మరో వ్యక్తి ఉన్నాడని అతను పరారీలో ఉన్నాడన్నారు. గంజాయి సుమారుగా విలువ రూ. 13 లక్షల 50 వేలు, కంటైనర్ లారీ రూ. 30 లక్షలు ఉంటుందని చెప్పారు. బొమ్మూరు సిఐ పి. కాశీ విశ్వనాథం పోలీసు సిబ్బందిని ఎస్పీ అభినందనలు.

# ముని్సపల్ చైర్ పర్సన్ భానుప్రియపై వీగిన అవిశ్వాస తీర్మానం

## గైర్ హాజరైన ఆరు మంది వ్యతిరేక వర్గ కౌన్సిలర్లు



విజయ దుందుభి మోగించి అనంతరం విజయ సంకేతం చూపిస్తున్న ఎంపీ గురుమూర్తి రాంకుమార్ రెడ్డి, చైర్పర్సన్ భానుప్రియ

**వెంకటగిరి, ఏప్రిల్ 9, ప్రభాతవార్త** మున్సిపల్ చైర్ పర్సన్ నక్క భానుప్రియ పై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. చైర్పర్సన్‌కు అనుకూలంగా 19 మంది సమావేశానికి హాజరై మద్దతు తెలిపారు. చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ప్రత్యర్థివర్గం చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్పర్సన్, 15 వ వార్డు కౌన్సిలర్ అయిన దొంతు శారద నేతృత్వంలో చైర్ పర్సన్ పై అవిశ్వాస తీర్మానం పెట్టించాలని జిల్లా కలెక్టర్ కు 16 మందితో వినతి పత్రం అందజేయడం పాఠకులకు తెలిసిందే. అయితే 16 మంది కౌన్సిలర్లను దొంతు శారద చేయి జార్చుకున్నారు. నక్క భానుప్రియ అనుకూలంగా 19 మంది కౌన్సిలర్లు మద్దతు తెలిపారు. వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుపల్లి రామ్ కుమార్ ఒడ్డి జోక్యం చేసుకొని 19 మంది కౌన్సిలర్లను కూడగట్టారు. మున్సిపాలిటీలో 25 మంది కౌన్సిలర్లు వైయస్సార్కాంగ్రెస్ పార్టీకి చెందినవారే. అయితే ముగ్గురు తెలుగుదేశం పార్టీలో చేరారు. మరో ముగ్గురు దంతు శారదకు మద్దతు తెలిపారు. అయితే చైర్ పర్సన్‌కు వ్యతిరేకంగా ఉన్న ఆరు మంది కౌన్సిలర్లు సమావేశానికి హాజరు కాలేదు. అవిశ్వాస తీర్మానం వీగిపోవడం ఆనందంగా ఉంది అనిచైర్పర్సన్ నక్క భానుప్రియ అన్నారు. నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి చొరవ వల్లనే నాకు మరల పదవి నిలిచింది అని ఆమె తెలిపారు. అవి శ్వాస తీర్మానం కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ మురళీధర్, పాల్గొన్నారు. చైర్పర్సన్ భానుప్రియ కు రాంకుమార్ రెడ్డి అభినందనలు తెలిపారు. మున్సిపల్ కార్యాల వద్ద ఎలాంటి సంగతులు రాకుండా డీఎస్పీ గీత, సీఐ ఏవి రమణ, ఎస్సైలు సుబ్బారావు, గోపి సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

# నృసింహుని వసంతోత్సవాలకు వేదమంత్రాలతో అంకురార్పణ



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి వసంతోత్సవాలకు మంగళవారం సాయంత్రంవేదమంత్రోచ్ఛరణలతో అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో బాగంగా సాయంత్రం 6 గంటలకు అనుజ్ఞ, విష్వక్సేనారాధన, పుణ్యాహావచనం, ఆగ్నిఆరాధన,రక్షాబంధనం, మృత్సంగ్రహణం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉద్యానవనం నుండి పుట్టమన్ను తీసుకోని వచ్చి ఆలయ అర్చక స్వాములు,వేదపండితుల వేదమంత్రోచ్ఛరణల మధ్య వసంతోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోని స్వామివారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఎఇ వినోద్, సిబ్బంది వెంకటసుబ్బయ్య,నరసింహా, హర్షా,ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వర్ధన్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులున్నారు.

# వాడి, వేడిగా జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం

## మంత్రి కొండపల్లి , చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటల యుద్ధం

**విజయనగరం, ఏప్రిల్ 9 ప్రభాతవార్త ప్రతినిధి :** ఇవాళ జరిగిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో సరి కొత్త సంఘటన ఆవిష్కృతం అయింది... గత నాలుగేళ్ళుగా జరగని సన్నివేశాలు చోటు చేసుకున్నాయి.. మంత్రి కొండపల్లి,చైర్మన్ చిన్న శ్రీను మధ్య మాటలు తూటాల్లా పేలాయి..పెన్షన్ ల విషయంలో ఇరువురి మధ్య వాగ్వి వాదం జరిగింది. ఈ సమావేశంలో పెన్షన్లు, 15 వ ఆర్థిక సంఘం నిధులు విడుదల పై మంత్రి కొండపల్లి మాట్లాడుతూ వైసిపి హయంలోనే 10 లక్షల పెన్షన్లు తొలగించారని , జడ్పీ ఎలాంటి నిధులు కేటాయింపులు ఇవ్వలేదనిఅన్నారు. దీనిపై జెడ్పీ చైర్మన్ చిన్న శ్రీను ఎదురుదాడికి దిగారు. చైర్మన్ తో పాటు మిగిలిన సభ్యులంతా కూటమి ప్రభుత్వం పై దాడికి దిగారు.అసలు ప్రభుత్వం వచ్చి చేసిందేమిటని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ ఎక్కడ అమలు చేశారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ జోక్యం చేసుకుని ఇరు వర్గాలకు నచ్చచెప్పారు. కాగా సమావేశంలో తాగునీరు, పెన్షన్లు, విద్యుత్, సరఫరాల శాఖ, డి ఆర్ డి ఏ, డ్వామా, విద్యా శాఖ, హౌసింగ్ తదితర అంశాలపై చర్చ జరిగింది.

# 11 నుంచి శుకబ్రహ్మాశ్రమంలో వార్షికోత్సవాలు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 9 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో స్వర్ణముఖి నదీ ఒడ్డున వెలసిన శుకబ్రహ్మాశ్రమం లో ఈ నెల 11 నుంచి 16 వరకు 27వ ఆరాధనోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆశ్రమ నిర్వాహకులు విద్యాస్వరూపానందగిరి స్వామి, పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి వివరించారు. ఏడాది భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న ఉత్సవాలకు ఉమ్మడి తెలుగురాష్ట్రల నుంచే కాకుండా కర్నాటకలోని పలు ఆశ్రమాల నుంచి పాతికమంది పీఠాధిపతులు హాజరౌతున్నట్లు స్వామి వివరించారు. ఆశ్రమానికి విశేష స్పందన ఉందన్నారు. దేశ నలుమూలల నుంచి పేరెన్నిక గన్న పీఠాధిపతులు వస్తున్నారన్నారు. గురుదేవులు పూజ్య శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 27వ పుణ్యారాధన, స్వామి 112 జన్మదినోత్సవం,75వ ఆశ్రమ వార్షికోత్సవం ఈ నెల 11 నుంచి 26 వరకు జరుగుతుందన్నారు.ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి సారధ్యంలో కార్యక్రమాలు నిర్వహించబడుతుందన్నారు. శ్రీకాళహస్తీ పుణ్యక్షేత్రంలో ఆశ్రమంను విద్యాప్రకాశానందగిరి స్వామి ఏర్పాటు చేసి 74 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు సంపూర్ణానందగిరిస్వామి వివరించారు. కాగా రాబోవు 75వ సంవత్సర కానుకగా నిర్వహించాల్సిన కార్యక్రమాలకు సంబంధించి ఈ వార్షికోత్సవ సభల్లో చర్చించటం జరుగుతుందన్నారు.ఇక ఆశ్రమం భక్తుల సేవల్లో తరిస్తుందన్నారు. వ్యవస్థాపకుల అభిమతం మేరకు చక్కటి కంటి ఆసుపత్రిని నిర్మించామన్నారు. ప్రతి నెల ఓ కుగ్రామంలోని గిరిజన కాలనీలో కంటి వైద్యశిబిరాలు నిర్వహిస్తున్నామని స్వామి వివరించారు. ఈ ఏడాది వార్షికోత్సవానికి పీఠాధిపతులే కాకుండా ఆశ్రమ భక్తులు విశేష సంఖ్యలో పాల్గొంటారని వారికి అన్ని రకాల సదుపాయాలు కల్పించినట్లు స్వామివివరించారు.5న 25 మంది యతీశ్వరులకు పూజలతో కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోజు వారి కార్యక్రమాలు: ఆశ్రమంలో రోజు వారి ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు స్వామి వివరించారు. ఉదయం సుప్రభాతం, ధ్యానంతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయన్నారు. 6గంటల వరకు మంత్రజపం, 7,30గంటల వరకు గీతాపారాయణం, 9 నుంచి 11 గంటల మధ్యమహాత్ముల ప్రవచనాలు, 11 గంటల నుంచి 12గంటల వరకుపూజ, హారతి, మధ్యాహ్నం 3 నుంచి 4గంటల మధ్య భజన సంకీర్తన తరువాత సత్యసాయి సేవా సమితి చే భజనలు సంకీర్తనలు నిర్వహించబడుతుందని వివరించారు. విద్యాస్వరూపాందగిరి స్వామి పర్యవేక్షణలో కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నామని వివరించారు.

# పెనుబర్తి అంగన్‌వాడీలో పోషణ్ ఫక్వాడా

**పెనుబర్తి(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధి లోని గోనుపల్లి సెక్టార్ లోని పెనుబర్తి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాలతో సెక్టార్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మీ మాట్లాడుతూ చిన్నారులలో పోషణా లోపం లేకుండా వుండేందుకు ఈ పోషణ్ ఫక్వాడా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో పలువురు అంగన్ వాడీ కార్యకర్తలు,ఆయాలు, చిన్నారులు,వారి తల్లితండ్రులు తదితరులున్నారు.

# కండలేరులో47.372 టియంసిల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జళాశయంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 47.372 టీయంసీల నిటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. జళశయంనుండి అవుట్‌ఫ్లోగా హెడ్ రెగ్యులేటర్ నుండి 1340 క్యూసెక్కులు,లో లెవల్ స్లూయిస్ ద్వారా 50 క్యూసెక్కులు,హైలెవల్ కెనాల్ ద్వారా 30 క్యూసెక్కుల చోప్పున మొత్తం 1420 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఎఇ తిరుమలయ్య తెలిపారు.

# సెల్లటూరులో ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ



**సెల్లటూరు(రాపూరు),ఏప్రిల్9ప్రభాతవార్త** మండలలోని సెల్లటూరు అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సునంధ ఆదేశాల మేరకు వేపినాపి సెక్టార్ సూపర్‌వైజర్ సౌజన్య కంభాలపల్లి సచివాలయం పరిధిలోని సెల్లటూరులో ఈ ఫోషణ్ ఫక్వాడా ర్యాలీ నిర్వహించారు. ఫోషకాహారం లోపం లేకుండా చూడటమే ఈ ఫోషణ్ ఫక్వాడా కార్యక్రమం ముఖ్య ఉద్ధేశమని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరు మంచి పోషకాహారం తీసుకోవాలి అన్న విషయాలను తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, చిన్నారుల తల్లులు,గర్భవతులు, బాలింతలు వున్నారు.

# రేషన్ కార్డు ఇకేవైసీ స్టేటస్‌కు ఈ నెల 30వ తేదీ వరకే గడువు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు రేషన్ కార్డే ప్రామాణికం, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు అందులో వివరాలు నవీకరించాల్సి ఉంటుంది. చిన్న పిల్లలను చేర్చడం, చనిపోయిన వారి పేర్లను తొలగించాలి. అప్పుడే పథకాలకు ఎంత మంది అర్హులు వంటి విషయాలు తెలుస్తాయి. ఈకేవైసీ పెండింగ్ ఉన్న వారి జాబితా ఇప్పటికే రేషన్ డీలర్ల వద్ద ఉంది. వారి వద్దకు వెళితే వివరాలు నమోదు చేస్తున్నారు. చిరునామా మారిపోయిన వారి పేర్లు పెండింగ్‌లో ఉంటున్నాయి. ఇలాంటి వారు ఆన్‌లైన్లో ఈకేవైసీ స్టేటస్ సొంతంగా తెలుసుకోవచ్చని అధికారులు సూచిస్తున్నారు. రేషన్ డీలర్/ ఎండీయూ వాహనంలో ఈ పోస్ యంత్రం ఉంటుంది. దానిలో మీ రేషన్‌కార్డు వివరాలు నమోదు చేస్తే సభ్యుల వివరాలన్నీ వస్తాయి. ఎరుపు రంగు గడియలో పేర్లు ఉంటే ఈకేవైసీ పెండింగ్‌లో ఉన్నట్లు. ఆకుపచ్చ రంగులో ఉంటే వారిది ఈకేవైసీ పూర్తయినట్లే. ఎరుపు రంగు గడిలో పేరు ఉన్న వారు వేలిముద్ర వేస్తే వారి ఈకేవైసీ పూర్తవుతుంది.

# ఘాటుగా రైల్వే వినియోగదారుల సమావేశం



రైల్వే ప్రయాణికుల సమస్యలను యాజమాన్యంతో చర్చిస్తున్న ఎమ్మెల్యే జయరాం

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 9,ప్రభాతవార్త** సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రైల్వే ప్రయాణికుల సమస్యలను స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రైల్వే యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లారు. దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్ 156వ వినియోగదారుల సమావేశం బుధవారం డిఆర్ఎం కార్యాలయంలో జరిగింది. ఓపక్క వేసవి ఉష్ణోగ్రతలు హాట్‌హాట్‌గా ఉంటే మరోపక్క సమావేశంలో పాల్గొన్న సభ్యులు లేవనెత్తిన ప్రజా సమస్యలతో ఘాటుఘాట్‌గా సమావేశం సాగింది. వినియోగదారుల కమిటీ చైర్మన్/డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా, కార్యదర్శి సీనియర్ డిసిఎం మనోజ్‌లు పాల్గొన్న సమావేశంలో ముందుగా డివిజన్ నైసర్గిక స్వరూపాన్ని, డివిజన్ సాధిస్తున్న ప్రగతిని, అభివృద్ధి పనులను సమావేశానికి వివరించారు. మొత్తం 16మంది సభ్యులు పాల్గొన్న సమావేశంలో ఎంఎల్‌సి భూమిరెడ్డి రామ్‌గోపాల్‌రెడ్డి స్థానిక ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గుంతకల్లు నియోజకవర్గంలో దీర్ఘకాలంగా రైల్వే ప్రయాణికులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు.

# ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ - జూనియర్ ఎన్టీఆర్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** ధైర్యంగా ఉండు లిటిల్ వారియర్ అని జూనియర్ ఎన్టీఆర్ బుధవారం పోస్టు పెట్టారు. అగ్నిప్రమాదంలో గాయాలైన పవన్ కల్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్‌కు ప్రస్తుతం సింగపూర్‌లో చికిత్స కొనసాగుతోంది. మార్క్ కోలుకోవాలని కోరుకుంటూ సినీనటుడు ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. " సింగపూర్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో మార్క్ చిక్కుకున్నాడని తెలిసింది.



# తిరుపతి పారిశుధ్యం మెరుగుపరచండి

## - టిటిడి బోర్డుసభ్యుడు భానును ఆశ్రయించి వైసిపి నేతలు

**తిరుపతి,ఏప్రిల్ 9ప్రభాత వార్తప్రతి నిధి:** అంతర్జాతీ యస్థాయిలో తిరుపతి నగరం అభివృద్ధిచెందిందని, ప్రపంచ యాత్రాస్థలం కూడా కావడంతో ఇక్కడ స్వచ్ఛత, పారిశుధ్యానికి ప్రాధాన్యత నివ్వాలని లక్ష్యంతో గత టిటిడి పాలక మండలి కార్మికులను కేటాయించింది. 1,700మంది పారిశుధ్య కార్మికులను తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు పంపే విషయంలో గత టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి నిర్ణయం తీసుకుని ఆమోదించారు. తిరుపతి నగరం పారిశుధ్యం మెరుగుపరిచే ఉద్దేశ్యంతో తీసుకున్న నిర్ణయాలపై అప్పటి బిజెపి నేత, ప్రస్తుత టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి హైకోర్టు లో వేసిన కేసును వెనక్కుతీసుకోవాలని వైసిపి నేతలు ఆయన కాళ్ళు మొక్కి వినూత్న నిరసన తెలిపారు. బుధవారం ఉదయం తిరుపతి తిలక్‌రోడ్డులో బిజెపి భానుకాళ్ళను వైసిపి యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉదయ్‌వంశీ, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు మద్దాలి శేఖర్ రాయల్, రాష్ట్రమహిళ విభాగం ఉపాధ్యక్షురాలు గీతాయాదవ్, రాష్ట్ర ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి నల్లానిబాబు, రాష్ట్రబిసిసెల్ అధికారప్రతినిధి లవ్‌లీ వెంకటేశ్, ఉమ్మడి చిత్తూరుజిల్లా అధికాం ప్రతినిధి పసుపులేటి సురేష్, వాసుయాదవ్, మోహన్‌రాజ్, వైసిపి నేతలు అరుణ్‌యాదవ్, పద్మజ, టౌన్‌బ్యాంకు డైరెక్టర్ అమరనాథరెడ్డి, సాయికుమారి, అనిల్‌రెడ్డి, రమణారెడ్డి, కోదండ, గోలి విజయలక్ష్మి, పునీత, ఉష,జ్యోతి, చందు, కిశోర్, మల్లంరవి, రుద్రగోపి, వరదరాజన్ ,సుబ్బు, ప్రదీప్ తదితరులు బిజెపి నేత భానుప్రకాశ్‌రెడ్డి కాళ్ళు పట్టుకుని పారిశుధ్యంకు వ్యతిరేక నిర్ణయంపై వినూత్న నిరసన తెలిపారు. వైసిపి యువనేత భూమన అభినయ్ రూపొందించిన తిరుపతి పారిశుధ్యం మెరుగు ప్రణాళికను కోర్టులో కేసు వేసి అడ్డుకున్న బిజెపి భానుప్రకాశ్‌రెడ్డి మంచి మనసుతో కేసు వెనక్కుతీసుకోవాలన్నారు. 1,700మంది కార్మికులను టిటిడి నుండి తిరుపతి నగరపాలక సంస్థకు రానీయకుండా చేయడం మంచిదికాదన్నారు. తిరుపతి మంచికోరి, పారిశుధ్యంగా మెరుగు పడేందుకు టిటిడి,మున్సిపల్ కార్పొరేషన్‌పై కేసును వెనక్కుతీసుకోవాలని ప్రాధేయపడ్డారు.

**AMARAVATI DEVELOPMENT CORPORATION LIMITED (ADCL)**
(CIN Number: U93000AP2015SGC105535), Email: ccdmc.amaravati@gmail.com, Website: https://adcl.in
54-15-1, Venkateswara Nagar, Ring Road, Vijayawada, NTR Dist, Andhra Pradesh-520008.

**E-PROCUREMENT SHORT TENDER NOTICE No.04/HOD/UG&F/ADCL/2025-26, Dt. 09.04.2025**

**Name of the work:** Greenery Refurbishment works of AP Secretariat with one month Maintenance at Velagapudi, Amaravati. **ECV: Rs.97.25 Lakhs.** The above bid can be downloaded on "ap-eprocurement" portal from **10.04.2025 to 16.04.2025, 3.00 PM** and due date for submission of Bid on **16.04.2025 up to 3.30 PM,** bid opening is on **16.04.2025 @ 4.00 PM.** Please refer to **www.apeprocurement.gov.in** for details. For any further clarifications Contact: **Sri. V.S.Dharmaja,** Joint Director (i/c), ADCL Limited, Vijayawada, Mobile Number: **89777 50150.**

Sd/- Chairperson & Managing Director, ADCL, Vijayawada.

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Lenin Center, Governorpeta, Vijayawada-520002 (AP)

**E-PROCUREMENT TENDER NOTICE**

Tender invites the following bids which can be downloaded on AP e- Procurement portal as per the scheduled dates stated below.

| Sl.No | NIT NO | NAME OF THE WORK |
|---|---|---|
| 1 | 07/MAU61-ADMNOIS(INEU)/5/2025-IS,Dt:08.04.2025 | Supply & Installation of Trimble R980LT GNSS Rover Setup with Controller and Accessories (30 sets) for Lands Survey @ Amaravati" - Estimate Contract Value: Rs.3,41,25,000/-(Excl.of all taxes) |
| 2 | 08/CRDA-14023(34)/1/2025-ESM, Dt:08.04.2025 | Expression of Interest for Rejuvenation of waterbodies in Amaravati Capital City. |
| 3 | 09/CRDA-14023(41)/3/2018-AEO-LSE1-APCRDA, Dt:08.04.2025 | Expression of Interest for Engagement of Consultant for preparation of Detailed Project Report (DPR) for Establishment of Integrated solid Waste Management facility in Amaravati Capital City. |

The bids can be downloaded on AP e-procurement portal from **10.04.2025** to **25.04.2025** up to **14:00 Hrs**. Due date for submission of Bid 25.04.2025up to 15.00 Hrs, Technical bid opening **25-04-2025@16.00Hrs.** For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, **APCRDA,** Vijayawada

వార్త

నైతిక విలువలు విడిచిపెట్టి పూజ చేసినా, జపం చేసినా, ధ్యానం చేసినా, అది భక్తి కాదు, రాక్షసభక్తి. కనుకనే రావణాదులు నాశనమయ్యారు.

-బెర్నార్డ్ షా

# న్యాయ చికిత్స

ఏ వరికీ ఆట వస్తువు కాకుండా హుందాతనం కాపాడాల్సిన గవర్నర్‌గిరి ఇప్పుడు సుప్రీం ధర్మాసనం ముందు వెలవెలబోయింది. శాసన కర్తలు సభాముఖంగా తీసుకొచ్చే నిర్ణయాలను దాదాపుగా సమర్థించడమే గవర్నర్ పని. అలాకాకుండా శాసన సభా సంస్కరణలను బిల్లులను నెలల తరబడి తొక్కిపట్టి శాసనం అమలు కాకుండా చేయడంలో తమిళనాడు గవర్నర్ ప్రవర్తించిన తీరును సుప్రీం ధర్మాసనం తప్పుపట్టింది. అంతేకాదు ఇన్నాళ్లూ తొక్కిపట్టి అటకెక్కించిన నిర్ణయాలన్నీ తక్షణమే అమలులోకి తెచ్చి ఆమోద ముద్ర వేయడం విశేషం.గతంలో గవర్నర్ అధికారాలపై చర్చించ డమే జరిగేది. కానీ ఈసారి అలాకాదు ఏకంగా గవర్నర్ ధోరణిని పక్కనపెట్టేశారు. రాష్ట్ర అసెంబ్లీ నుంచి వచ్చిన బిల్లులను పక్కకు బెట్టే వీటో అధికారం గవర్నర్‌కు లేదని సుప్రీం స్పష్టంచేయడం విశేషం. బిల్లులో వైరుధ్యమంటే దాన్ని తిరస్కరించవచ్చు. అయితే తమిళనాడు విషయంలో గవర్నర్ విచిత్రంగా ప్రవర్తించారు. తిప్పి పంపనూ లేదు. ఏకంగా పది బిల్లులను గవర్నర్ రిజర్వులో ఉంచు కున్నారంటే పాలనా సంస్కరణల్లో తీసుకొచ్చిన మార్పులు అవసరమా? లేదా?వాటిని అమలు చేయలా? వద్దా అనే అంశంపై గవర్నర్ స్పష్టతనీయలేదని అర్థమవుతోంది. బిల్లులపై నిర్ణయం చెప్పకుండా తన వద్దనే ఉంచుకోవడమంటే అక్రమమైనందున న్యాయవ్యతిరేకమైనందున గవర్నర్ చర్యలను అనుమతించలేదు. సదరు బిల్లులను గవర్నర్‌కు సమర్పించిన నాటి నుంచి వాటికి క్లియిరెన్స్ ఇచ్చినట్లు భావించాలని సుప్రీం హుకుం జారీ చేసింది. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో గవర్నర్ల పాత్ర చురుకుగా ఉండాలి. గవర్నరంటే ప్రభుత్వానికి ఓ స్నేహితుడిగా తత్వవేత్తగా ఉండాలేతప్ప రాజకీయ ప్రేరణతో పనిచేయరాదని హితవు పలికింది. గవర్నర్ల పాత్రపై ఆయా ప్రభుత్వాలకు పొసగని లక్షణాలుంటుంటాయి. వైరుధ్యాలు ఏర్పడిన సంగతులు ఈనాటివి కావు. అసలా గవర్నర్ వ్యవస్థే అనవసరమనే అభిప్రాయాలు దాదాపు 50,60 ఏళ్లుగా వ్యక్తమవుతున్నవే. ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాలలో ప్రభుత్వానికి, పాలకులకు పొత్తు పొసగలేదు. అలా ఉన్నాయని ప్రభుత్వం ఎన్నడూ కావాలని గవర్నర్ వ్యవస్థను చిన్నచూపు చూడలేదు. కొంతకాలం క్రితం తెలంగాణలో గవర్నర్‌కు పాలకులకు మధ్య పంతాలు, పట్టింపులు వ్యవస్థ కొనసాగింది. ప్రస్తుతం సజావుగానే నడుస్తోంది. గవర్నర్లను కేంద్ర ప్రభుత్వం నియమిస్తుంది కనుక వారి మడుగులొత్తే వ్యవస్థగా గవర్నర్ వ్యవస్థను తన కన్నుసన్నల్లో కేంద్రం నడిపించుకుంటోందనే ఆరోపణలుండేవి. కొన్ని సందర్భాల్లో తెలంగాణ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో స్థానిక పాలకులకు కేంద్ర పాలకులకూ మధ్య వైరుధ్య భావనలు ఉండడం, గవర్నర్లు కూడా వాటిలో మమేకమయ్యారా? అనిపించే విధంగా వారి ప్రవర్తన ఉండేది. ఇలా జరగడం ఇప్పుడేకాదు. గతంలోనూ ఇలాంటి సందర్భాలుండనే ఉన్నాయి. అయితే గత కొద్ది రోజులుగా పలు రాష్ట్రాల్లో పాలకులకు, గవర్నర్లకు మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. నిజానికి శాసనసభకు ఎగువన ఉండే గవర్నర్‌కు పాలకుల మీద కార్పణ్యం తెచ్చుకునే అవసరమే కానరాదు. ఎందుకో దాదాపు 15యేళ్ల నుంచి గవర్నర్లపై పాలకులు సుప్రీం కోర్టు గుమ్మం ఎక్కాల్సి వస్తోంది. ఏది ఏమయినా ఈసారి మాత్రం గవర్నర్ వ్యవస్థ మీద పాలకులు ఎదురు తిరగడం సుప్రీం ధర్మాసనం ఎదుట తమ వాదనను కూలంకషంగా వినిపించడం, అదే స్థాయిలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈ అంశంపై తీర్మానం చేశారు.మంత్రిమండలి సలహామేరకు తనకు చేరే ఏ బిల్లునైనా రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే అందుకు గవర్నర్ తీసుకోదగిన అత్యధిక గడువు ఒక నెల రోజులు మాత్రమేనని ధర్మాసనం తేల్చేసింది.కానీ గవర్నర్ పదవితో ప్రభుత్వాలను ఇబ్బందిపెట్టే చర్యను ధర్మాసనం సమ్మతించలేదు. ఏకపక్ష చర్యగానే భావించింది. జస్టిస్ జె.బి పర్దీవాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం పెండింగ్‌లో ఉన్న పది బిల్లులను గవర్నర్ ఆమోదం పొందినట్లే భావించాలని తీర్పుచెప్పింది. శాసన సభ ఆమోదించిన బిల్లులపై గవర్నర్ ర్యాటిఫై చేసేందుకున్న గడవును అత్యున్నత న్యాయస్థానం నిర్దేశించడం దేశ చరిత్రలో ఇదే ప్రథమం. రాజ్యాంగంలోని 200 అధికరణం బిల్లులపై చర్యలు తీసుకోకుండా ఆలస్యం చేయడమంటే రాష్ట్రంలో శాసన నిర్మాణ వ్యవస్థను గవర్నర్‌కు అవరోధించవచ్చుననే భాష్యం చెప్పుకోరాదన్నది వారి ఉద్దేశం. గవర్నర్ తమకు సంక్రమించిన కాలనిర్దేశిత వ్యవధుల్ని పాటించకపోతే తప్పనిసరిగా కోర్టులు 'న్యాయసమీక్ష' చేయాల్సి వస్తుంది. గవర్నర్‌కు ప్రత్యేక విచారణాధికారాలు ఏవీ లేవన్నది అదే అధికరణ స్పష్టంచేస్తోందని వెల్లడించారు. తొలిసారి సమర్పించిన బిల్లును పూర్తి సమాచారం కోసం తిప్పి పంపడం గవర్నర్ విధి కాని మరోసారి అదే బిల్లు ప్రభుత్వంనుంచి వస్తే అనుమతించడం తప్ప గవర్నర్‌కు ప్రత్యేక అధికారాలులేవు. సుప్రీంకోర్టు ఈ వ్యవహారాన్ని తేల్చనట్లయితే ఇప్పటికే మూడేళ్లుగా నాన్చివేతలో ఉన్న బిల్లులన్నీ మరోమూలకి చేరి ఉండేవి. కానీ సుప్రీం కోర్టు ఈ వ్యవహారాన్ని కొలిక్కితెచ్చి తమకున్న విశేషాధికారాలతో నిర్ణయం ప్రకటించేసింది. రాజ్యాంగం ఎంత ప్రయోజనకారియైనా దాని అమలు చేసేవారిని బట్టే అదేంటో తెలుస్తుందని డా.అంబేద్కర్ సూక్తిని సుప్రీం కోర్టు తన తీర్పులో ఉదహరించింది.గవర్నర్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి కట్టుబడే ఉండాలన్న ఒకే ఒక సూచనతో సుప్రీం గవర్నర్ పాత్ర గురించి విశ్లేషించగలగడం ఇకపై పాలకులకు గవర్నర్‌కూ మధ్య ఇలాంటి వైరుధ్యాలు తలెత్తవని ఆశిద్దాం.

మనకుగల శక్తిని బట్టి మనలను మనం అంచనా వేసుకుంటాం. మనం చేసిన పనులను బట్టి ఇతరులు మనలను అంచనా వేస్తారు.



జేన్ పోర్టర్

మనిషి జ్ఞానం కోసం అన్వేషించాలి తప్ప, జ్ఞానం అతని కోసం అన్వేషించదు.



పాస్కల్

# ప్రజావాక్కు



### ట్రంప్ దెబ్బకు కంపించిన మార్కెట్

నిన్న ప్రపంచ మార్కెట్ ఏనుగులు కుమ్మేసిన అరటి తోటలా తయారైంది. ఒక్క భారత్ స్టాక్ మార్కెట్‌లోనే పదమూడు లక్షల కోట్ల రూపాయల మేరకు మదుపరులు నష్టపోయారు. మిగతాదేశాల పరిస్థితి కూడా ఇదే. కోవిడ్ తర్వాత మార్కెట్ ఈ రేంజ్‌లో నష్టపోవడం ట్రంప్ నిర్ణయాలప్రభావమే.ఆయన సొంత దేశంకూడా ఇలానే నష్టాన్ని చవిచూసింది. అమెరికాలో పలుచోట్ల ఆయనకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిగాయి. బ్లాక్ మండేగా చరిత్రలో నిలిచిపోయేలా నిన్నటి మార్కెట్ దివాళాకు కర్త, కర్మ, క్రియగా ట్రంప్ ఒక్కడే నిలవడం విశేషం. అయినా అందుకు ఆయన గర్వపడినట్టే ఉన్నారు. మళ్లీ చైనాను బెదిరిస్తున్నారు. మరిన్ని సుంకాలు ఆ దేశపు ఎగుమతులపై పెంచుతాననంటూ. అమెరికా మొదలెట్టిన సుంకాలపెంపు, వాటికి ప్రతిగా పలుదేశాలు తలపెట్టిన ప్రతీకార సుంకాల పెంపుతో వాణిజ్యం ఒడిదుడుకులకు లోనయింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### రుణ యాప్‌లతో పెరుగుతున్న ఆత్మహత్యలు

తెలుగురాష్ట్రాలలో సులభ లోన్‌యాప్‌ల హవా యధేచ్ఛగా సాగుతోంది. తక్కువ్కవడ్డీ,ఎలాంటి ష్యూరిటీఅవసరం లేకుండా సులభతర విధానంలో క్షణాలలో ఋణాల మంజూరు వంటి కారణాల వలన యువత సులభంగా ఈ యాప్‌ల ఉచ్చులోపడిపోతున్నారు. ఋణాలను మంజూరు చేశాక, అసలు వడ్డీవిధానాన్ని బయటకు తీసుకువచ్చి ఒక రూపాయికి నాలుగింతలు వసూలుచేస్తున్నారు. ఒకవేళ వడ్డీని సకాలంలో చెల్లించకపోతే, ఫోన్లుచేసి అసభ్యకర, విచక్షణారహిత సంభాషణలతో మనోవేదనకు గురిచేస్తున్నారు. ఇటువంటి వేధింపులకు తట్టుకోలేక కొంతమంది మహిళలు ఆత్మహత్యలకు పాల్పడిన ఘటనలు కుడా ఉన్నాయి.

-సి. హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

ఈ రోజుల్లో యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై, ద సీక్రెట్, ది అల్ కెమిస్ట్, ఆటమిక్ హాబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి. తెలుగుగీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి.గొప్పవ్యక్తులఆత్మకథలుచదవాలి. పుస్తకాలు చదవడం వలన తెలివితేటలు పెరుగుతాయి.

-పి. నర్సింహా రెడ్డి, నల్లగొండ జిల్లా

### ప్రభుత్వాలు అప్రమత్తంగా ఉండాలి

జాతీయ దర్యాప్తుసంస్థ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలని 2013 ఫిబ్రవరిలో దిల్‌సుక్ నగర్ జంట పేలుళ్ల నిందితుల అర్జీలను తెలంగాణా రాష్ట్రహైకోర్టును తిరస్కరించి బాంబుదాడికి పాల్పడి పద్దెనిమిది మంది మరణానికి, అనేక మంది గాయపడడానికి కారణమైన అయిదుగురికి ఉరిశిక్ష వేయడం న్యాయం, ధర్మ సమ్మతమే.దేశాన్ని అస్థిరతచేయడానికి అనేకఉగ్రవాద సంస్థలు పుట్టుకొస్తున్నాయి. ఈపేలుళ్లకు చెందిన సూత్రధారిగా చెప్పబడుతున్న కర్ణాటకకు చెందిన రియాజ్ భత్కల్ పాకిస్థాన్‌కు పారిపోయి తలదాచుకున్నాడని వార్త. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టులో సవాల్ చేయడానికి దోషుల తరఫు న్యాయవాదులు తయారుగాఉన్నారు.అక్కడ ఇంకెంతకాలం గడుస్తుందో. కాలాయాపన చేయడం మన కోర్టులకు అలవాటే. ఆలస్యమైనా హైకోర్టు తీర్పుమిక్కిలి హర్షించదగినది. పరాయి దేశాల దాడుల కంటే దేశంలోని ఉగ్రవాద సంస్థల వల్ల ముప్పు ఎక్కువై శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోంది. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఎప్పటికి అప్రమత్తతో ఉండాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### స్థానికులకే ఉద్యోగాలు

అమెరికా తమ స్వీయ పొరపాట్లతో తను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్నది.అమెరికాలో వలసదారులను పంపాలని స్థానికత కలిగిన జనానికి ఉద్యోగాలు ఇవ్వాలి అని ట్రంప్ వేసిన పన్నాగం రివర్స్ కొట్టింది. అక్కడ స్థానికులు ఆందోళన బాట పట్టడం ట్రంప్‌కు మింగుడు పడకపోగా ఆహార పదార్థాల రేట్లు నిత్యావసర వస్తువుల ధరలు మిన్నంటుతున్నాయి. ఇప్పుడు అమెరికా ట్రంప్ చేయాల్సిందేమిటి అక్కడి పౌరులకు స్వేచ్ఛను కల్పించడమే. ఏ దేశమైన అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగాభావించిముందుకుపోవాలి. అయినాఅమెరికా వలస దారులకష్టాన్నివాడుకొనిఅభివృద్ధిచెందిందిఅని గుర్తుంచుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

### స్టడీ మెటీరియల్ సరఫరా చేయాలి

తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రతి ప్రభుత్వ కళాశాలలోని లెక్చరర్‌లకు వివిధ గురుకులల్లోని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ గురుకులాలలోని లెక్చరర్లకు వారి సబ్జెక్టులను బట్టి స్టడీ మెటీరియల్ రూపొందించాలి. ఆడియో వీడియోలను కూడా రూపొందించాలి. ఈవేసవి సెలవుల్లో సబ్జెక్టు మెటీరియల్ రూపొందించాలి. దృష్టిలోపం కలిగిన లెక్చరర్లకు రీడర్ అలవెన్స్ పెంచాలి.

-రాపాక రవీందర్, జనగాం

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఇల్లు, ఒళ్లు గుల్ల.. తాగుడు మానడం కల్ల!

**ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయంపైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపించడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజాని కి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెలకట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు.**



మేకిరి దామోదర్

తెలంగాణ రాష్ట్రంలో మద్యం ఏరులైపారుతోంది. వేసవిలో తాగునీరుకు కొరతుంది కానీ మద్యానికి కొరతనేది లేదు గాకలేదు. 'కవితకేదీ కాదు అనర్హం' అని ఓ కవి అన్నట్లు మద్యం తాగుడు కెవరు కారు అనర్హం అన్నట్లుగా మారింది నేటి పరిస్థితి. తెలంగాణ సబ్బండ జాతి ఆర్థిక పరిస్థితితో సంబంధమే లేదు. (ఏదో కొద్ది మంది తప్ప). అందరి దారి ఆ(మద్యం)వైపే అన్నట్లుగా ఉంది. మద్యం షాపుల ముందు మాత్రం నిబంధనల బోర్డులు పేరుకే వేలాడుతుంటాయి. అంతేకాదు పాలనకు ధనం, రాష్ట్ర ఆర్థికవ్యవస్థకు అధిక ఆదాయాన్ని సమకూర్చే ఇంధనం కూడా ఇదే అనేది ఎవరు కాదనలేని వాస్తవం.పల్లె నుండి పట్నం వరకు వాడ వాడలా గల్లి గల్లీలో మద్యం షాపులు స్వాగతిస్తూనే ఉంటాయి. ఇందులోనూ రాయితీల వల విసిరి అమ్మకాలు పెంచుకోవడం, దేవతల పేరుతో షాపులు పెట్టి ఆకర్షించుకోవడంలో మార్గాలు అనేకం. పొద్దస్తమానం, రాత్రింబవళ్లు మద్యం విక్రయాలకు విరామం ఉండదు. దీనితో బలిసినోడు క్లబ్బుల్లో, బారుల్లో బొర్ల బట్టే, పేదోడు చీప్ లిక్కర్ తాగి ఇల్లు, ఒళ్లు, మరిచి చిందులేయ బట్టే!. అలా ఆరోగ్యాన్ని లెక్కచేయక సమాజంలోని అన్ని వర్గాల (కొందరుమినహా) పరిస్థితి ఎంతగా తయారైందంటే!. పుట్టుక చావు, పెండ్లి పేరంటం, శుభ అశుభ కార్యమేదైనా మద్యం (మందు) తాగాల్సిందే, తాగి ఊగాల్సిందే. అది లేకపోతే ఆ కార్యాలకు విలువే లేదు అన్నట్లుగా సమాజం తయారైంది. దీనికి వ్యక్తుల బాధ్యత, పాలకుల బాధ్యత లేదా! పాలితులు, పాలకులు ప్రజారోగ్యం గురించి పట్టించుకునే నాధుడే లేదు. దీనికి బానిసై ఎన్నో కుటుంబాలు, ఎంతోమంది జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోయి, కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ప్రధానంగా యువత జీవితాలను నిర్వీర్యం చేస్తోంది. అలాగే సమాజంలోని అక్రమాలకు, దుర్మార్గాలకు, హత్యలకు, హత్యాచారాలకు, దోపిడికి, ప్రయాణ ప్రమాదాలకు వెరిసి సమాజాన్ని చీడపీడలా పట్టిపీడిస్తున్న ఈమద్యాన్ని నియంత్రిం(నిర్మూలిం)చకపోగా ఎవరు పట్టనట్టుగా ప్రవర్తిస్తున్న తీరు అమానుషం కాదా?అయినా నిర్లజ్జగా మద్యం అమ్మకాలు నానాటికి పెరిగిపోతున్నాయి. ఈ పాపంలో గత, నేటి పాలకుల పాత్ర అన్నట్లుగానే ఉంది. అలా అమ్మితేనేకదా రాష్ట్ర ఆర్థిక ప్రగతి పరుగులు తీసేది అని చెప్పకుండానే ఒప్పుకుంటున్నారు. తాడిచెట్టు తల్లి కాదు/ తాగినోడు మొగుడు కాదు/ ఈత చెట్టు ఇల్లు కాదు/ ఇవ్వనోడు దేవుడు కాదు/ ఓ గువ్వల చెన్న అనే.. ఈ యదార్థ మౌఖిక గేయం పట్టించుకోవడం లేదు నేటి ఆధునిక సమాజం. 2015 నుంచి తెలంగాణ లిక్కర్ ఆదాయ వివరాలుచూస్తే 2015-16 సం. ఆదాయం (కోట్లు)రూ.12,706.35, 2016-17సం.రూ.14,184.83 2025-26సం.రూ.60,000.00 కోట్ల(టార్గెట్)గా ప్రస్తుత ప్రభుత్వం ముందుకు వెళ్లుతోంది. దక్షిణ భారతదేశంలో మద్యం విక్రయాల్లో తెలంగాణ మొదటిస్థానంలో ఉంది. ఢిల్లీలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ పాలసీ (ఎన్ఐపిఎఫ్పి) ప్రకారం రాష్ట్రంలో గతేడాది ఒక్కోవ్యక్తి సగటున మద్యంకోసం రూ.1,623ఖర్చుచేశారు. నేటిప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ పరిస్థితిని మార్చుతామని ఎన్నికల ముందు నేతలు అనేక సభల్లోచెప్పారు. కానీ వీరి పాలనలో కూడా రాష్ట్రంలో లిక్కర్ అమ్మకాలు పెరిగాయే తప్ప తగ్గలేదు. పైగా రాష్ట్రవ్యాప్తంగా బెల్టు షాపుల సంఖ్య కూడా పెరిగిందని చెప్తున్నారు. ప్రభుత్వం ఆదాయాన్ని ఆశిస్తున్నదే



తప్ప ప్రజల ఆరోగ్యాన్ని, వారి ఆర్థిక స్థితిగతులనుచూడడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఒకవైపు మద్యం తీసుకోవద్దని ఆరోగ్యాలు పాడు కాకుండా కాపాడుకోవాలని ప్రకటనల ద్వారా ప్రచారం చేస్తూ,మరోవైపున దాని వినియోగాన్ని పెంచుతుండటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ద్వంద్వ విధానంపట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) రాష్ట్రప్రభుత్వ ప్రతిపాదిత బడ్జెట్లో20శాతం (60వేలకోట్లు) ఆదాయం మద్యం ద్వారా రాబట్టాలని సర్కారు నిర్ణయించింది. గత ఏడాది ఈ రూపంలో రూ.39,500 కోట్లు ఆదాయం సమకూరగా ఈసారి మరో 20 వేల కోట్ల వరకు అదనంగా లిక్కర్ ద్వారా సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తుంది. ఆ మేరకు ఆబ్కారీ శాఖ ఆదాయ వనరుల పెంపుపై అధికారులకు దిశానిర్దేశం చేసింది. ధరల నిర్ణయ కమిటీ సిఫారసులకు తీసుకున్న ఆశాఖ మూడు ప్రతిపాదనలను సిద్ధంచేసి ప్రభుత్వానికి నివేదించినట్లు తెలుస్తుంది. ధరల పెంపు, కొత్త కంపెనీలకు అనుమతి, సాధారణ బార్లతోపాటు ఎలైట్ బార్లు వైన్స్‌ల సంఖ్య పెంచాలని ప్రతిపాదించింది. రాష్ట్రంలో ప్రస్తుతం 2,620మద్యం దుకాణాలు, 1000కి పైగా బార్లు, క్లబ్బులు టూరిజం హోటళ్లు ఉన్నాయి. 12,769 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్కోగ్రామంలో అధికారికంగా ఐదు నుంచి పది వరకు బెల్ట్ షాపులు ఉన్నాయి. మొత్తంగా చూస్తే తెలంగాణ వ్యాప్తంగా దాదాపు లక్షకు పైగా బెల్టుషాపులు ఉంటాయని గణాంకాలు చెప్తున్నాయి. వీటి ద్వారా ఖజానాకు అన్ని శాఖల కంటే ఎక్కువ మొత్తం ఆదాయం సమకూరుతుంది. గత పదేండ్లలో దాదాపు రూ.2.5 లక్షల కోట్లకు పైగా ఆదాయం ఈ విభాగం నుంచిసర్కారుకు వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం సైతం ఆదాయం పెంపుపై ప్రత్యేక దృష్టిపెట్టింది.అందుకు సంబంధించి తగుచర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పైన నిర్ణయించిన మేరకు ధరలతోపాటు వైన్స్, బార్లసంఖ్య పెంచడం కొత్త కంపెనీలకు అనుమతులు ఇవ్వాలనే మూడు ప్రతిపాదనలు సర్కారు నిర్ణయంమేరకు గతంలో బీర్లపై 15శాతం ధరలను ఆబ్కారీశాఖ పెంచింది. 5శాతం పన్నులతో కలుపుకొని 19 శాతం వరకు బీర్లపై ఆదాయం రానుంది. అలాగే లిక్కర్‌పై 20నుంచి 25శాతం పెంచనుంది. ఇదిలా వుంటే తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త లిక్కర్ బ్రాండ్లకు నోటిఫికేషన్ జారీచేసింది. రాష్ట్రంలోఉన్న 2,620 మద్యం దుకాణాలు,1000పైగా బార్ల సంఖ్యను 25 శాతం వరకు పెంచాలని ప్రతిపాదించారు. అలాగే గుడుంబా, గంజాయి నియంత్రణ పకడ్బందీగా అమలు చేయాలని అధికారులు సర్కార్‌కు నివేదించారు. వీటిని అరికడితే గ్రామీణ ప్రాంతాల్లో చీప్‌లిక్కర్ అమ్మకాలు భారీగా పెరుగుతాయని భావిస్తున్నారు. ఇలా జిల్లాలవారీగా ఆబ్కారిశాఖ అధికారులకు ప్రతినెలా నిర్ణయించిన టార్గెట్లను చేరుకునేలా ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని ప్రతిపాదించారు. ఈ ఏడాది ఎలాగైనా మద్యం ద్వారా రాష్ట్ర ఖజానాకు రూ.60వేల కోట్లు సమకూర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తుంది. రాష్ట్ర ఆర్థిక తోడ్పాటుకు మద్యం ఆదాయం పైనే భారం వేసుకున్నారు. బడ్జెట్లో 20శాతం ఆదాయం లిక్కర్ ద్వారానే సమకూర్చుకోవాలని జిల్లాల వారీగా టార్గెట్ విధిస్తూ ధరల పెంపు కొత్త కంపెనీలకు అనుమతితో ముందుకు సాగుతుంది.ఈ పరిణామాలను బట్టి చూస్తే ప్రభుత్వా(పాలకు)లు మారినా వారి విధానాలలో పెద్దగా మార్పు కనిపించడం లేదని, ప్రజా ఆరోగ్యానికి గొడ్డలి పెట్టుగా మారిన మద్యం మహమ్మారిని నియంత్రించాల్సింది పోయి అధిక ఆదాయ వనరుగా ఎంచుకోవడం ఎంత మాత్రం సమాజానికి శ్రేయస్కరం కాదు. ఎన్నికల ముందు అధికారంలోకి రావడానికి ఇచ్చిన మద్య నియంత్రణ హామీకి తిలోదకాలు ఇచ్చినట్లే అవుతుందని మేధావులు, విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మద్య మహమ్మారి బాధితులు వెల కట్టలేని మనోవేదనకు లోనవుతున్నారు. •

# సహజ సురక్షిత వైద్యం హోమియో!


రామ కిష్టయ్య సంగన భట్ల

హోమియోపతి వ్యవస్థాపకుడు డాక్టర్ హనీమాన్ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఆయన జన్మించిన ఏప్రిల్ 10న ప్రపంచ హోమియోపతి దినోత్సవాన్ని జరుపుకుంటారు. నేడు ప్రపంచంలోని వందకు పైగా దేశాలలో హోమియోపతి వైద్యపద్ధతిని అనుసరిస్తున్నారు. హోమియోపతి రంగంలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో ఉన్నదేశం భారతదేశం. మలేరియావ్యాధి నివారణకు సింకోన బెరడుతో చేసిన మందువాడుతారని తెలుసుకున్న హనీమన్ ఆ బెరడు మలేరియాను ఏవిధంగా నివారిస్తుందో తెల్సుకోవాలనుకున్నాడు. అందుకోసం సింకోనా బెరడుతో కషాయం తయారు చేసుకొని తనమీద తన స్నేహితులమీద ప్రయోగాలు జరిపి, ఏ ఔషధమైతే ఆరోగ్యవంతునిలో ఒకవ్యాధి లక్షణాలను కలుగజేస్తుందో ఆ లక్షణాలున్న వ్యాధికి ఆ ఔషధం ఇచ్చినప్పుడు వ్యాధి నయమవుతుందని తెలుసుకున్నాడు. తన ప్రయోగ ఫలితాలను గురించి 1976లో లాన్సెట్ జర్నల్‌లో ప్రచురించడంతో పాటు, ఈ నూతన వైద్యవిధానానికి హోమియోపతిగా నామకరణం చేశాడు. హోమియోపతి అనేది గ్రీకు పదాల హోమియో నుండి ఉద్భవించింది. ఒక పదార్థం ఏబాధని కలిగిస్తుందో ఆ బాధని నివారించటానికి అదే పదార్థాన్ని మందుగావాడాలి అన్నది హోమియోపతి మూల సూత్రం. సారూప్య లక్షణ వైద్యం. హోమియోపతి నేడు పాటిస్తున్న అత్యంత ఆధునిక వైద్యవిధానం, ఇది వ్యాధి మూల కారణాన్ని పరిష్కరించడం ద్వారా రోగులకు లోపలి నుండి చికిత్స చేయగలదు. హోమియోపతి మందులు బాహ్య లక్షణాలను అదుపులో పెట్టటానికి ప్రయత్నించవు. బయటకి కనిపించే లక్షణాలకు మూల హేతువు ఏదో వాటిమీద పని చేస్తాయి.ఉదాహరణకు జ్వరం, దగ్గు మొదలైనవి బయటకి కనిపించే లక్షణాలు. ఈ లక్షణాలు పొడచూపగానే వాటిని వెంటనే అణచిపెట్టటానికి మందు వేసుకుంటే అసలు కారణంపై ప్రభావంచూపి, నయం కాగలదని ఆధునిక వైద్య శాస్త్రం కూడా అంగీకరిస్తుంది. హోమియోపతి మందులు ప్రకృతిలో లభించే మూలాల నుండి తయారు చేయబడతాయి. హోమియోపతి అనేది సురక్షితమైన, సున్నితమైన సహజమైన వైద్యం, హనిమన్ కనిపెట్టిన వైద్య సూత్రాలు నాలుగుఅవి 1.సారూప్య ఔషధ సిద్ధాంతం, 2.దీర్ఘ వ్యాధుల చికిత్స (మయాజమ్స్), 3.ఔషధాలను పొటెన్సీలుగా మార్చుట (పొటెంటైజేషన్), వ్యాధితీవ్రతను బట్టి ఎంత పొటెన్సీలో మందును ఇవ్వాలి, 4. డోసులను ఎప్పుడు ఎక్కడఎలాగ ఎన్ని ఇవ్వాలి. ప్రపంచంలోని వైద్యవిధానాలలో అల్లోపతి అనే ఆధునిక వైద్యం (ఇంగ్లీషు వైద్యం) మొదటి స్థానం ఆక్రమించింది. దాని తర్వాత ఆయుర్వేద, హోమియోపతి, యునాని, నేచురోపతి, ఆక్యుపంక్చర్ ఇలా అనేక వైద్య విధానాలున్నాయి. హోమియోపతి వైద్యం 2వ స్థానంలో ఉంది. ప్రపంచ ఆరోగ్యసంస్థ హోమియోపతి వైద్యాన్నిరెండవ అతి పెద్ద వైద్యవిధానంగా గుర్తించింది. ప్రపంచవ్యాప్తంగా,రెండు వందల మిలియన్ల మందికిపైగా హోమియోపతిని రోజూ వైద్యంకోసం ఉపయోగిస్తారు. ఈ చికిత్సా విధానం స్విట్జర్లాండ్, పాకిస్థాన్, మెక్సికో, ఇండియా, చైనా వంటి అనేక దేశాల జాతీయ ఆరోగ్య పద్ధతుల్లో పొందుపరచబడింది. 66దేశాల్లో ఈ హోమియోపతి వైద్యం ప్రాచుర్యంలో వుండగా, భారతదేశ జనాభాలో 38 శాతం ప్రజలు ఈవైద్యాన్ని పొందుతున్నారు. భారతదేశంలో వంద మిలియన్ల మంది వ్యక్తులు వ్యాధులను నయం కాగలవనే విశ్వాసంతో హోమియోపతి వ్యవస్థపై ప్రత్యేకంగా ఆధారపడుతున్నట్లు ఒక నివేదిక చెపుతోంది. ప్రస్తుతం రెండు లక్షల వేలకు పైగా రిజిస్టర్డ్ హోమియో వైద్యులు ఉన్నారు. హోమియోపతి భారత దేశంలోఅత్యంత ప్రాచుర్యం పొందిన వైద్యవ్యవస్థలలో ఒకటి, వాస్తవానికి, ఆయుష్ (ఆయుర్వేదం, యోగా ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ,హోమియోపతి) సేవలలో రెండవది.అకాడెమిక్ హోమియోపతి ఇన్స్టిట్యూట్స్ ఆయుష్ కాలేజీలలో 35.8శాతం, హోమియో పతి ప్రాక్టీషనర్లు మొత్తం ఆయుష్‌లో 37 శాతం ఉన్నారు. మన దేశంలో హోమియోపతిలో అతి పెద్ద ఔషధ తయారీవ్యాపార రంగంగా ఉంది.గొంతునొప్పి, మైగ్రేన్లు, చెవి ఇన్ఫెక్షన్లు, జలుబు వంటి తీవ్రమైన రోగాలను ఉబ్బసం వంటి దీర్ఘకాలిక పరిస్థితులతో పరిష్కరించడానికి ఇది ఉపయోగ పడుతుందని చెపుతారు. •

# సుంకాలతో ఆర్థిక మాంద్యం ఏర్పడనుందా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు


స్టాక్ మార్కెట్లన్నీ ప్రపంచ కుబేరుల చేతుల్లో ఉన్నప్పుడు, ప్రజలకు ఆదాయాలు, ఉపాధి అవకాశాలు, కొనుగోలు శక్తి లేనప్పుడు అశేష ప్రజానీకానికి సంబంధం లేని సంపద కొద్ది మంది చేతుల్లో ఉండడం వలన ఆర్థికవ్యవస్థలో సార్థక డిమాండ్ లేక సప్లై డిమాండ్ల మధ్య అసమతల్యం ఉన్నప్పు డు ఆర్థిక మాంద్యం ఏర్పడుతుంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ నేడు బిలియనీర్ల కోటీశ్వరుల మయం. వీరి మధ్య పోటీతో ప్రపంచ ఆర్థికవ్యవస్థ ఆర్థిక మాంద్యం లోకిపోతున్నది. రాజ కీయాల్లో వీరే ఉత్పత్తి కార్యక్రమాల్లోనా వీరే. ప్రపంచ ఆర్థిక శక్తులుగా వీరే. ఇంక ఎవరూ ఏమీ చేయలేని పరిస్థితి. ఈ బిలియనీర్లను ఎలా ఉపయోగించుకోవాలి అనేది ప్రపంచ నాయకుల ఆరాటం. ప్రజలకు ఏమి ఇస్తున్నాము అనే రోజు లులేవు. వీలైతే ఈ ప్రపంచ నాయకులే బిలియనీర్లవుతారు. కొద్ది మంది చేతుల్లోకి సంపద పోతున్న స్థితిని కల్పించింది నేటి పాలకుల ఆర్థికవిధానాలు.డెమోక్రసీ నేడు ప్రపంచంలో ప్లూటోక్రసిగా ఉన్నది. ప్రపంచ జిడిపిరీత్యా అమెరికా 25 శాతం వాటా కలిగి మొదటి స్థానంలోనూ 20శాతం వాటాతో చైనా రెండవ స్థానంలోనూ అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశంగా ఉన్నాయి. పది మిలియన్ డాలర్ల అనగా 87 కోట్ల రూపాయలు మించి ఆదాయాలుంటే వారిని అధికసంపన్నులుగా కోటీశ్వరులుగా గుర్తించి 2024లో నైట్ ఫ్రాంక్ అంతర్జాతీయ స్థిరాస్తి కన్సల్టెంట్ సంస్థ నివేదిక ప్రకారం అమెరికాలో 905413 మంది కోటీశ్వరులు మొదటి స్థానంలో ఉండగా చైనాలో 471634మంది రెండవ స్థానంలో, జపాన్లో 122119 మంది మూడో స్థానంలో, నాలుగో స్థానంలో ఇండియా 85698మంది కోటీశ్వరులు ఇలా వరుసగాజర్మనీ కెనడా బ్రిటన్ ఫ్రాన్స్ ఆస్ట్రేలియా హాంకాంగ్ మొదటి పది స్థానాల్లో అధిక సంపన్నులుగా ఉన్న దేశాలుగా ఉన్నాయి. హురున్ బిలియనీర్ల జాబితాలో అమెరికా అధ్యక్షుడు అత్యంత సంపన్నుడిగా నిలిచారు. 78ఏళ్ల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ 500 బిలినియర్ల జాబితాలో అగ్రస్థానంలోనిలిచారు. అమెరికాలో 2024నాటికి 770మంది బిలియనీర్లుఉన్నారు. వీరిలో 96మంది కొత్తగా వచ్చిన చేరారు. చైనాలో 823 మంది ఉంటే రెండోస్థానంలో అమెరికా ఉంది. 284 మంది బిలియనీర్లతో భారత్ మూడో స్థానంలో నిలిచింది. సంపద కేంద్రీకరణతో ప్రపంచమంతా ఆకలికేకలు మారుమోగుతుంటే ప్రపంచ ధనిక దేశాలలో నెంబర్‌వన్‌గా ఉన్న అమెరికాకు ఇప్పుడు ఆర్థిక స్వాతంత్రం వచ్చిందట. ప్రపంచవ్యాప్తంగా కోటీశ్వరులలో 40శాతం మంది అమెరికాలోనే ఉన్నారు. ప్రపంచ జిడిపిలో25శాతం అమెరికా అగ్రరాజ్యందే. 2024లో అమెరికా వాణిజ్యలోటు 918బిలియన్ డాలర్లు. ఈ వాణిజ్య లోటును తగ్గించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వివిధ దేశాలపై అధిక మోతాదులో టారిఫ్స్ విధిస్తున్నారు. వెనుకబడిన దేశాలపై వీటి ప్రభావం ఉద్యోగిత,



ఉత్పత్తులపై,పరిశ్రమలపై తీవ్ర ప్రభావం ఉంటుంది. ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు అంతర్జాతీయంగా వాణిజ్య యుద్ధాలను ఆరంభించినట్లయింది.చైనా,కెనడా పలు యూరప్ దేశాలు సైతంప్రతీకార సుంకాలను ప్రకటించినాయి. ఫలితంగా పలుదేశాలలో ముఖ్యంగా అమెరికాలోఆర్థికమాంద్యం ఏర్పడుతుందా అని అనుమానాలున్నాయి.ముఖ్యంగా భారతదేశంలో కీలకరంగాలపై ఈ ప్రభావం పడింది. మన దేశ ఎగుమతులపై సుంకాలు పెంచడం వలన భారత్ ఎక్కువగా ఎగుమతి చేయలేం. కావున మనదేశంలో ఉత్పత్తులు తగ్గించుకోవాలి. ఫలితంగా ఉన్న ఉద్యోగాలు కోల్పోయి నిరుద్యోగిత పెరుగుతుంది. ప్రజల ఉత్పాదక తగ్గి ఆదాయాలు పడిపోయి ఆదాయ అసమానతలు పెరిగిపోతాయి. మ్యాను ఫ్యాక్చరింగ్ రంగం కుదేలవుతుంది. 2023లో చైనా మన దేశం నుండే ఎక్కువగా వస్తువులు దిగమతి చేసుకోగా తర్వాత స్థానంలో అమెరికా ఉండేది. 2024 డిసెంబర్ కల్లా భారత్ ఎక్కువగా అమెరికాకు వస్తువులు ఎగుమతిచేసి చైనా నుండి ఎక్కువగా దిగుమతి చేసుకోవడం జరిగింది. 2023-24లో అమెరికాతో మనకువిదేశీ వాణిజ్యం మిగులు 36.8 బిలియన్ డాలర్లుగా ఉండేది. ఇంజినీరింగ్ వస్తువులు ఎలక్ట్రానిక్ వస్తువులు, రత్నాలు ఆభరణాలు,మందులు ఔషధాలు ఎగుమతి జరిగేవి. నేడు అమెరికా అధ్యక్షుడు భారత్‌పై కూడా సుంకాల విధించడంవలన భారత్ నుండి రొయ్యలపై సుంకం ఏకంగా మూడు నుంచి 26 శాతానికి పెంచినారు. ఫలితంగా క్రాప్‌హాలిడే ప్రకటించాల్సి దుస్థితి ఏర్పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. స్టీల్ ఎగుమతులు దెబ్బతినడం ఖాయం. ముఖ్యంగా సూక్ష్మచిన్న,మధ్యతరహా పరిశ్రమలలో తయారయ్యే గార్మెంట్స్ హ్యాండీక్రాఫ్ట్స్ ఎగుమతులు తగ్గిపోయి భారీస్థాయిలో నిరుద్యోగిత ఏర్పడుతుంది. ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్ పరికరాలు ఎగుమతులు ఈ సుంకాలవలన గణనీయంగా తగ్గిపోతాయి.ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులు ప్రధానంగా దెబ్బతింటాయి. ఇప్పటివరకు ఫార్మా క్యాపిటల్‌గా పేరుగాంచిన భారత్, ఆ పేరు కోల్పోవాల్సి వస్తుంది. పెంచిన సుంకాలు అమలులో కావడంతో ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా స్టాక్‌మార్కెట్ల అన్ని పడిపోయాయి. 2008 తర్వాత ఇలా జరగడం మొదటిసారి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాల ప్రభావం వంద దేశాలపైనే కాకుండావేల కోట్ల ఆదాయం ఉన్న సంపన్నులపైనా పడింది. రెసిప్రోకల్ టారిఫ్ కారణంగా అంతర్జాతీయ అనేక దేశాల మార్కెట్లతో పాటు అమెరికా మార్కెట్లలోనూ కుదుపులు ఏర్పడ్డాయి. దానివల్ల ప్రపంచ సంపన్నులు కూడా తమ సంపదలో భారీ నష్టాలను చూడక తప్పలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచంలోని 500 మంది అత్యంత సంపన్నులకు టారిఫ్ ప్రభావం వల్ల 208బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లింది. ఇది గడిచిన 13 ఏళ్లకాలంలోనే అత్యధిక నష్టమని బ్లూమ్‌బర్గ్ అభిప్రాయపడింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చేందుకు కృషిచేసిన టెస్లా అధినేత ఎలన్ మస్క్ సైతం ఈనష్టాన్ని ఎదుర్కొనక తప్పలేదు. ఆదాయ అసమానతలు పెరిగి సంపద కొంతమంది చేతుల్లోకిపోవడం వలన మిలియనిర్లో బిలినియర్లు కావచ్చుగాని, ట్రంపులాంటి పాలకుల వాణిజ్య విధానాలతో నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక మాంద్యం లోకిపోతున్నాయి. •

# వక్ఫ్ సవరణ చట్టం ఎన్డీయేే చారిత్రక విజయం!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** దేశవ్యాప్తంగా ఎంత నిరసనలు వెల్లువెత్తినా, విపక్షాలు గగ్గోలుపెట్టిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025 వక్ఫ్ సవరణ చట్టాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపడం దానిని పక్కన పెట్టడానికి ఒక సూక్ష్మమైన మార్గం అని కొందరు ఊహించినప్పటికీ, భారతీయ జనతా పార్టీ (బిజెపి) నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ (ఎన్‌డిఎ) పార్లమెంటులో చారిత్రాత్మక విజయాన్ని సాధించింది.అయితే, ఈ విజయాన్ని ఎలా అంచనా వేయాలి? ఈ చట్టం ఆర్టికల్ 370 మరియు 35 రద్దు, పౌరసత్వ సవరణ చట్టం మరియు గత దశాబ్దంలో ప్రవేశపెట్టబడిన అనేక ఇతర సంస్కరణల కంటే చాలా ఎక్కువ మందిని మరియు సంస్థలను ప్రభావితం చేస్తుందని చెప్పడం అతిశయోక్తి కాదు. దురదృష్టవశాత్తు, 2013లో కాంగ్రెస్ ప్రభుత్వం చివరి నెలల్లో సవరించబడిన వక్ఫ్ పర్యావరణ వ్యవస్థ, రాష్ట్రం యొక్క అధికారం మరియు ఆధిపత్యాన్ని సవాలు చేసి అంతర్లీనంగా చట్టపరమైన సమస్యను సృష్టించింది. ఈ కుతంత్రమైన చట్టపరమైన చట్టం వక్ఫ్ కోసం భూసేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది, ఇది 2013 నుండి దాని భూస్వాములు 21 లక్షల ఎకరాలు పెరగడానికి దారి




తీసింది. ఇది అంతర్లీన సమస్య కాబట్టి, ఇది ఎప్పుడూ ప్రధాన చర్చగా మారలేదు చాలా మంది ప్రజలు 2025 చట్టంలో ప్రవేశపెట్టిన సవరణల ప్రభావాన్ని విస్మరించారు. మొదట, కొత్త సవరణలు ముస్లిమేతరులపై వక్ఫ్ ప్రభావం ఎంతమాత్రం ఉండదు. 2013లో, వక్ఫ్‌కు నిర్వచనం ఉద్దేశపూర్వకంగా 'ఏ వ్యక్తి అయినా'గా మార్చబడింది, తద్వారా 140 కోట్లకు పైగా జనాభా మొత్తం దీని పరిధిలోకి వచ్చింది. 2025 సవరణ దీనిని సరిదిద్దింది. ఇప్పుడు, ఆస్తికి నిజమైన యజమానిగా కాకుండా ఎవరైనా కనీసం ఐదు సంవత్సరాలుగా ఇస్లాంను ప్రకటిస్తూ ఉండాలి. వక్ఫ్ బోర్డు ఇకపై ముస్లిమేతరులకు పీడకల కాదు.అయితే, మిలియన్ డాలర్ల ప్రశ్న మరోటి వస్తోంది. వివాదాస్పద సెక్షన్ 40 ఇక్కడే అమలులోకి వస్తుంది. 1995 వక్ఫ్ చట్టంలోని సెక్షన్ 40 వక్ఫ్‌కు తమకు చెందినదని వారు విశ్వసించే ఏదైనా ఆస్తిని దర్యాప్తు చేయడానికి అధికారం ఇచ్చింది. గ్రామాలు, ప్రభుత్వ భవనాలు మరియు మెట్రోపాలిటన్ ప్రాంతాలలోని ప్రధాన ఆస్తులను కూడా క్లెయిమ్ చేసుకునేలా చేసింది.

2025 కొత్తచట్టం సవరణలు సెక్షన్ 40ని పూర్తిగా తొలగించాయి. కొత్త సవరణలద్వారా గణనీయంగా నిస్తేజం చేసిన మరోఅంశం 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేభావన. 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' నిబంధనకు 1954 చట్టంలో చట్టపరమైన ఆమోదం లభించింది. సరళంగా చెప్పాలంటే, "వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనేది చరిత్రలో ఏదో ఒక సమయంలో మతపరమైన లేదా దాతృత్వ ప్రయోజనాల కోసం అంకితం చేయబడిందని వారు విశ్వసించే ఏదైనా భూమి లేదా ఆస్తిని ఎటువంటి దస్తావేజు లేదా డాక్యుమెంటేషన్ అవసరం లేకుండా క్లెయిమ్ చేయడానికి వక్ఫ్‌కు అనుమతి ఇచ్చింది. అందువల్ల, కాగితపుపత్రాలు లేకుండా మరియు కేవలం మౌఖిక అంకితభావం ద్వారా, వక్ఫ్‌బోర్డు 'వినియోగదారుడి ద్వారా వక్ఫ్' అనే ముసుగులో ఒక ఆస్తిని తనదిగా క్లెయిమ్ చేయవచ్చు.2025 సవరణ ఈ అంశాన్ని తొలగించింది. వక్ఫ్ ఏ ప్రభుత్వ ఆస్తులను, గతాన్ని దృష్టిలో ఉంచుకుని కూడా క్లెయిమ్ చేయలేరు. కాగితపు పత్రాలు లేకుండా ఇప్పటికే క్లెయిమ్ చేయబడిన ఆస్తులకు, జవాబుదారీతనం కోసం సమయం ఆసన్నమైంది. 2025 సవరణలలోని ఒక నిబంధన ప్రకారం, చట్టం ప్రారంభానికి ముందు లేదా తేదీన 'రిజిస్టర్ చేయబడిన' ఆస్తులు మాత్రమే 'వినియోగదారుడి వక్ఫ్' ఆస్తులుగా అంగీకరించబడతాయి. 37 లక్షల ఎకరాల వక్ఫ్ భూమిలో, 22 లక్షల ఎకరాలు 'వినియోగదారుడి వక్ఫ్' కిందకు వస్తాయి దాదాపు 45 శాతం వక్ఫ్ ఆస్తులు సరైన కాగితపు పత్రాలతో ఈ రిజిస్ట్రేషన్ అవసరం చాలా మందికి అసంపూర్ణంగా ఉన్నాయి. 2013 సవరణలలో, 'ఆక్రమణదారు' అనే పదానికి నిర్వచనం ప్రభుత్వం చేర్చింది. అందువల్ల పాతకాలంలో వక్ఫ్ బోర్డు చెప్పిందే వేదంగా రాష్ట్రాల్లో నడిచింది. కొత్త చట్టంతో ఈపరిస్థితులకు బ్రేక్‌పడింది.

# రాచరిక వ్యవస్థవైపు కదులుతున్న నేపాల్!





**ఖాట్మండు, ఏప్రిల్ 9:** భారత్ పొరుగున్న ఉన్న హిమాలయ రాజ్యం నేపాల్ పురాతన దేవాలయాలు, పోరాట యోధులు, ఆకాశాన్ని తాకే శిఖరాలకు నిలయం. రాచరికాన్ని రద్దు చేసి ప్రజాస్వామ్యన్ని స్థాపించాక దేశం గాడిన పడుతుందని ఆ దేశ ప్రజలు భావించారు. అయితే ఏళ్ల తరబడి కొనసాగుతున్న రాజకీయ అస్థిరత, అవినీతి, అమలుకాని హామీల కారణంగా హిమాలయ రాజ్యంలో ప్రజలు తిరిగి వీధుల్లోకి వచ్చారు. రాచరికాన్ని తిరిగి పునరుద్ధ రించడంతో పాటు హిందూరాజ్యంగా ప్రకటించాలంటూ డిమాండ్ చేస్తున్నారు. ప్రజాస్వామ్యాన్ని కాదని రాచరికాన్ని నేపాల్ ప్రజలు పదేపదే కోరుకుంటున్నారు. మళ్లీ హిందూ రాజ్యంగా నేపాల్ రాజకీయ ప్రయాణం నాటకీయంగా సాగింది. 1769 నుంచి 2008 వరకు దాదాపు 240 ఏళ్ల పాటు షా రాజవంశీయులు నేపాల్‌ను పాలించారు. రాజు సర్వోన్నత అధికారిగా ఉంటూనే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నెలకొనాలని 1990లో ప్రజాందోళన ఉద్యమం నడిచింది. అందుకు అప్పటిరాజు బీరేంద్ర అంగీకరించారు. అయితే 2001లో జరిగిన సంఘటన నేపాల్‌లో రాచరికం పోవడానికి కారణమైంది. బీరేంద్ర కుమారుడు దీపేంద్ర తన తండ్రి, తల్లితో పాటు సోదరులు, సోదరిమణులను హతమార్చారు. అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నారు. ఈ సంఘటన తర్వాత బీరేంద్ర సోదరుడు జ్ఞానేంద్ర షా సింహాసనాన్ని అధిష్టించారు. 2005లో జ్ఞానేంద్ర నిరంకుశంగా పార్లమెంటును రద్దుచేసి అధికారం చేజిక్కించుకోవడాన్ని నేపాలీలు నిరసించారు. దీంతో 2006లో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించారు. అనంతరం 2008లో రాచరికం రద్దయి లౌకిక, గణతంత్ర రాజ్యంగా నేపాల్ అవతరించింది.

**నిలకడలేని ప్రజా ప్రభుత్వాలు**

నేపాల్‌లో ప్రజాస్వామ్య స్థాపన జరిగినా అధికార మార్పిడి నిత్యకృత్యమయింది. దీంతో ప్రజల్లో ప్రస్తుతమున్న పార్టీలపై అసహనం మెదలైంది. రాజకీయ అస్థిరత, అవినీతి, ఆర్థిక వెతలను నిరసిస్తూ రోడ్డెక్కారు. రాచరికాన్ని పునరుద్ధరించాలంటూ నినదించారు. ప్రజల ఆందోళనలకు రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ సారథ్యం వహించింది. ప్రపంచంలో రాచరికం మనుగడలో ఉంది. యునైటెడ్ కింగ్‌డంలో రాచరికాన్ని మనంచూసాం. అధికారాలులేని రాచరికం మాకు కావాలి. బహుళ రాజకీయపార్టీల ప్రజాస్వామ్యంఉండాలి. అదిదేశాన్ని అభివృద్ధి, స్వేచ్ఛ వైపుగా తీసుకెళుతుంది. పశుపతి షమ్‌షేర్, ఆర్‌పీపీ నాయకుడు 2008 మే 28న నేపాల్‌లో రాచరికం రద్దయ్యాక 17ఏళ్లలో 13ప్రభుత్వాలు మారాయి.ఇటీవల ఖాట్మండూలోజరిగిన హింసాత్మక ఘటనల వెనక మాజీ రాజు జ్ఞానేంద్ర షా హస్తం ఉందని నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ ఆరోపించారు. ఆ ఘటనను తీవ్రవాద చర్యగా ఆయన అభివర్ణించారు. స్వార్థ ప్రయో జనాల కోసం జ్ఞానేంద్ర షా ప్రజల మధ్య విభజన తీసుకొస్తున్నారని ఆరోపించారు. ఆ ఘట నలో ఇద్దరు పౌరులు మృతిచెందగా, 77 మంది భద్రతా సిబ్బంది సహా 110మంది గాయపడ్డారు.

**మాజీ రాజుకు భద్రత కుదింపు**

కాఠ్‌మాండూలో హింసాత్మక ఘటన తర్వాత మాజీ రాజు జ్ఞానేంద్ర షా భద్రతను నేపాల్ ప్రభుత్వం కుదించింది. భద్రతా సిబ్బందిని 25 మంది నుంచి 16కు తగ్గించింది. కాఠ్‌మాండ్‌లో ప్రజా ఆస్తులను ధ్వంసం చేసిందుకు జ్ఞానేంద్ర షాకు ఆ నగర మున్సిపల్ అధికారులు 5వేల 900 డాలర్ల జరిమానా విధించారు.రాజరికమే బెస్ట్ రాజుల కాలంలో సుస్థిరతతో పాటు దేశం స్వయం సమృద్ధిగా ఉండేదని నిరసనకారులు అంటున్నారు. ప్రస్తుతం రాజకీయ అస్థిరతతో పాటు ఆర్థిక కష్టాలతో ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు. మతం కూడా ప్రస్తుత ఆందోళనలకు మరో ముఖ్యకారణం. హిందూ రాజ్యంగా ఉన్న నేపాల్ 2008లో లౌకికదేశంగా అవతరించింది. ఫలితంగా తమ సాంస్కృతిక ఆస్థిత్వాన్ని కోల్పోయామని ఒకవర్గం ప్రజలుఆరోపిస్తున్నారు. నిరసనల్లో భాగంగా పురాతన రాచరిక జెండాలను ప్రదర్శిస్తూ రాజునుతిరిగి సింహాసనంపై కూర్చోబెట్టాలని నినాదాలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అవినీతితో విసుగెత్తిపోయినఅక్కడి ప్రజలు షారాజవంశీ యుల పాలనలో మెరుగైన పాలనఉంటుందని ఆశిస్తున్నారు.



## చైనాపై అమెరికా 104% ప్రతీకార సుంకాలు!

**బీజింగ్, ఏప్రిల్ 9:** అమెరికా, చైనామధ్య వాణిజ్య యుద్ధం తారాస్థాయికి చేరింది. డ్రాగన్‌పై భారీ స్థాయిలో సుంకాలతో అగ్రరాజ్యం విరుచుకు పడింది. చైనా వస్తువులపై టారిఫ్‌లను ట్రంప్ సర్కార్ 104 శాతానికి పెంచింది. ఏప్రిల్ 9 నుంచే ఇవి అమల్లోకి వస్తాయని శ్వేతసౌధం ఓ ప్రకటనలో వెల్లడించింది. తొలుత ట్రంప్ విధించిన 34 శాతం టారిఫ్‌లకు ప్రతీకారంగా చైనా 34 శాతం సుంకాలను ప్రకటించింది. అందుకు స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల నిర్ణయాన్ని చైనా వెనక్కి తీసుకోవాలని లేదంటే ప్రతీకార సుంకాలను మరింత పెంచుతానని బెదిరించారు. ఇందుకు ధీటుగా స్పందించిన చైనా సొంత ప్రయోజనాలను కాపాడుకోవడానికి అమెరికాను వ్యతిరేకంగా చివరి వరకు పోరాడతామని స్పష్టం చేసింది. ఈ ప్రకటన వెలువడిన గంటల వ్యవధిలోనే చైనాపై భారీగా ప్రతీకార సుంకాలను 50 శాతం పెంచింది. దీంతో చైనా వస్తువులపై విధించిన సుంకాలు 104 శాతానికిచేరాయి. వారంవ్యవధిలోనే చైనాపై సుంకాలు 10శాతం నుంచి 104 శాతానికి చేరుకున్నాయి. గతనెల వరకు చైనా వస్తువులపై అమెరికా 10 శాతం సుంకం విధించేది. ఏప్రిల్ 2న చైనాపై 34శాతంప్రతీకార సుంకాన్ని ప్రకటించడం వల్ల 44 శాతానికి చేరింది. కొద్దిసేపటి తర్వాత అదనంగా మరో 10 శాతం ప్రతీకార సుంకాలను వసూలు చేస్తున్నట్లు శ్వేత సౌధం ప్రకటనతో చైనా సుంకాలు 54 శాతానికి చేరుకున్నాయి. తాజాగా ప్రతీకార సుంకాలను అదనంగా మరో 50 శాతం విధించడం వల్ల చైనా వస్తువులపై టారిఫ్‌లు 104 శాతానికి ఎగబాకాయి. మరోవైపు, అమెరికా విధిస్తున్న సుంకాలపై చైనా ప్రీమియర్ లీ కియాంగ్ తీవ్రంగా స్పందించారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొని, తగిన విధంగా బదులిచ్చేందుకు తమ వద్ద విధానపరంగా అన్ని ఆయుధాలు ఉన్నాయని వెల్లడించారు.

ఐరోపా కమిషన్ ప్రెసిడెంట్ ఉర్సులా వాన్ డర్‌లేయన్ ఫోన్ కాల్ సందర్భంగా లీ కియాంగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "సుంకాల పేరుతో అమెరికా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోంది. దీనిపై మేం చివరి వరకు పోరా డుతాం. ఎలాంటి అనిశ్చితులనైనా తట్టుకునేలా మా ఆర్థిక విధానాలను రూపొందించాం. వాణిజ్య భాగస్వాములందరిపై ట్రంప్ తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు అమెరికా ఏకపక్షవాదం, రక్షణవాదం, ఆర్థికపరంగా బలవంతపు చర్యలను అద్దం పడుతున్నాయి. దీనికి మేం తప్పకుండా ప్రతిస్పందిస్తాం. సొంత ప్రయోజనాల కోసమే గాక అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను కాపాడేందుకు పోరాడుతాం" అని చైనా ప్రీమియర్ వెల్లడించారు.




## తోకలేని విమానం తెచ్చిన చైనా!

**బీజింగ్, ఏప్రిల్ 9:** చైనా రూపొందించిన ఒక యుద్ధవిమానం విడియో నెట్‌లో హల్‌చల్ చేస్తోంది. ఈ విమానానికి మూడు ఇంజిన్లతో పాటు తోకలేకపోవడం విశేషం. పశ్చిమదేశాలకు చెందిననిపుణులు దానిని ఆరోతరానికి చెందిన జె-36గా పేర్కొంటున్నారు. గతేడాది చివరిలో తొలిసారి జె36 ఫోటోలు ఇంటర్నెట్‌లో వచ్చాయి. తర్వాత ఈ ఏడాది మార్చిలో మరోసారి బయటకు వచ్చాయి.

ఈ విమానంలోచైనా ఇంజనీర్లు అత్యాధునిక స్టెల్త్ టెక్నాలజీని ఏవియానిక్స్, పవర్‌ప్లాంట్; ఎయిర్‌ఫ్రేమ్‌ను అమర్చినట్లు నిపుణులు చెపుతున్నారు. అంతే కాకుండా రెండు ఎయిర్ ఇన్‌టేక్స్ తో ట్రైజెట్ ఇంజిన్‌ను అమర్చారని చెపుతున్నారు. దీనిలో ఆయుధాలను అంతర్గతంగా భద్రపరుచుకు నేందుకు ఏర్పాట్లుచేసారు. దీర్ఘ శ్రేణి క్షిపణులను కూడా అమర్చే అవకాశాలున్నట్లు అమెరికా సైనిక నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుతం అమెరికా వద్ద ఐదో తరానికి చెందిన రెండు ఇంజిన్ల ఎఫ్ 22, ఒక ఇంజిన్‌తో ఉన్న జె 35లు ఉన్నాయి. అయినా ఇంతవరకూ యుద్ధరంగంలోకి రాలేదు.

## డికె మార్పు అనివార్యం అయితే
# ఈశ్వర్ ఖండ్రేకు పిసిసి!

**బెంగళూరు, ఏప్రిల్ 9:** డీకే మార్పు అనివార్యమైతే.. కొత్త సారథి ఈయనేనట కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపిసిసి) కొత్త సారథి నియామకం త్వరలోనే జరగనుందనే వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే ఆయన స్థానంలో మంత్రి ఈశ్వర్ ఖండ్రెకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. డికె మార్పు అనివార్యమైతే.. కొత్త సారథి ఈయనేనట. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు డికె శివకుమార్ మార్పు అనివార్యమైతే సీనియర్ నేత, అటవీశాఖ మంత్రి ఈశ్వర్ ఖండ్రేకు అవకాశం దక్కనుందని అభిప్రాయాలు జోరందుకున్నాయి. పార్టీ అధిష్ఠానం కూడా ఆచితూచి వ్యవహరిస్తోంది. డికె శివకుమార్ కెపిసిసి అధ్యక్షుడిగా నాలుగేళ్లు కొనసాగారు. రెండో విడత కొనసాగించే అవకాశం లేదని తెలుస్తోంది. అయితే కొంతకాలం జాప్యం జరిగే అవకాశాలు ఉండ వచ్చు నని పార్టీ వర్గాలలో చర్చ జరుగుతోంది. ప్రస్తుతం డీకే శివకుమార్ కెపిసిసి అధ్యక్ష పదవితోపాటు ఉపముఖ్య మంత్రి, బెంగళూరు నగరాభివృద్ధిశాఖ మంత్రి, జలవనరులశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. ఒకరికి ఇన్ని పదవులు సమంజసం కాదని పార్టీ



వర్గాలలో తీవ్ర వ్యతిరేకత ఉంది. అయితే అధ్యక్ష పదవి చేపట్టాక పార్టీ ప్రగతికి ఆయన చేసిన సేవలను అధిష్ఠానం గుర్తించింది. ఒక పర్యాయం పూర్తి కాకుండా తొలగించడం సాధ్యం కాదని పలు సందర్భాలలో అగ్రనేతలు ప్రస్తావించినట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్టీలో అంతా సమైక్యమని అనుకుంటున్నా సిఎం, డిసిఎం డీకే శివకుమార్‌ల గ్రూపులు తారస్థాయిలో కొనసాగుతున్నాయి. ఇటీవలే ఢిల్లీ వెళ్లిన సమయంలో ఈ ప్రస్తావన వచ్చినట్టు తెలుస్తోంది. అధిష్ఠానం వద్ద పలువురి పేర్లు ఉన్నా ఈశ్వర్ ఖండ్రెవైపు మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. అందుకు పలు కారణాలు ఉన్నాయి. పార్టీలో సీనియర్‌గా ఉన్నా మంత్రిగా కొనసాగుతున్నా ఎక్కడా వివాదాలకు గురి కాలేదు. పైగా రెండు గ్రూపులకు తటస్థంగా ఉన్నారు. రెండు గ్రూపుల వారితోనూ సత్సంబంధాలు కొనసాగిస్తుండడంపై అధిష్ఠానం సానుకూలత చూపుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవలే ఈశ్వర్‌ఖండ్రె ఢిల్లీలో కుమారుడు, బీదర్ లోక్‌సభ సభ్యుడు సాగర్‌ఖండ్రెతో కలసి పార్టీ అగ్రనేత కెసి వేణుగోపాల్‌ను భేటీ అయ్యారు. ఇద్దరూ సుదీర్ఘ సమయంపాటు వారు చర్చించుకోవడం అనుమానాలకు తావి స్తోంది. ఈశ్వర్‌ఖండ్రెను కెపిసిసి అధ్యక్ష పదవికి ఎంపిక చేసేందుకు అధిష్ఠానం పలు అంచనాలు వేసినట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో జనాభా కల్గిన వీరశైవలింగాయత్ సమాజానికి చెందినవారు కావడం, సామా జికవర్గంలో పట్టు ఉండడం, అఖిలభారత వీరశైవమహాసభ కార్యాధ్యక్షులుగా ఉండడం పార్టీకి క్రమశిక్షణ కల్గినవారు కావడం, వివాదాలు లేని వారుకావడం, పార్టీలో అనుభవం ఉండడం, ఇప్పటికే కెపిసిసి ఎగ్జిక్యూటివ్ అధ్యక్షుడుగా కొనసాగడం, కార్యకర్తలు నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉండడం కారణలుగా ఉన్నాయి. ఆయన తండ్రి భీమణ్ణ ఖండ్రెకు మంచి పేరుఉండడం వంటివి సానుకూలతలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలుస్తోంది.

## విక్టరీ పెరేడ్‌కు రావాలని మోడీకి పుతిన్ ఆహ్వానం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నుంచి మరోసారి ఆహ్వానం అందింది. మే 9న నిర్వహించే విక్టరీ డే పరేడ్ వేడుకల్లో పాల్గొనాలని మోడీకి క్రెమ్లిన్ ఆహ్వానం పంపింది. ఈ విషయాన్ని ఆ దేశ ఉప విదేశాంగ శాఖ మంత్రి ఆండ్రీ రుడెంకో వెల్లడించారు. రెండో ప్రపంచ యుద్ధంలో నాజీ జర్మనీపై విజయానికి గుర్తుగా ఏటా మే 9న రష్యా విక్టరీ డే పరేడ్ నిర్వహిస్తుంది. జర్మనీపై విజయం సాధించి 80 ఏళ్లు పూర్తైన సందర్భంగా ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు రష్యా ఏర్పాట్లు చేస్తోంది. ఇక ఈ వేడుకల్లో పాల్గొనాలని రష్యా తన మిత్రదేశాలకు ఆహ్వానం పంపుతోంది. ఇందులో భాగంగానే ప్రధాని మోడీకి కూడా ఆహ్వానం పంపింది. విక్టరీ డే వేడుకలకు ప్రధాని మోడీ హాజరవుతారని తాము ఆశిస్తున్నట్లు ఆండ్రీ రుడెంకో తెలిపారు.

కాగా, గతేడాది జూలైలో ప్రధాని మోడీ రష్యా పర్యటనకు వెళ్లిన విషయం తెలిసిందే. దాదాపు ఐదేళ్ల తర్వాత ఆ దేశంలో పర్యటించారు. గత పర్యటన సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను భారత్ సందర్శించాలని ఆహ్వానించారు. మోదీ ఆహ్వానాన్ని పుతిన్ కూడా అంగీకరించారు. అయితే, తేదీలు మాత్రం ఇంకా ఖరారు కాలేదు. 'పుతిన్ భారత పర్యటనకు సన్నాహాలు జరుగుతున్నాయి. మోడీఆహ్వానాన్ని ఆయన అంగీకరించారు. గతేడాది మోడీ మాస్కోలో పర్యటించారు.. ఇప్పుడు మా వంతు' అని రష్యా రాయబార కార్యాలయం గత నెల వెల్లడించిన విషయం తెలిసిందే. ఇక పుతిన్, మోడీలు తరచూ ఫోన్‌లో టచ్‌లోనే ఉన్నారు. వివిధ అంశాలపై సంభాషించుకుంటున్నారు. అంతేకాదు పలు అంతర్జాతీయ వేదికలపై కూడా ఇరువురు నేతలు సమావేశమవుతున్నారు.



# 64 యేళ్లతర్వాత అహ్మదాబాద్‌లో ఎఐసిసి భేటీ!

**అహ్మదాబాద్, ఏప్రిల్ 9:** ప్రధాని మోడీ పాలనతో దేశంలో ఏ వర్గం సంతోషంగా లేదని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ విమర్శించారు. గుజరాత్‌లోని ఆహ్మదాబాద్ వేదికగా రెండు రోజుల పాటు జరుగుతోన్న ఎఐసిసి సమావేశాలు బుధవారంతో ముగిశాయి. ఈ సమావేశంలో పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సందర్భంగా కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ మాట్లాడుతూ.. సమర్పణ్, సందర్ష్ నినాదంతో న్యాయ్ పథ్ పేరుతో ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించినట్లు ఆయన వివరించారు. న్యాయ పథం (న్యాయ్ పథ్) గా పోరాటం, గుజరాత్‌లో కాంగ్రెస్ ఎందుకు అనే రెండు అంశాలపై చర్చించి.. తీర్మానం చేశామన్నారు. ఇండియా కూటమి భవిష్యత్తులో ఎలా పోరాడాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని ఆయన వివరించారు. అలాగే దేశంలో రైతాంగం పలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుందని తెలిపారు. ఇక విద్య, వైద్య రంగాల్లో ఎన్నో సమస్యలున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. ఆ రాష్ట్రంలో పోలిస్తే.. కేరళ, తమిళనాడు, కర్ణాటకలు మెరుగైన ఫలితాలు ఇస్తున్నాయని కేంద్ర మాజీ మంత్రి జై రాం రమేశ్ సోదాహరణగా వివరించారు.గుజరాత్‌లోని అహ్మదాబాద్ వేదికగా రెండు రోజులు పాటు ఎఐసిసి విస్తృత స్థాయి సమావేశాలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించింది. ఈ సందర్భంగా ఆ పార్టీ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దాదాపు 64 ఏళ్ల అనంతరం ఆ పార్టీ అహ్మదాబాద్ వేదికగా ఈ సభ నిర్వహించిందని ఈ సందర్భంగా ఆ పార్టీ అగ్రనేతలు స్పష్టం చేశారు. ఏప్రిల్ 8,9 తేదీల్లో ఈ సమావేశాలు జరిగాయి. ఈ సమావేశాలకు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, ఆ పార్టీ సీనియర్ అగ్రనేతలు సోనియా, రాహుల్ గాంధీతోపాటు పలువురు కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశాలకు దాదాపు 1200 మందికి పైగా ఎఐసిసి సభ్యులు హాజరయ్యారు. ఇక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు ఫుల్ పవర్స్ ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల ఎంపికలో సైతం వారిదే కీలక భాద్యత తీసుకోనున్నారు. ఎఐసిసి నిర్ణయమని ఈ సందర్భంగా మల్లిఖార్జున్ ఖర్గే స్పష్టం చేశారు. ఇక గతేడాది జరిగిన మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర ఓటమిని చవి చూసింది. అయితే భవిష్యత్తులో జరగనున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ.. ప్రజల్లోకి ఎలా చొచ్చుకెళ్లాలనే అంశంపై చర్చించారు. ఈ ఏడాది 2025 చివర్లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. వచ్చే ఏడాది అంటే 2026లో అసోం, తమిళనాడు, కేరళతోపాటు పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత ఏడాది అంటే 2027లో పంజాబ్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 2028లో మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఇక 2029లో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిశా, ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గుజరాత్‌లో బీజేపీని ఓటమి పాలు చేయడం



ద్వారా కాంగ్రెస్ పార్టీని ఆ రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావడం కోసం ప్రయత్నాలు చేపట్టాలని ఈ సమావేశాల సాక్షిగా నిర్ణయం తీసుకున్నట్లు సుస్పష్టమవుతోంది. గుజరాత్ పీఠాన్ని కైవసం చేసుకోవడం ద్వారా.. ఢిల్లీ పీఠాన్ని హస్తగతం చేసుకునేందుకు ఆ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోందని.. ఈ సమావేశంలో పార్టీ నేతల వ్యవహార శైలిని బట్టి అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు.

## బెంగాల్‌లో వక్ఫ్‌చట్టం అమలు చేయబోం: సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కత్తా, ఏప్రిల్ 9:** బెంగాల్‌లో వక్ఫ్ సవరణ చట్టం అమలు చేయబోమని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పష్టం చేశారు. అన్ని వర్గాల మైనారిటీలతోపాటు వారి ఆస్తులను రక్షిస్తానని హామీ ఇచ్చారు. రాజకీయం కోసం కొందరు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తారని, వాటిని వినవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కోల్‌కతాలో జైన సమాజం నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ఆమె, కీలక వ్యాఖ్యలు చేశారు."వక్ఫ్ చట్టం అమలు కారణంగా మీరు బాధపడుతున్నారని నాకు తెలుసు. నమ్మకంగా ఉండండి. అందరూ కలిసి ఉంటామని సందేశం ఇవ్వండి. విభజించు పాలించు అనేది జరగదు. వక్ఫ్ అమలు చేయడం కన్నా ముందు బంగ్లాదేశ్‌లో ఏం జరుగుతుందో చూడండి. అందుకే వక్ఫ్ చట్టం అమలు చేయబోం "అని మమత అన్నారు.

మనవారికి రక్షణ కల్పించడం మా పని "బెంగాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, భారతదేశం అన్నీ కలిసి ఉన్నాయని చరిత్ర చెబుతోంది. విభజన తరువాత వారు ఇక్కడ నివసిస్తున్నారు. వారిని రక్షణ కల్పించడం మా పని. మనం జీవించు, జీవించనివ్వు అనే సందేశాన్ని ఇవ్వాలి. ఎవరైనా మిమ్మల్ని రాజకీయంగా సమావేశమవ్వమని రెచ్చగొడితే, దయచేసి అలా చేయవద్దని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. దీదీ మిమ్మల్ని, మీ ఆస్తిని రక్షిస్తుందని దయచేసి గుర్తుంచుకోండి. మనం కలిసిఉంటే, ప్రపంచాన్ని జయించగలం" అని దీదీ తెలిపారు."అందరూ ఐక్యంగా ఉందాం. ఐక్యత నుంచి నన్ను ఎవరూ వేరు చేయలేరు. ప్రతి మతం, కులం మానవత్వం కోసమే ప్రార్థిస్తాయి. దుర్గా పూజ, కాళీ పూజ, జైన, బౌద్ధ దేవాలయాలు, గురుద్వారా, చర్చి, గురు రవిదాస్ ఆలయానికి నేను వెళ్తాను. రాజస్థాన్‌లో అజ్మీర్ షరీఫ్‌తో పాటు పుష్కర్‌లోని బ్రహ్మ ఆలయాన్ని కూడా సందర్శించాను" అని ఆమె గుర్తు చేశారు.

ఇటీవల పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్‌సవరణ చట్టం, 2025 మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. ఈ మేరకు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ చట్టం అమల్లోకి తీసుకొస్తున్నట్లు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇటీవల పార్లమెంట్‌లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లుకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆమోద ముద్ర వేశారు. అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు చట్టంగా మారింది.

పశ్చిమగోదావరి,ఏలూరు
వార్త

## తాగునిటీ చెరువు కి అనుకోని చేపల చెరువు తవ్వకం – సోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు.

**ముదినేపల్లి. ఏప్రిల్ 9( ప్రభాతవార్త).**
మండలంలో ఎక్కడ చూసినా అనధికార చేపల చెరువుల తవ్వకాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. పెద్దగొన్నూరు, వనదురు, వైవాక గ్రామాలలో ఎటువంటి అనుమతులు లేకుండా ఈ చేపల చెరువు తవ్వకాలు మండల రెవెన్యూ అండదండలతో కొనసాగుతున్నాయి. వనదురు గ్రామంలో ఎటువంటి అనుమతులు లేకుండా పచ్చటి పొలాలను చేపల చెరువులుగా మారుస్తూ మట్టిని ఎటువంటి మైనింగ్ అనుమతులు లేకుండా వేల రూపాయలు విచ్చించి సొమ్ము చేసుకుంటున్నారని సిపిఎం నాయకులు మాధవ అధికారుల దృష్టి తీసుకెళ్లినప్పటికీ అధికారులు చెరువుల తవ్వకాలు వైపు కన్నెత్తిన చూడకపోవడంతో అధికారులు ఏ స్థాయిలో కాసుల దాహంతో జోగుతున్నారో తేటతే లమవుతుంది. మంచినీటి చెరువు కలుషితమవుతున్న పట్టించుకోరా. మండలంలోని వైవక గ్రామం లో ఐతే యాకంగా మంచినీటి చేరువు కు అనుకోని 15 ఎకరాలు పైబడి చేపల చెరువు తవ్వకం జరుగుతున్నట్టు గ్రామస్తులు మండల అధికారులకు తెలియజేసినప్పటికీ పనులు నిలుపుదల చేయకము పోగా చావల చెరువు త్రవ్వకం దారులకు వత్తాసు పలుకుతున్నారని ఆ గ్రామం నుంచి ఆరోపణల బలంగా వినిపిస్తున్నాయి. ఈ త్రవ్వకాలు నిలిపివేయాలన్నా ఈ



అధికారులపై చర్యలు తీసుకోవాలన్న జిల్లా కలెక్టర్ జోక్యమే శరణ్యమంటూ ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంత వాపోతున్నారు.

# జగన్ సర్కార్ గుక్కెడు తాగునీరు కూడా అందించలేకపోయింది

- కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ...
- కారుమూరు కి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చిన విప్ నాయకర్
- లక్ష్మణేశ్వరం సభలో నేతల హెచ్చరిక



**ప్రభాతవార్త... నరసాపురం రూరల్ :**
నరసాపురం నియోజకవర్గంలోని నరసాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామంలో రూ. 2. 5 కోట్ల వ్యయంతో నిర్మించిన రూరల్ వాటర్ వర్క్స్ రాపిడ్ ఫిల్టర్ బెడ్స్ ను కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ మరియు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు శ్రీ బొమ్మిడి నాయకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బుధవారం మాట్లాడుతూ, ప్రజలకు నిత్యావసరమైన తాగునీరు





అందించడంలో గత వైసిపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ పథకాన్ని సక్రమంగా వినియోగించకపోవడం వల్లే రాష్ట్రంలోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగునీరు అందించలేకపోయామని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని వేగంగా అమలు చేసి, ప్రతి ఇంటికి తాగునీరు అందించే దిశగా చర్యలు చేపడుతున్నదన్నారు. ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ విజ్ఞప్తి మేరకు నియోజకవర్గంలోని ఆరోగ్య కేంద్రాల అభివృద్ధికి CSF నిధుల కింద రూ. 72 లక్షల మంజూరు జరిగిందని కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ,బిజెపి ఇంచార్జ్ మేకల సతీష్ ,జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ, పులపర్తి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కోటిపల్లి వెంకటేశ్వరరావు,



వాతాడి ఉమా, వలవల నాని, తిరుమణి వెంకటరాజు మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### కారుమూరు కి స్ట్రాంగ్ వార్నింగ్

తెలుగుదేశం నాయకులను కూటమి నాయకులను తంతాము నరుకుతాము ఈడుస్తామంటూ మాజీ మంత్రి కార్మూరు నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను నాయకర్ తప్పు పట్టారు. తీవ్ర పదజాలంతో ఆయన కూడా కారుమూరిని హెచ్చరించారు. ఇంతకాలం సహించే ము ఇక సహించేది లేదంటూ హెచ్చరించారు. అంబటి రాంబాబు తీరు మార్చుకోవాలన్నారు. మేము ఏమీ మాట్లాడడం లేదని మీరు రెచ్చిపోవడం సరికాదు అన్నారు. అతిగా ప్రవర్తిస్తే తాట తీయడం ఖాయం అన్నారు. ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడడం మంచిదని హితవు చెప్పారు. ఒక దశలో కారుమూరి పై తీవ్ర పదజాలంతో ధ్వజమెత్తారు.

# అగ్రహారంలో అక్రమ లేఅవుట్లపై

## ఉపసభాపతి రఘురామ ఆగ్రహం

- రియల్ వ్యాపారి దూసనపూడిపై ధ్వజం
- ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే తాటతీస్తామంటూ హెచ్చరిక
- ఆ భూములు కొంటే నష్టపోతారంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచన

**ఉండి, ఏప్రెల్ 9, ప్రభాతవార్త :**
ఉండి నియోజకవర్గ శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణంరాజు మండలంలోని ఎన్ ఆర్ పి అగ్రహారం గ్రామంలోని పలు అక్రమ లేఅవుట్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు అంశాలపై స్థానిక ప్రజలను ఆరా తీశారు. అగ్రహారం గ్రామంలోని రియల్ ఎస్టేట్ వ్యాపారి దూసనపూడి రాంబాబు ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి రోడ్లను ఏర్పాటు చేసి స్థలాలుగా అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని పలువురు రఘురామ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే 165 జాతీయ రహదారిపై గతంలో ప్రభుత్వ నిధులతో నిర్మించిన కల్వర్టును కూల్చివేసి రోడ్డును నిర్మించారని గ్రామానికి చెందిన పూసపాటి ఆంజనేయరాజు ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు, మెయిన్ విలేజ్ లో ప్రభుత్వ పోరంబోకు స్థలంలో ఉన్న కొబ్బరి చెట్లను సైతం నరికివేశారని ఆంజనేయరాజు దూసనపూడిపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆగ్రహించిన రఘురామకృష్ణంరాజు రియల్ ఎస్టేట్ వ్యాపారులపై ధ్వజమెత్తారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే తాటతీస్తామంటూ ఆయన హెచ్చరించారు. ఎవడబ్బ సొమ్మని ఆక్రమించుకుంటారంటూ రఘురామ నిలదీశారు. అగ్రహారంలో అక్రమ లేఅవుట్లు అన్నింటిని నిలిపివేయాలని ఆయన అధికారులకు సూచించారు. అలాగే ఈ స్థలాలు కొనుగోలు చేస్తే భవిష్యత్తులో నష్టపోతారంటూ పేర్కొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని రఘురామ అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లోగా ఈ అక్రమ లేఅవుట్లపై సర్వే ను పూర్తి చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ప్రజా



ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఎవరైనా పనిచేస్తే ఉపేక్షించేది లేదని రఘురామ హెచ్చరించారు. సొంతమనుసులైన పార్టీ వారైనా ఎంతటి వారైనా సరే ఊరుకునేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆగిరిపల్లి ప్రజా వేదిక సభకు స్వచ్ఛంధంగా హాజరై విజయవంతం చేయాలి

## మంత్రి కొలుసు పార్థసారథి.

**ఆగిరిపల్లి,ఏప్రిల్,09: ప్రభాతవార్త. :**
ఆగిరిపల్లిలో ఈనెల 11వ తేదీనపలు కార్యక్రమాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు పాల్గొంటారని ఈ సందర్భంగా నిర్వహించే ప్రజా వేదక సభకు ప్రజలు స్వచ్ఛంధంగా హాజరై విజయవంతం చేయాలని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పిలుపునిచ్చారు. బుధవారం ఆగిరిపల్లిలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్ తదితర అధికారులతో కలిసి రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీన ప్రముఖ సంఘ సంస్కర్త సామాజిక న్యాయంకోసం పోరాటం చేసిన గొప్ప యోధుడు, సాంఘీక అరాచకాలు ఎక్కువగా ప్రబ లిన రోజుల్లో కూడా ధైర్యంగా బడుగు, బలహీన, అణగారిన వర్గాలకోసం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి ని అగిరిపల్లిలో రాష్ట్రస్థాయి కార్యక్రమంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పూలే ఆశించిన ఆశయాలు కోసం, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, బలహీన వర్గాల కుటుంబాల కోసం మంచి భవిష్యత్ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ఆహర్నిశలు శ్రమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో పర్యటించనున్నట్లు మంత్రి పార్థసారథి చెప్పారు. ఆరోజు ప్రత్యేకంగా చేతివృత్తుల వారు, నాయి బ్రాహ్మణులు కానీ, గొర్రెల కాపరులు గానీ, రజకులు గానీ, తదితర కుల వృత్తులమీద ఆధారపడి జీవిస్తున్న వారి పని స్థలాలకు వెళ్లి కుటుంబాలను పరామర్శించి వారి వృత్తుల్లో ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొని ఏ విధమైన ఆలోచన చేస్తే మేలుజరుగుతుందో తెలుసుకుని వారితో చర్చించేందుకు కొంత సమయాన్ని ముఖ్యమంత్రి కేటాయించునున్నారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమం వద్ద ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను తెలియపరచడం జరుగుతుందన్నారు. ఆ సభకు ప్రజలంతా స్వచ్ఛంధంగా హాజరై విజయవంతం చేయాలని ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్ధ సారధి విజ్ఞప్తి చేశారు. ఆదే విధంగా నూజివీడు నియోజకవర్గంలో పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. రిజర్వాయర్లను తలపించే పెద్ద చెరువులు ఈ ప్రాంతంలో ఉన్నాయని వాటికి లిఫ్ట్ సౌకర్యం కల్పిస్తే సుమారు 25 ఎకరాలకు సాగునీటి సమస్య లేకుండా సాగుచేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. గత 5 సంవత్సరాల్లో గత ప్రభుత్వం ఎన్ఎస్ పి కాల్వను నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రాంత రైతులకున్న హక్కులను కూడా పరిగణలోకి తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఈ విషయంపై తెలంగాణ నీటిపారుదల శాఖా మంత్రితో మాట్లాడి నీరురావడానికి కృషి చేశామన్నారు. అయితే ఎన్ ఎస్ పి కాలువ ను అభివృద్ధి పరిచేందుకు, మైనర్ ఇరిగేషన్ రిహాబిలిటేషన్



ప్లాన్ ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం మూలంగా రహదారి వ్యవస్థ చిన్నాభిన్నం అయిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని నూజివీడు చుట్టుప్రక్కల రింగురోడ్డు ఏర్పాటుకు ముఖ్యమంత్రిని కోరనున్నట్లు ఆయన చెప్పారు. ఆగిరిపల్లిలోని వ్యాగ్రలక్ష్మీ నరసింహస్వామి ఆలయ అభివృద్ధి విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లతామన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ రాహిత్యం మూలంగా రాష్ట్రం అప్పులపాలైయిందని, దీనిని గాడిన పెట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ప్రజా వేదిక సభ అనంతరం 5వేల మంది కార్యకర్తలతో ముఖ్యమంత్రి సమావేశమై తగు మార్గనిర్దేశం చేస్తారని మంత్రి కొలుసు పార్ధ సారధి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

# వడ్లమాను గ్రామంలో 11వ తేదీన

## సీఎం పర్యటన.. బహిరంగ సభ

**ఏలూరు ప్రభాతవార్త :**
ఏలూరు జిల్లాలో ఈ నెల 11 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె.పి .ఎస్. కిషోర్, జేసీ పి . ధాత్రిరెడ్డి, సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, వివిధ శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఈనెల 11వ తేదీన నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లిలో రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అధికారులకు కేటాయించిన విధులను ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. హెలీప్యాడ్ ఏర్పాట్లను రహదారులు, భవనాల శాఖ అధికారులు గురువారం ఉదయం నాటికి పూర్తి చేయాలన్నారు. ముఖ్యమంత్రి శుక్రవారం ఉదయం హెలికాప్టర్ లో అగిరిపల్లి మండలం వడ్లమాను గ్రామం విచ్చేస్తారని, అనంతరం వివిధ కులవృత్తులు సంబందించిన కుటుంబాలను వారి పని ప్రదేశంలో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. అనంతరం ప్రజావేదిక కు చేరుకొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొంటారని, అనంతరం హెలికాప్టర్ లో వడ్లమాను నుండి విజయవాడ బయలుదేరి వెళ్తారన్నారు. వేసవి ఎండ తీవ్రత దృష్ట్యా ముఖ్యమంత్రివర్యులు కార్యక్రమానికి విచ్చేసే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం



కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. త్రాగునీటి ఎక్కడ సమస్య రాకుండా చూడాలని, ఓ.ఆర్. ఎస్., ప్యాకెట్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రజావేదిక వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలన్నారు. వాహనాల పార్కింగ్ కొరకు ప్రత్యేక ప్రదేశం గుర్తించి, అగిరిపల్లి గ్రామంలో ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇంటలిజెన్స్ అదనపు ఎస్పీ కృష్ణారావు, ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, వివిధ శాఖలకు చెంది జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## కారుమూరిపై కేసు నమోదు చేయాలి

**తణుకు, ఏప్రిల్ 9(ప్రభాత వార్త):**
మాజీమంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావుపై చర్యలు తీసుకోవాలనీ తనవల్ల తమకు ప్రాణహాని పొంచి ఉందని తణుకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం తణుకులోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల ఏలూరులో జరిగిన వైసిపి ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి కారుమూరి మాట్లాడుతూ తాము మళ్లీ అధికారంలోకి వస్తే టిడిపి నాయకులను నరికేస్తామని, ఇంట్లోంచి బయటకు లాగి మరీ కొడతామంటూ చేసిన వ్యాఖ్యలపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. తణుకు మార్కెట్ కమిటీ చైర్మన్ కొండేటి శివ మాట్లాడుతూ నిజాయితీ కలిగిన కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడమే తాము చేసిన తప్పా అని ప్రశ్నించారు. నోరు అదుపులో లేకుండా కారుమూరి చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఖండించారు. మాజీ మంత్రిగా కారుమూరి చేసిన దోపిడీ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని అన్నారు. వారానికి ఒకసారి నియోజవర్గానికి వచ్చి ఏదో ఒక బురద జల్లి వెళ్లిపోతారని ఎద్దేవా చేశారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాజారెడ్డి రాజ్యాంగం అమలు చేసిన సంగతి మరిచిపోయారా అని ప్రశ్నించారు. గత ఐదేళ్ల వైసిపి హయాంలో ఎంతమందిని హత్య చేయించారో ఎంతమంది పై దాడి చేయించారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని అన్నారు. కారుమూరి చేసిన వ్యాఖ్యలపై తక్షణమే పోలీసులు స్పందించి హత్యాచారయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇరగవరం జడ్పిటిసి మాజీ సభ్యులు చుక్కా సాయిబాబా మాట్లాడుతూ జత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలకు స్వేచ్ఛలేని రోజులు ఉన్నాయని ఈ పరిస్థితుల్లో తాజాగా మాజీ మంత్రి కారిమూరి




చేసిన వ్యాఖ్యలు రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. అభద్రతాభావంతో, ఓడిపోయామనే బాధతో కారుమూరి కారు కూతలు కూస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడిచే విధంగా కారుమూరి చేసిన వ్యాఖ్యలు ఉన్నాయని అన్నారు. తక్షణమే ఆయన చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి అబ్బదాసరి లాజర్ మాట్లాడుతూ గత వైసిపి పాలన హయాంలో దళితులను లక్ష్యంగా చేసుకునే దాడులకు పాల్పడ్డారని ఆరోపించారు. అధికారంలోకి వస్తే నరికేస్తామంటూ, ఇంట్లోంచి బయటికి లాగి దాడి చేస్తామంటూ మాజీ మంత్రి కారుమూరి చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజలకు భయాందోళనలు కలిగిస్తున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అల్లీ సత్యనారాయణ మాట్లాడుతూ రాజకీయ నాయకుడిగా కాకుండా కేవలం రౌడీయిజంతో కారుమూరి మాట్లాడిన తీరు దారుణంగా ఉందన్నారు. ప్రజలు హర్షించే విధంగా మాట్లాడాలి తప్ప నరికేస్తామంటూ హెచ్చరికలు జారీ చేయడం సబబు కాదని పేర్కొన్నారు. అనంతరం తణుకు పట్టణంతోపాటు తణుకు రూరల్, ఇరగవరం, అత్తిలి పోలీస్ స్టేషన్లలో మాజీ మంత్రి కారుమూరి పై నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాలకు చెందిన కూటమి నాయకులు పాల్గొన్నారు

## పేదల ఇళ్ళు త్వరిత గతిన పూర్తిచేయాలి

### కలెక్టర్ చదలవాడనాగరాణి


**భీమవరం ఏప్రిల్ 9 ప్రభాతవార్త :**
బలహీన వర్గాల ఇళ్ళ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణ శాఖ ఇఇలు, డిఇలు, ఎఇలు, తహసిల్దార్ లు, ఎంపీడీవోలతో బలహీనవర్గాల గృహ నిర్మాణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సొంత ఇల్లు కట్టుకోవాలనేది జీవితకాలం కల అని, వారి కలను మీ ద్వారా నెరవేర్చేందుకు కృషి చేయడం ఎంతో అదృష్టంగా భావించాలన్నారు. ప్రభుత్వం ఎంతో ఆర్థిక భారంతో ఉన్న మధ్యతరగతి కుటుంబాల కలలను నెరవేర్చడానికి అదనపు సహాయాన్ని అందిస్తున్నదని ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలు సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ఎస్సీ, బిసి వర్గాలకు రూ. 50 వేలు, ఎస్టి వర్గాలకు రూ. 75 వేలు



అదనపు సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందని దీనిని సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. కొన్ని మండలాల్లో గృహ నిర్మాణాల పురోగతి చాలా తక్కువగా ఉందని అసహనాన్ని వ్యక్తం చేశారు. మన జిల్లాలో ఆర్థికంగా కొంత ఖర్చు పెట్టుకోగలిగిన పరిస్థితి ఉన్న గృహ నిర్మాణాలలో వేగం ఎందుకు లేదని ప్రశ్నించారు. మన జిల్లా గృహ నిర్మాణాల ప్రగతిలో రాష్ట్రంలోనే క్రింద నుండి 12వ స్థానంలో ఉందని ఇది సరైనది కాదని హెచ్చరించారు. రానున్న పది రోజుల్లో రాష్ట్రంలో కనీసం 10వ స్థానంలో ఉండేలా కృషి చేయాలని ఆదేశించారు. తహసిల్దారులు, ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి స్టేజ్ కన్వర్షన్ కు కృషి చేయాలన్నారు. జూమ్ కాన్ఫరెన్స్లో కలెక్టరేట్ నుండి జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య పాల్గొన్నారు.

## మొగల్తూరులో ఫిషర్ మెన్ కో- ఆపరేటివ్ ఎన్నికలు ఏకగ్రీవం

**మొగల్తూరు ఏప్రిల్ 9(ప్రభాతవార్త):** జిల్లా కలెక్టర్ శ్రీమతి చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు బుధవారం మొగల్తూరు ఫిషర్ మెన్ కో ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు నర్సాపురం మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్ ఎల్ ఎన్ రాజుఎన్నికల అధికారిగా ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించారు అనంతరం పాలకవర్గ సభ్యులను ఎన్నిక చేయడం జరిగింది. పాలకవర్గ సభ్యులుగా సొసైటీ అధ్యక్షులు మోకా ఏడుకొండలు కార్యదర్శి కొల్లాటి ముత్యాలరాజు డైరెక్టర్లు మోకా రాంబాబు వాటాల సోమరాజు వాటాల బుల్లయ్య బర్రె పెద్దిరాజు కర్రి భాస్కర్ రావు మల్లాడి వెంకటేశ్వరరావు సభ్యులుగా నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషర్ మాన్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మైల వసంతరావు వాతాడి కనకరాజు కొప్పాడి నాగరాజు జనసేన మండలాధ్యక్షుడు కొల్లాటి గోపికృష్ణ వాటాల దుర్గరాజు తిరుమని బండి య వాటాల కృష్ణమూర్తి బర్రె ఏడుకొండలు బస్వాని ఏడుకొండలు పొన్నాడ సత్యనారాయణ బర్రె బాబ్జి పొన్నమండ మధు మోకా శివ తదితర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## ప్లాస్టిక్ ను నిషేధించి గుడ్డ లేదా నారసంచులు వాడాలి

భీమవరం ఏప్రిల్ 9 (ప్రభాతవార్త): ప్లాస్టిక్ బ్యాగ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను నిషేధించాలని, గుడ్డ లేదా నారసంచులు వాడాలని పశు ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ డా జవహర్ హుస్సేన్ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో భీమవరం పశు ఆసుపత్రి వద్ద ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన, 50 గుడ్డ సంచులను పంపిణీ చేశారు. జవహర్ హుస్సేన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను వాడకం వల్ల కేన్సర్ భారిన పడే అవకాశముందని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమి, నీరు, గాలి, కాలుష్యం అవుతున్నాయన్నారు. ఎడి డా సత్యనారాయణ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడే వారితో పాటుగా వాటిని విక్రయించిన ప్రభుత్వం జరిమానాలు విధిస్తున్నాయని అన్నారు. నిషేధ కమిటీ సభ్యులు చెరుకువాడ రంగసాయి



మాట్లాడుతూ ప్లాస్టిక్ నినాదంతో ప్లాస్టిక్ వినియోగం తగ్గించేందుకు ప్రజలను చైతన్యం చేస్తున్నామని అన్నారు. అనంతరం ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, శిరీష, బేబీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ కే ఆర్ లో మజ్జిగ చలివేంద్రం!

భీమవరం ఏప్రిల్ 9 (ప్రభాతవార్త :భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థుల ( అలుమిని) అసోసియేషన్ ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో వేసవి దృష్ట్యా మజ్జిగ చలివేంద్ర కేంద్రం ఏర్పాటు చేశారు. కళాశాల ఉపాధ్యక్షులు ఎస్వీ రంగరాజు బుధవారం ఉదయం మజ్జిగ చలివేంద్ర కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థుల సంఘానికి చెందిన ప్రొఫెసర్ వీకే విశ్వనాథరాజు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారంతో దీనిని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్



ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు, పూర్వ విద్యార్థుల సంఘానికి చెందిన ఎం. అనిల్ వివిధ విభాగాల హెడ్స్ పాల్గొన్నారు.

## ముత్యాలపల్లి గ్రామంలో అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

**మొగల్తూరు ఏప్రిల్ 9 (ప్రభాతవార్త):** ముత్యాలపల్లి పంచాయతీ పరిధి గెద్దా వంపు గ్రామంలో ఒక మహిళ అనుమానాస్పద స్థితిలో మంగళవారం సాయంత్రం మృతి చెందింది ఈ సంఘటన స్థలానికి చేరుకున్న మొగల్తూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నర్సాపురం మండలం ఎల్బి చర్ల గ్రామానికి చెందిన తిరుమల శెట్టి వీర్రాజు వారి కుమార్తెను హేమలతను గెద్దవంపు గ్రామానికి చెందిన బంధన రమేష్ కు ఇచ్చి ఐదు సంవత్సరాల క్రితం వివాహం చేశారు వారికి ఒక పాప కూడా కలదు రమేష్ జీవనోపాధి నిమిత్తం రెండు సంవత్సరాలు క్రితం గల్ఫ్ దేశానికి వెళ్లి పది రోజుల క్రితం ఇంటికి తిరిగి వచ్చాడు మంగళవారం సాయంత్రం హేమలత (26) ఇంటిలో ఉరి వేసుకుని మృతి చెందింది ఆమె ఆత్మహత్యకు భర్త కుటుంబ సభ్యులు కారణమని



హేమలత తండ్రి తిరుమల శెట్టి వీర్రాజు మొగల్తూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు ఎస్సై జి వాసు కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వరిగేడు లో పౌష్టికాహార పక్షోత్సవం.



అత్తిలి - ఏప్రిల్ 9 (ప్రభాత వార్త ): అత్తిలి మండలం వరిగేడు లో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. పిల్లలో ఊబకాయం , రక్తహీనత అంశాలపై అవగాహన కల్పించారు. పిల్లల బరువు, ఎత్తు , ఆరోగ్యపరీక్షలు పోషకాహారంపై వివరించారు. ఐసిడిఎస్ పర్యవేక్షకులు ఎం. శ్రీదేవి అంగన్వాడీ కార్యకర్తలు మీనాకుమారి, బేబీ , శ్రీదేవి ,మహిళా పోలీస్ సత్యశ్రీ పాల్గొన్నారు.

## పవన్ తనయుడు కోలుకోవాలంటూ అర్చనలు.



అత్తిలి - ఏప్రిల్ 9 ( ప్రభాత వార్త ):జనసేన పార్టీ అధినేత, ఆంధ్ర రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ విచ్ సింగపూర్ పాఠశాలలో అగ్నిప్రమాదానికి గురవటం పట్ల జనసేన నాయకులు ఆందోళనకు గురయ్యారు. ఆ చిన్నారి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో సంతోషంగా ఉండాలని కోరుకుంటూ అత్తిలి ఆంజనేయ స్వామి ఆలయంలో మార్కో శంకర్ పవనో విచ్ పేరు మీద అర్చన చేయించారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అన్నెం విశ్వప్రభు అత్తిలి మండల జనసైనికులు బడేటి త్రినాథ్, జవ్వాది రాంప్రసాద్ ,గుండుమొగుల శ్రీరామ్, వెంకట మణికంఠ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒంటి మెట్టకు ప్రత్యేక బస్సు.


అత్తిలి - ఏప్రిల్ - 9 ( ప్రభాత వార్త ):కడప జిల్లా ఒంటి మిట్ట శ్రీ కోదండ స్వామి వారి ఆలయం లో శ్రీరామ నవమి బ్రహ్మోత్సవాలలో భాగంగా 11 న జరుగుచున్న సీతారామస్వామి కల్యాణ మహోత్సవం కనులరా చూడాలనుకునే భక్తుల సౌకర్యార్థం తణుకు డిపో నుండి 10 వ తేది గురువారం సాయంత్రం 5 గంటలకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని డిపో మేనేజర్ సప్పా గిరిదర్ కుమార్ తెలిపారు..టికెట్ ధర పెద్దల కు 1030, పిల్లలకు 570 మాత్రమే అని,రిజర్వేషన్ సౌకర్యం కూడా కల్పించామని తెలిపారు. ఈ అవకాశం ను తణుకు పట్టణ పరిసర ప్రాంత రామ భక్తులు వినియోగించు కోవాలని డిపో మేనేజర్ గిరిదర్ కుమార్ తెలిపారు.

## వరకట్నం వేధింపులు కేసులో ముద్దాయి అరెస్ట్

ముదినేపల్లి. ఏప్రిల్ 9( ప్రభాతవార్త). మండలంలోని వాడాలి గ్రామంలో ఈనెల 7వ తారీకు భర్త వేధింపుల తాళలేక ఆత్మహత్య చేసుకున్న తనుశ్రీ కేసులో ముద్దాయి అయినా తన భర్త బెజవాడ అనిల్ కుమార్ అతని తండ్రిని బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. తనుశ్రీ అనిల్ కుమార్ కు 2024లో ప్రేమ వివాహం జరిగింది. అదే గ్రామంలో అద్దె ఇంట్లో ఉండగా ఇటీవల కాలంలో తన భార్యని పుట్టింటికి వెళ్లి 20 వేలు రూపాయలు తీసుకురమ్మని అదేవిధంగా గతంలో తనపై తనుశ్రీ పుట్టింటి వారు పెట్టిన కేసులను రాజి పడమంటూ తరచు వేధిస్తుండగా అంతట తనుశ్రీ సదరు విషయం పుట్టింటి వారికి తెలిపి మనస్థాపన గురై తన గదిలో ఫ్యాన్ కి ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. తన తండ్రి బత్తిన తిరుపతయ్య ఫిర్యాదు ఎస్సై వీరభద్ర రావు కేసు నమోదు చేసి తదుపరి విచారణ ఎస్సీ శ్రవణ్ కుమార్ దర్యాప్తు చేసి బుధవారం అనిల్ కుమార్ మరియు అతని తండ్రి మల్లేశ్వరరావు ముదినేపల్లి లో సహమత స్కూల్ వద్ద అరెస్టు చేసి కైకలూరు న్యాయమూర్తి సమక్షంలో హాజరు పరచగా ముద్దాయిలకు రిమాండ్ విధించి నెల్లూరు జైలుకు తరలించారు.

# కళ్యాణం ! కాదు ! కమనీయం

వేలేరుపాడు, ఏప్రిల్ 9, ప్రభాత వార్త : ఐక్యరాజ్య సమితి లెక్కల ప్రకారం ప్రపంచంలో 36% అమ్మాయిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహం జరిగిపోతుందని తేలింది. వేలేరుపాడు మండలంలో వేసవికాలంలోనే ఎక్కువగా పెళ్లిళ్లు జరుగుతూ ఉంటాయి. 18 సంవత్సరాలు నిండనటువంటి ఆడపిల్లలకు గుట్టు చప్పుడు కాకుండా వివాహాలు జరిపిస్తూ ఉంటారు. అధికారులకు భయపడి దేవాలయాల్లోను మరియు బంధువుల ఇళ్లల్లోను ఎక్కువగా వివాహాలు జరుగుతూ ఉంటాయని అందరికీ తెలిసిన విషయమే కానీ 18 సంవత్సరాలు నిండని మైనర్లకు వివాహాలు చేయడం వలన ఆ మైనర్ గర్భిణీ సమయంలో చనిపోవడం, డెలివరీ సమయంలో చనిపోవడం, లేదా పుట్టిన బిడ్డ అంగవైకల్యంగా పుట్టడం లేదా పసికందు చనిపోవడం వంటివి జరుగటం మనం గమనిస్తూనే ఉంటాం. మైనర్లకు వివాహాలు చేయడం వలన వారి భవిష్యత్తు అంధకారంలో మునిగిపోతుంది. 2006 బాల్య వివాహాల నిరోధక చట్టం ప్రకారం అట్టి పెళ్లి చేసుకున్నటువంటి అబ్బాయికి మరియు ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, పురోహితులకు నాన్ బేలబుల్ వారెంట్ తో పాటు రెండు సంవత్సరాల శిక్ష, లక్ష రూపాయల జరిమానా విధిస్తుంది కోర్టు అని తెలిసిన సంబంధిత అధికారులు ఎటువంటి అవగాహన కార్యక్రమాలు చేయకపోవడం విడ్డూరం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బాల్య వివాహాలను నివారించకపోతే మైనర్ల జీవితాలతో చెలగాడం ఆడినట్టే!. బాల్య వివాహాలను నిరోధిస్తూ ముక్కు పచ్చలారని ఆడపిల్లల జీవితాలల్లో వెలుగులు నింపాలని కళ్యాణం కమనీయం కావాలి తప్ప కళ్యాణం కమనీయం కాకుండా పోకూడదని అవగాహన కలిగిన ప్రజలు కోరుచున్నారు.



## పవన్ తనయుని కోసం అంజనా పుత్రునికి అభిషేకాలు
## ఆలయాల్లో నాయకర్ పూజలు

ప్రభాతవార్త నర్సాపురం : సింగపూర్ టొమాటో స్కూల్ లో జరిగిన అగ్నీ ప్రమాదంలో గాయపడ్డ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు కొణిదల మార్క్ శంకర్ బాబు వారితో పాటు మిగిలిన 18 మంది చిన్నారులు త్వరగా కోలుకోవాలని ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు నాయకర్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ పూజారి చిఎం మార్క్ శంకర్ పేరు మీద ప్రత్యేకంగా అభిషేకాలు అర్చనలు చేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయకర్ మాట్లాడుతూ ఎప్పుడూ దేశం బాగుండాలని, సమాజం బాగుండాలని పదిమంది మంచి కోరే పవన్ కళ్యాణ్ గారి ఇంట ఇలా జరగటం బాధాకరమన్నారు.. కష్టాల్లో ఉన్నవారిని సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్న వారిని ఆదుకోవడంలో ఎప్పుడూ ముందుండే మెగా ఫ్యామిలీ లో ఇలాంటి ప్రమాదం జరగడం పట్ల రాష్ట్ర ప్రజలంతా ఎంతో ఆవేదన ఆందోళన చెందుతున్నారు.. మన రాష్ట్ర డిప్యూటీ సీఎం కు ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవదేవుడు భగవంతుడు ఎప్పుడూ అండగా ఉంటాడని వారికి అంతా మంచే జరుగుతుందని ఆయన ఆకాంక్షించారు..



గతంలో భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేని సమయంలో వారికి అన్నం పెట్టి పవన్ కళ్యాణ్ ఆదుకొని వారికి అండగా నిలబడ్డారని, ఆ మంచితనమే ఇప్పుడు ఆయన బిడ్డను సింగపూర్ అగ్ని ప్రమాదంలో భవన నిర్మాణ కార్మికులు కాపాడడానికి కారణమైందని ఆయన గుర్తు చేశారు.. ప్రమాదంలో గాయపడ్డ చిఎం మార్క్ శంకర్ కు ఆ ఆంజనేయస్వామి స్వామి వారి కృపతో పాటు రాష్ట్ర ప్రజల ఆశీస్సులతో త్వరలోనే పూర్తి ఆరోగ్యంగా మన ముందుకు తిరిగి రావాలని ఆయన అభిలాషించారు.. ఈ కార్యక్రమంలో నాయకులు బొమ్మిడి సునీల్, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, కోపల్లి శ్రీనివాస్, చెన్నం శెట్టి నాగు, పిల్లా శ్రీహరి, పోలిశెట్టి సాంబా, గుగ్గిలపు శివరామకృష్ణ, అడ్డాల బాబీ, యాతం మహేష్ పొన్నమండ యుగంధర్ మరియు నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## ఒలంపియాడ్ లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ



జంగారెడ్డిగూడెం ప్రభాతవార్త: స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు గత వారంలో విడుదలైన ఐ.ఎన్.టి.ఎస్.ఓ ఒలంపియాడ్ లెవెల్- 2 పోటీ పరీక్షల్లో తమ ప్రతిభను చాటుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ డి శ్రీనివాస్ తెలిపారు.

ఐ.ఎన్.టి.ఎస్.ఓ ప్రకటించిన లెవెల్-2 ఫలితాలలో 9 వ తరగతి విద్యార్థిని వి.లాస్యప్రియ గ్రాండ్ ప్రైజ్ విన్నర్ గా నిలిచి లెనోవా లాప్టాప్ గెలుపొందింది. ఇంకొంత మంది విద్యార్థులు లెనోవా టాబ్స్-1, పెబల్ స్మార్ట్ వాచెస్-4, నాయిస్ స్మార్ట్ వాచ్-2, రెడ్ బోల్డ్ బుక్ ప్యాక్-2, గిఫ్ట్ బాక్స్, బంగారు పతకాలు, ప్రశంస పత్రాలు గెలుపొందారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగానికి అనుగుణంగా నాణ్యతతో కూడిన విద్యా బోధన విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, డీన్ రామ్మోహన్, ప్రైమరీ ఇంచార్జ్ రజనీ రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కైకలూరులో టిడిపి మండల పార్టీ సమావేశం

కైకలూరు ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం కైకలూరు సీతారామ ఫంక్షన్ హాల్ నందు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన మండల స్థాయి నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా పార్టీ నాయకులు కార్యకర్తల సమస్యలను వీరమల్లు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారి సమస్యల పట్ల కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని గ్రామస్థాయి నుండి ప్రజలకు వివరించాలని, నామినేటెడ్ పదవుల విషయంలో 70 శాతం పార్టీకే దక్కుతాయని నరసింహారావు దీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరిగే కార్పొరేషన్



రుణాలు గురించి గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలతో చర్చించారు. ఈ కార్యక్రమానికి కోకన్వీనర్ కమిలి విఠల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు పెనుమత్స త్రినాథ్ రాజు, ఆర్యవైశ్య డైరెక్టర్ పైడిమర్రి మాల్యాద్రి , కో కన్వీనర్ బొమ్మన బోయిన విజయలక్ష్మి, పోలవరపు లక్ష్మి రాణి, టౌన్ అధ్యక్షులు జాని,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ ప్రభుత్వం

జంగారెడ్డిగూడెం,ప్రభాత వార్త: అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గినప్పటికీ దేశంలో బిజెపి ప్రభుత్వం పేద మధ్య తరగతి సామాన్య ప్రజలపై భారం మోపడానికి వంట గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమని సిపిఐ జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శి జంపన వెంకటరమణ రాజు అన్నారు. ప్రజల జీవన స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సౌభాగ్య దియేటర్ సెంటర్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యులు అయితా సురేష్, కుంచె వసంతరావు, గొలిమే బాలయేసు, లోట్టి వెంకటేశ్వర రావు,జగన్నాథ హనుమంతు,




తదితరులు పాల్గొన్నారు.

## తణుకులో భాష్యం బ్లూమ్స్ స్కూలు ప్రారంభం

తణుకు, ఏప్రిల్ 9(ప్రభాత వార్త): విద్యతోపాటు విద్యార్థులకు నూతన శిక్షణ పద్ధతులు క్రియ శీలత సృజనాత్మకతను ప్రోత్సహించే దిశగా కృషి చేస్తున్నట్లు భాష్యం విద్యాసంస్థల వైస్ చైర్మన్ భాష్యం హనుమంతరావు పేర్కొన్నారు తణుకు పట్టణంలో భాష్యం బ్లూమ్స్ ది గ్లోబల్ స్కూల్ (సి.బి.ఎస్.ఈ) 21వ బ్రాంచ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో హనుమంతురావు మాట్లాడుతూ విద్యార్థులకు నూతన విద్యా విధానాన్ని అందించడంతోపాటు సాంకేతికత, ఆధునిక పద్ధతులలో విద్యను బోధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల అభివృద్ధి, వారి భవిష్యత్తు అవకాశాలను మరింత మెరుగుపరచడానికి తమ విద్యాసంస్థలు కట్టుబడి ఉన్నాయని చెప్పారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ ఎ.శ్రీమన్నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మరో ముఖ్య అతిథిగా భాష్యం మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్,



ప్రముఖ వైద్యులు డాక్టర్ కె.వంశీ, డాక్టర్ ఎం.వి.వి.ప్రకాష్, భాష్యం బ్లూమ్స్ స్కూల్ ప్రిన్సిపాల్స్ ఎన్.వి.కె.విశాలాక్షి, జి.వి.పాండురంగారావు, పి.ఎల్.బి.శేషారత్నం, తణుకు పట్టణానికి చెందిన విద్యావేత్తలు, అధికారులు, ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు.

## ప్రజా వేదికలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: గ్రామాల్లో పట్టణాల్లో ప్రజా సమస్యలు పరిష్కారం చేయడం కోసం మండలంలోని వివిధ శాఖల అధికారుల సమన్వయంతో, రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీల వినతి పత్రాలను సమర్పించారు. సమస్యలను ఆయా శాఖల అధికారులు త్వరగా



పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ మండల స్థాయి అధికారులు, టీడీపీ జనసేన బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు,

## రాష్ట్రంలో అభివృద్ధే ధ్యేయంగా ఎన్డీఏ కూటమి పాలన సాగుతోంది



**భీమవరం ఏప్రిల్ 9 ప్రభాతవార్త :** రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోంది అని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. భీమవరం మున్సిపాలిటీలోని 4,5,33 వార్డుల పరిధిలో ఆరు కోట్ల 30 లక్షల రూపాయలతో నిధులతో కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి బుధవారం సాయంత్రం కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ,పిఎసి చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నరసయ్య అగ్రహారం లో ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ గత కొంతకాలంగా అభివృద్ధిలో భీమవరం త్రీ టౌన్ చాలా వెనకబడిందని, నిర్లక్ష్యానికి గురయ్యింది అన్నారు. భీమవరం త్రీ టౌన్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టమని, మూడు కోట్ల 20 లక్షల రూపాయలతో బస్ డిపో నుండి కుమ్ముదవల్లి రోడ్డు వరకు సిసి రోడ్ నిర్మాణం చేయటంతో పాటు సెంటర్ లైటింగ్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎటువంటి నిధుల కొరత లేకుండా అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని, భీమవరం ప్రజల తాగునీటి సమస్య త్వరలోనే పూర్తి పరిష్కారం అవుతుందన్నారు. ఎమ్మెల్యే అంజిబాబుతో కలిసి సమన్వయంతో అన్ని విధాల భీమవరం లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సహకారంతోనే రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు పరుగులు పెడుతున్నాయని,ఎన్డీఏ కూటమి నాయకులందరూ సమన్వయంతో ముందుకు సాగుతున్నామని అన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామి వారి ద్వాదశ 12వ వార్షికోత్సవాలు ప్రారంభం

జంగారెడ్డిగూడెం,ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం గ్రామంలో అయ్యప్ప స్వామి వారి దేవస్థానంలో ద్వాదశ 12వ వార్షికోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పూజా కార్యక్రమంలో వీరంకి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో గణపతి పూజ, పుణ్యాహవచనము, గోపూజ,అఖండ దీపారాధన , నవగ్రహ వాస్తు యోగిని ప్రధాన మండపారాధన, కలశ స్థాపన ,అగ్ని ప్రతిష్టాపన ,లక్ష్మీ గణపతి నవగ్రహ హోమం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ పూజా కార్యక్రమంలో కమిటీ సభ్యులు శాశ్వత కమిటీ చైర్మన్ కేసరి రామిరెడ్డి, డెవలప్మెంట్ చైర్మన్ చామర్తి శ్రీరాములు, ప్రెసిడెంట్ చిన్ని వాసు స్వామి సెక్రెటరీ గంగు జగన్మోహన్ రెడ్డి, కోశాధికారి కోన పార్వతి, తమ్మన వెంకటేశ్వరరావు నెక్కలపూడి



సూర్యచంద్రరావు, గుంట్ల వెంకటేశ్వరరావు, కొల్లిపర కృష్ణారావు ,రొక్కం కృష్ణారావు, పోలు మాల్యాద్రి రెడ్డి, బాకి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తల సమావేశం



**వేలేరుపాడు,ఏప్రిల్ 9,ప్రభాత వార్త :** పోలవరం నియోజకవర్గ క్రియాశీల కార్యకర్తల సమావేశం బుధవారం కొయ్యలగూడెం లోని వాసవి పంక్షన్ హాలు నందు జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఆవిర్భావ వారోత్సవాలు లో భాగంగా పార్టీ నిర్ణయించిన కార్యక్రమాలు చెయ్యాలి అని, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొల్లిన. నిర్మలా కిషోర్ తెలిపారు. రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు శుభద్రాదేవి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోరగం. వెంకటలక్ష్మి, రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి మోదేపల్లి నాగు. శ్రీనివాస్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కట్టా. సత్యన్నారాయణ కార్యదర్శులు జట్ల.రాంబాబు,చాత్రాతి ప్రసాద్ జిల్లా గిరిజన మోర్చా కాంచనమాల నియోజకవర్గం కన్వీనర్ కొండేపాటి. రామకృష్ణ పాల్గొన్నారు. అనంతరం నూతన నియామకం చేసిన నియోజకవర్గం మండలాల అధ్యక్షులు,కొయ్యలగూడెం మండల అధ్యక్షులు వాసు, వెలేరుపాడు మండల అధ్యక్షులు ఓలేటి. నాగదుర్గ అనిల్ ( బాలకృష్ణ ),జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల.రాంబాబు, టీ. నరసాపురం మండల అధ్యక్షులు దామిశెట్టి. విశ్వనాథ్ సాయి, పోలవరం మండల అధ్యక్షులు కరిబండి. శ్రీనివాస్ కు శాలువలతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు.

# వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రభాతవార్త నర్సాపురం : నరసాపురం మున్సిపల్ కమీషనర్ ఎం అంజయ్య పలు వార్డుల లో పర్యటించారు.వార్డు పర్యటనలో భాగంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ళ నుండి చెత్త సేకరణ బాగానే జరుగుతుందని, కానీ తడి, పొడి చెత్త వేరు చేసే ప్రక్రియ మందకొడిగా జరుగుతోందన్నారు. వినియోగించిన కొబ్బరి బొండాలు, మొక్కజొన్న వంటి వ్యర్థ పదార్థాలు రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రానున్న వేసవి దృష్ట్యా ఎక్కడ త్రాగునీటికి కొరత లేకుండా ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులను పూర్తిగా నింపుకోవాలన్నారు. ఎక్కడైనా ప్రజలకు త్రాగునీటి సరఫరాకు ఏమైనా ఇబ్బందులు వస్తే ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు.



ఈకార్యక్రమంలో డి ఈ ప్రవీణ్ చంద్ర .ఏ ఈ .దుర్గా కిషోర్ సానిటరి ఇన్స్పెక్టర్ వేంద్ర ప్రసాద్ పాత్రుడు సానిటరి మేస్త్రి కిషోర్.నరేష్. సచివాలయ సిబంది పాల్గొన్నారు

## అభివృద్దే ద్వేయంగా కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యే రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త: స్థానిక 25వ వార్డులో 69,44 లక్షలతో 650 మీటర్లు పొడవు,5 మీటర్లు వెడల్పుతో రోడ్డుకు చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ కుమార్,చైర్ పర్సన్ బత్తిన లక్ష్మి శంకుస్థాపన చేసారు.



## పౌష్టికాహార పక్షోత్సవాలు వేడుకలు నిర్వహణ

మొగల్తూరు ఏప్రిల్ 9 (ప్రభాతవార్త) సిడిపి ఓ. ఐసిడిఎస్ కార్యాలయంలో బుధవారం సిడిపిఓ శ్రీమతి బి ఊర్మిళ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక మహిళ గర్భం దాల్చిన నాటి నుండి వెయ్యి రోజులు తీసుకోవలసిన సమరక్షణపై తమ పరిధిలోని ప్రతి ఒక్కరికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అంగన్వాడీ సిబ్బందికి వైద్య సిబ్బందికి సంరక్షణ కార్యదర్శి తెలియజేశారు ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ మేరీ సత్యనారాయణ జడ్పిటిసి టి బాపూజీ వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు ఎంపీటీసీ వై ఉషారాణి ఎంపీడీవో త్రిశూలపాని ఎంఈఓ శామ్యూల్ వైద్యాధికారి లక్ష్మీపార్వతి ఎం సి హెచ్ మూర్తి కార్యాలయ సిబ్బంది ఎన్ పద్మావతి బి విజయ కుమారి ఎం శ్రీదేవి బి విజయలక్ష్మి మరియు ఏఎన్ఎంలు మహిళా సంరక్షణ కార్యదర్శి అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# 'రాజా సాబ్' షూటింగ్ అప్‌డేట్



రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా టాలెంటెడ్ డైరెక్టర్ మారుతి రూపొందిస్తున్న క్రేజీ మూవీ "రాజా సాబ్". ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌లో నిర్మాత టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు.

ప్రభాస్ ఇప్పటిదాకా చేయని రొమాంటిక్ హారర్ జానర్‌లో "రాజా సాబ్" సినిమాను దర్శకుడు మారుతి రూపొందిస్తుండటంతో ఈ సినిమా మీద అందరిలో క్యూరియాసిటీ ఏర్పడుతోంది. ప్రస్తుతం తిరుపతి, శ్రీకాళహస్తి దర్శనానికి వెళ్లారు దర్శకుడు మారుతి. ఈ సందర్భంగా సోషల్ మీడియా ద్వారా రెబెల్ ఫ్యాన్స్ "రాజా సాబ్" సినిమా అప్డేట్ కోసం రిక్వెస్ట్ చేయగా, సమాధానం ఇస్తూ షూటింగ్ అప్డేట్ చెప్పారు డైరెక్టర్ మారుతి. డైరెక్టర్ మారుతి స్పందిస్తూ "రాజా సాబ్" సినిమా షూటింగ్ చాలా పాజిటివ్ వైబ్స్‌తో చేస్తున్నాం. కొంత టాకీ పార్ట్, సాంగ్స్ షూటింగ్ మాత్రమే మిగిలి ఉంది. వివిధ కంపెనీలు సీజీ వర్క్స్ చేస్తున్నాయి. వాటి నుంచి వచ్చే ఔట్ పుట్ చాలా ఎగ్జైటింగ్‌గా ఉంది. సాంగ్స్ షూటింగ్ కంప్లీట్ అయితే లిరికల్ సాంగ్స్ ఒక్కొక్కటిగా రిలీజ్ చేస్తాం. సినిమా అంటే సమిష్టి కృషి. ఏ ఒక్కరి క్రాఫ్ట్ కాదు. ఎంతో మంది శ్రమ ఇందులో ఇన్వాల్వ్ అయి ఉంటుంది. అందుకే అనుకున్న టైమ్‌కు కొంత ఆలస్యమవుతోంది. సీజీ వర్క్స్ కంప్లీట్ అయితే నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమా విడుదల తేదీని ప్రకటిస్తుంది. ఈ సినిమా కోసం మేము పడిన కష్టాన్ని, మా ప్యాషన్ ను వీలైనంత త్వరగా మీకు చూపించాలని కోరుకుంటున్నాం అని అన్నారు. ప్రెస్టీజియస్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ "రాజా సాబ్" సినిమాను భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో అన్ కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తోంది. "రాజా సాబ్" సినిమాతో ఎవర్ గ్రీన్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇవ్వబోతున్నారు డైరెక్టర్ మారుతి. ఈ సినిమా త్వరలో పాన్ ఇండియా స్థాయిలో తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీలో గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'

టీవీ యాంకర్ టర్న్ హీరో ప్రదీప్ మాచిరాజు మోస్ట్ ఎవైటెడ్ మూవీ అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి. ఈ యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను యంగ్ ట్యాలంటెండ్ డైరెక్టర్స్ డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. టీజర్, ట్రైలర్, పాటలు ఇప్పటికే అద్భుతమైన రెస్పాన్స్ అందుకున్నాయి. ఈ సినిమా వేసవిలో వన్ అఫ్ ది బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ఏప్రిల్ 11న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరో ప్రదీప్ మాచిరాజు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాల్ని పంచుకున్నారు.

**ప్రదీప్ యాంకర్‌గా యాక్టర్‌గా ఈ జర్నీ ఎలా అనిపిస్తుంది?**

చాలా లక్కీగా ఫీల్‌అవుతున్నాను. సరైన సమయంలో మంచి అవకాశాలు వచ్చాయి. ప్రేక్షకుల నుంచి మంచి సపోర్టు లభించింది. ఆర్జేగా, టెలివిజన్ యాంకర్‌గా యాక్టర్‌గా ఇన్నోవేటివ్‌గా వర్క్ చేసే అవకాశాలు వచ్చాయి. ఇప్పుడు మంచి కథ చెప్పే ఛాన్స్ కుదిరింది. ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే ఇప్పుడు నాపై మరింత బాధ్యత పెరిగిందని భావిస్తున్నాను. లక్షల్లో ఒక్కరికి మాత్రమే లభించే అవకాశంగా భావిస్తున్నాను.

**ఈ సినిమాని మీ ఫ్రెండ్స్ అంతా కలిసి నిర్మించడానికి కారణం ఏమిటి?**

ఫస్ట్ సినిమా తర్వాత మరో మంచి కంటెంట్ ఉన్న సినిమాని చేయాలని ప్లాన్ చేశాం. చాలా కథలు విన్నాం. లక్కీగా ఈ కథ దగ్గర ఆగాం. ఈ కథకి ఫౌండేషన్ నుంచి వర్క్ చేసాం. అందుకే కొంచెం టైం పట్టింది. మా ఫ్రెండ్స్ సినిమా అంటే ఇంట్రెస్ట్. సినిమా అంటే పాషన్ ఉన్న వాళ్ళందరూ కలిసి ఈ సినిమాని చేసాం. అందరం కలిసి ఒక ఆపర్చునిటీని క్రియేట్ చేసుకున్నాం.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి ఎలాంటి కథ?**

మా సినిమాలో కథే మంచి ఎంటర్టైన్మెంట్. దీన్ని ఒక చందమామ కథల చూడొచ్చు. అనగనగా ఒక ఊరు. అక్కడ ఓ అమ్మాయి. ఆ ఊరికి వెళ్ళిన ఒక సివిల్ ఇంజనీర్. ఆ ఊర్లో కొన్ని కట్టుబాట్లు ఉంటాయి. ఆ రూల్స్ మధ్య హీరో ఎలా ఇరుక్కున్నాడు? అనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా ప్రజెంట్ చేయడం జరిగింది.

**అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి టైటిల్ గురించి?**

ఇది పవన్ కళ్యాణ్ టైటిల్. మా కథ అనుకున్నప్పుడే లక్కీగా ఈ టైటిల్ ని అనుకున్నాం. పవన్ కళ్యాణ్ డెబ్యు సినిమా టైటిల్‌తో ఒక సినిమా చేస్తున్నామంటే మాపై బాధ్యత పెరిగింది. అన్ని జాగ్రత్తలు తీసుకుని ఈ సినిమా చేయడం జరిగింది. టైటిల్ కు తగ్గట్టు చాలా చక్కని అచ్చ తెలుగు సినిమా ఇది. సినిమా చూసిన తర్వాత ఈ టైటిల్ పర్ఫెక్ట్ అని ఆడియన్స్ ఫీల్ అవుతారు. పవన్ కళ్యాణ్ టైటిల్‌తో ఒక సినిమా చేయడం మా అదృష్టం.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో కృష్ణ అనే పాత్రలో కనిపిస్తాను. చాలా స్మార్ట్ క్యారెక్టర్. ఈ సినిమాలో నేను ఎంత చిరాకు పడతానో ఆడియన్స్ అంత ఎంటర్టైన్ అవుతారు. ఆ క్యారెక్టర్ పడే కష్టాలు చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటాయి. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**హీరోయిన్ దీపికా పిల్లి గురించి?**

ఈసినిమా హీరోయిన్ పాత్రకు ఒక తెలుగు అమ్మాయి కావాలి. ఆడిషన్స్, లుక్ టెస్ట్, వర్క్ షాప్ అన్నీ చేసిన తర్వాతే దీపికని హీరోయిన్‌గా తీసుకోవడం జరిగింది. తను చాలా అద్భుతంగా పెర్ఫర్మ్ చేసింది. ఆడియన్స్ డెఫినెట్‌గా సర్ప్రైజ్ అవుతారు.

**రదన్ మ్యూజిక్ గురించి?**

ఈ సినిమాలో మ్యూజిక్‌కి చాలా మంచి స్కోప్ ఉంది. ప్రతి సాంగ్ ఒక డిఫరెంట్ జోనర్‌లో చేయడం జరిగింది. రదన్ బ్యూటీఫుల్ ఆల్బమ్ ఇచ్చారు. ఈ సినిమా మ్యూజిక్ ఆడియన్స్‌కి చాలా అలరిస్తుంది.




# సింగపూర్‌కు చిరంజీవి దంపతులు

పవన్ కళ్యాణ్ చిన్న కుమారుడు మార్క్ శంకర్ సింగపూర్‌లోని ఒక తరగతి గదిలో జరిగిన అగ్నిప్రమాదంలో గాయపడిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలియగానే చిరంజీవి, సురేఖ, పవన్ కళ్యాణ్ సింగపూర్‌కి బయల్దేరారు. శంకర్ ఆరోగ్య పరిస్థితిని సమీక్షించేందుకు, అన్నా లెజినోవాకి భరోసాని, ధైర్యాన్ని ఇస్తూ మద్దతు అందించేందుకు చిరంజీవి, సురేఖ సింగపూర్ బయలుదేరారు. మార్క్ శంకర్‌కు అవసరమైన మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన ఆరోగ్యంపై అధికారిక సమాచారం త్వరలో వెలువడనుంది.



# 'కన్నప్ప' రిలీజ్ డేట్ పోస్టర్ సూపర్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీం ప్రాజెక్టుగా కన్నప్ప సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే కన్నప్పపై అంచనాలు భారీ స్థాయిలో నెలకొన్నాయి. కన్నప్ప నుంచి వచ్చిన పోస్టర్లు టీజర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. మరీ ముఖ్యంగా పాటలు అయితే కన్నప్పపై పాజిటివ్ వైబ్ క్రియేట్ చేశాయి. ప్రస్తుతం కన్నప్ప టీం యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌ను మర్యాదపూర్వకంగా కలిసింది. మోహన్ బాబు, విష్ణు, ప్రభుదేవా వంటి వారు యూపీ సీఎంను కలిశారు. కన్నప్ప టీంను యూపీ సీఎం సాదర స్వాగతాలతో ఆహ్వానించారు. యూపీ సీఎం ఆతిథ్యానికి కన్నప్ప టీం ఫిదా అయింది. ప్రముఖ చిత్రకారుడు రమేష్ గొరిజాల గీసిన చిత్రపటాన్ని యూపీ సీఎంకు మోహన్ బాబు బహూకరించారు. అనంతరం కన్నప్ప రిలీజ్ డేట్ పోస్టర్‌ను యూపీ సీఎం ఆదిత్య నాథ్ రిలీజ్ చేసి అభినందించారు. జూన్ 27న కన్నప్ప చిత్రాన్ని విడుదల చేయబోతున్నారు. అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ బ్యానర్లపై మోహన్ బాబు కన్నప్ప సినిమా నిర్మించారు. ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో మోహన్ బాబు, మోహన్ లాల్, అక్షయ్ కుమార్, ప్రభాస్ వంటి భారీ తారాగణం నటించిన సంగతి తెలిసిందే.



# 'లెనిన్' టైటిల్ గ్లింప్స్ రిలీజ్

తెలుగు సినిమా ఇండస్ట్రీలో పరిచయం అక్కర్లేని ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు అన్నపూర్ణ స్టూడియోస్, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్. యంగ్ అండ్ డైనమిక్ అఖిల్ అక్కినేని తాజా సినిమాను నిర్మిస్తున్నాయి. అఖిల్ 6ని అక్కినేని నాగార్జున, నాగ వంశీ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అక్కినేని అఖిల్ పుట్టినరోజును పురస్కరించుకుని అఖిల్ 6వ చిత్రానికి లెనిన్ అనే పవర్‌ఫుల్ టైటిల్‌ని ప్రకటించారు. మురళీ కిశోర్ అబ్బూరు ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. వినరో భాగ్యము విష్ణు కథ చిత్రంతో దర్శకుడిగా పేరు తెచ్చుకున్నారు మురళీకిశోర్ అబ్బూరు. ఇంటన్స్, యాక్షన్ ప్యాక్డ్ ఎక్స్ పీరియన్స్‌తో రాయలసీమ నేపథ్యంలో రోమాలు నిక్కబొడుచుకునేలా సాగింది లెనిన్ గ్లింప్స్. టైటిల్ గ్లింప్స్ పవర్‌ఫుల్ విజువల్స్‌తో ప్రారంభమయింది. ఆధ్యాత్మిక అంశాలను చొప్పిస్తూ ఆద్యంతం ఆకట్టుకునే ప్రయత్నం చేశారు మేకర్స్. అఖిల్ అక్కినేని.. స్టన్నింగ్ లెనిన్ కేరక్టర్‌కి అద్భుతంగా సూట్ అయ్యారు. ఆయన దట్టమైన మీసం, పొడవాటి జుట్టు, మ్యాచో అవతార్‌కి పక్కాగా సూట్ అయ్యాయి. స్ట్రైకింగ్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ప్రేక్షకుల్ని కట్టిపడేశారు అఖిల్. అఖిల్ సరసన శ్రీలీల నటిస్తున్న విషయం గ్లింప్స్‌లో రివీల్ అయింది. టైటిల్ గ్లింప్స్‌లో మాసివ్ యాక్షన్ మొమెంట్స్, పంచ్ మాత్రమే కాదు పవర్‌ఫుల్ డైలాగు ఆడియన్స్‌ని కట్టిపడేసింది. "పుట్టేటప్పుడు ఊపిరి ఉంటుంది రా, పేరు ఉండదు. పోయేటప్పుడు ఊపిరి ఉండదు, పేరు మాత్రమే ఉంటుంది.






# 'ఓదెల 2' ట్రైలర్ లాంచ్

తమన్నా భాటియా హైలీ యాంటిసిపేటెడ్ మూవీ ఓదెల 2లో నెవర్ బిఫోర్ క్యారెక్టర్‌లో అలరించడానికి సిద్ధంగా వున్నారు. సూపర్ నాచరల్ థ్రిల్లర్ ఓదెల రైల్వే స్టేషన్‌కి సీక్వెల్ ఇది. ఈ చిత్రాన్ని గ్రాండ్ పాన్ ఇండియా స్థాయిలో రూపొందిస్తున్నారు. సంపత్ నంది కథ, స్క్రీన్‌ప్లే, డైలాగ్ రైటర్‌గా మల్టిపుల్ రోల్స్‌లో వర్క్ చేశారు.అలాగే డైరెక్షన్ సూపర్ విజన్‌ని అందిస్తున్నారు. అశోక్ తేజ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్‌వర్క్స్ బ్యానర్స్‌పై డి. మధు నిర్మిస్తున్నారు. టీజర్, మిగతా ప్రమోషనల్ కంటెంట్‌కి ఇప్పటికే అద్భుతమైన స్పందన వచ్చింది. ముంబైలో జరిగిన గ్రాండ్ ఈవెంట్‌లో మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఈ ట్రైలర్ పవర్ ఫుల్ వాయిస్‌ఓవర్‌తో ప్రారంభమవుతుంది, ఇది ఓదెల గ్రామంపై పొంచి ఉన్న ముప్పుకు సూచిస్తోంది. ఇది ఒక దుష్ట శక్తి గురించి చెబుతుంది. విధ్వంసక శక్తిని విడుదల చేయడానికి సరైన క్షణం కోసం వేచి ఉంది. చెడు శకునాలు కనిపించడం ప్రారంభించగానే, గ్రామస్తులు భయంతో మునిగిపోతారు, చీకటి నెమ్మదిగా తమ జీవితాలను ఆవరిస్తోందని గ్రహిస్తారు. పెరుగుతున్న ఈ భయం మధ్యలో ఒక నాగ సాధువు వస్తోంది. అచంచలమైన దృఢ సంకల్పంతో ఆమె చెడును ఎదుర్కోవాలని ప్రతిజ్ఞ చేస్తుంది, మంచి, చెడు శక్తుల మధ్య ఒక ఎపిక్ వార్‌ని ప్రామిస్ చేస్తోంది. మేకర్స్ బిగ్ స్టోరీని బిగ్ స్కేల్‌లో ప్రజెంట్ చేశారు. సంపత్ నంది రైటింగ్ ఎక్స్ ట్రార్డినరీగా వుంది, అశోక్ తేజ బిగ్ కాన్వాస్‌పై అద్భుతంగా ప్రజెంట్ చేశారు. కథాంశాన్ని రివీల్ చేయడంతో పాటు, ట్రైలర్ ప్రధాన పాత్రలను కూడా పరిచయం చేస్తుంది. ప్రతి పాత్రకు ప్రాముఖ్యత వుంది. నాగ సాధువుగా తమన్నా భాటియా అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో హీరోయిన్ తమన్నా మాట్లాడుతూ, ఈ సినిమా నాకు చాలా ప్రత్యేకం. ఇలాంటి సినిమాలు ఒక యాక్టర్‌కి చాలా అరుదుగా వస్తుంటాయి. ఈ సినిమాలో పార్ట్ కావడం ప్రౌడ్‌గా ఫీల్ అవుతున్నాను. సంపత్ నంది ఈ సినిమాలో నా పాత్రని రాసిన విధానం చాలా అద్భుతంగా ఉంటుంది. ఇలాంటి అద్భుతమైనటువంటి కథలో నన్ను పార్ట్ చేసిన సంపత్ నందికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. వశిష్ట సింహ చాలా అద్భుతమైన నటుడు. ఈ సినిమాల్లో తన పాత్ర టెర్రిఫిక్‌గా ఉంటుంది. గాడ్ వర్సెస్ ఈవిల్ ఫైట్‌ని తన పెర్ఫార్మన్స్‌తో మరో స్థాయికి తీసుకువెళ్లాడు. ఈ సినిమాలో నేను చేసిన శివశక్తి పాత్రకు ఎలాంటి రిఫరెన్స్ లేదు. ఈ సినిమా కోసం నేచర్ కూడా మాకు సపోర్ట్ చేసిందని నమ్ముతున్నాం. ఈ సినిమా నాకు చాలా డిఫరెంట్ జర్నీ. ఈ సినిమా అందరికీ నచ్చుతుందనే నమ్మకం వుంది. మూవీ క్రియేటర్ సంపత్ నంది మాట్లాడుతూ, ఇలాంటి కథ రాయడానికి ట్రూ ఇన్స్పిరేషన్ మై గ్రాండ్ మదర్ అండ్ మై వైఫ్. వాళ్లే నాకు ఇన్స్పిరేషన్. రచ్చ సినిమా నుంచి తమన్నాతో జర్నీ ఉంది. తను అద్భుతమైనటువంటి పెర్ఫార్మర్. ఈ సినిమాలో శివశక్తి పాత్రని మరో స్థాయిలో చేశారు. సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. మండుటెండలో చెప్పులు లేకుండా నడిచారు. ఈ సినిమా తర్వాత తమన్నా డిఫరెంట్ రోల్స్ వస్తాయి. ఆమె కోసం పాత్రలు క్రియేట్ అవుతాయి. ప్రేక్షకులకి ఈ సినిమా గ్రేట్ సినిమాటిక్ ఎక్స్‌ప్పీరియన్స్ ఇవ్వబోతుంది. ఏప్రిల్ 17న థియేటర్స్‌లో సినిమా చూడండి. ఖచ్చితంగా బ్లాస్టింగ్ ఎక్స్ పీరియన్స్ ఉంటుంది అన్నారు. యాక్టర్ వశిష్ట సింహ మాట్లాడుతూ, తమన్నాకి నేను అభిమానిని. తమన్నాతో కలిసి నటిస్తానని ఎప్పుడూ అనుకోలేదు. ఈ సినిమాలో ఆ అవకాశం వచ్చింది. ఇది ఈ సినిమా క్రెడిట్ అంతా సంపత్ నందిగారికి దక్కుతుంది. చాలా పవర్ ఫుల్ మూవీ ఇది. మధుగారు ఈ సినిమాని చాలా బిగ్ స్కేల్లో తీశారు. తమన్నా 20 ఏళ్లుగా అద్భుతం అద్భుతమైన జర్నీ చేస్తున్నారు. ఆమె చాలామందికి ఇన్స్పిరేషన్ అన్నారు. ఆదిత్య భాటియా మాట్లాడుతూ, నాకు కమర్షియల్ సినిమాలమీద చాలా నమ్మకం. ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్ చూడగానే చాలా నచ్చింది. చాలా పెద్ద కమర్షియల్ సినిమా అవుతుందనే కాన్ఫిడెన్స్ వచ్చింది. ఈ సినిమా కంప్లీట్ ప్యాకేజ్ లా ఉంటుంది. తమన్నా ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేశారు. ఈ సినిమా అదరగొట్టబోతుంది అన్నారు. నటీనటులు: తమన్నా భాటియా, హెబ్బా పటేల్, వశిష్ట ఎన్ సింహ, యువ, నాగ మహేష్, వంశీ, గగన్ విహారి, సురేందర్ రెడ్డి, భూపాల్, పూజా రెడ్డి.



# 'జాక్' ప్రిరిలీజ్

స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో జాక్ కొంచెం క్రాక్ అనే చిత్రాన్ని చేశారు. ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ నేతృత్వంలోని అగ్ర నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర ఈ సినిమాను నిర్మించింది. ఈ సినిమాలో సిద్దు సరసన వైష్ణవి చైతన్య హీరోయిన్‌గా నటించారు. ఈ మూవీ ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో ప్రమోషన్స్‌లో భాగంగా ప్రి రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ, జాక్ ఈవెంట్‌కు వచ్చిన చందూ మొండేటి, కార్తీక్, కళ్యాణ్ శంకర్‌కి థాంక్స్. విరూపాక్ష నన్ను చాలా భయపెట్టింది. చందూ మొండేటి నాకు ఓ సినిమా బ్యాలెన్స్ ఉన్నారు. కళ్యాణ్ శంకర్ నాకు చాలా మంచి ఫ్రెండ్. నాగవంశీ అన్న వచ్చి సపోర్ట్ చేసినందుకు థాంక్స్. టిల్లు స్క్వేర్ తరువాత ఎలాంటి కథ చేయాలని చాలా ఆలోచించాను. అదే మీటర్‌లో ఉండాలి కానీ.. సేమ్ స్టోరీలా ఉండొద్దని అనుకున్నాను. ఆ టైంలోనే జాక్ కథను విన్నాను. టిల్లు స్క్వేర్ తరువాత ఇదే పర్ఫెక్ట్ సినిమా అని నాకు అనిపించింది. మా సినిమా కోసం అచ్చు, సురేష్ బొబ్బిలి పాటలు చక్కగా ఇచ్చారు. జాక్ చిత్రం రెండు వందల శాతం అందరికీ నచ్చుతుంది అన్నారు. చందూ మొండేటి మాట్లాడుతూ, బొమ్మరిల్లు భాస్కర్‌ని నా కెరీర్ ప్రారంభంలో చూశాను. స్క్రిప్ట్ డిస్కషన్ నడుస్తుంటే బొమ్మరిల్లు భాస్కర్‌ని చూస్తుండేవాడిని. ఆయన అప్పట్లో సివిక్ కారుని కొన్నారు. ఆ కారుని చూసే నేను కూడా అదే కొన్నాను. సిద్దు అంటే మా ఇంట్లో వారందరికీ చాలా ఇష్టం. సిద్దుతో సినిమా ఎప్పుడు చేస్తావ్ అని ఇంట్లో వాళ్లు అడుగుతుంటారు. వైష్ణవి మరింత ముందుకు వెళ్లాలి. జాక్ ట్రైలర్ అద్భుతంగా ఉంది అన్నారు. కార్తిక్ దండు మాట్లాడుతూ, ప్రసాద్, బాపీ నన్ను 2019 నుంచి లాక్ చేశారు. ఇది నాకు హోం బ్యానర్ లాంటిది. నాకు విరూపాక్షతో అవకాశం ఇచ్చిన ప్రసాద్‌కి థాంక్స్. బొమ్మరిల్లు భాస్కర్ గురించి మాట్లాడే అర్హత నాకు లేదు. బొమ్మరిల్లు, పరుగు, ఆరెంజ్ లాంటి గొప్ప చిత్రాలను తీశారు. ఆయన రైటింగ్ నాకు చాలా ఇష్టం. సిద్దు సినిమా అంటే అందరూ మినిమం గ్యారెంటీ అని ఫిక్స్ అయ్యారు. ఆ ఇమేజ్ రావడం అంత సులభం కాదు. జాక్ చిత్రానికి ఆల్ ది బెస్ట్ అని అన్నారు. కళ్యాణ్ శంకర్ మాట్లాడుతూ, నేను కాలేజ్‌లో ఉన్నప్పుడు బొమ్మరిల్లు భాస్కర్ చూశాను. పరుగు, ఆరెంజ్ ఇలా బొమ్మరిల్లు భాస్కర్ గొప్ప చిత్రాల్ని తీశారు. బొమ్మరిల్లు భాస్కర్‌కి ఓ సిగ్నేచర్ ఉంటుంది. మా సిద్దుని టిల్లు గాడిలానే చూశారు. కానీ దాని కంటే వంద రెట్లు ఎక్కువగా ఉంటుంది. జాక్‌తో అది మరింతగా ఉంటుంది. వైష్ణవికి ఈ చిత్రం మరింత సక్సెస్ తెచ్చి పెట్టాలి. జాక్ చిత్రాన్ని అందరూ చూసి సక్సెస్ చేయండి అని అన్నారు.



# పనే జీవితం కాకూడదు!

మన మనసు రోజూ ఒకేలా ఉండదు. ఒక రోజు ఉత్సాహంగా మొదలై పనులన్నీ చకచకా పూర్తి చేస్తే.. మరో రోజు డల్‌గా ప్రారంభమై..దాని ప్రభావం చేసే పనిపై, ఉత్పాదకతపై పడుతుంది. ఇందుకు వ్యక్తిగతంగా, వృత్తిపరంగానే కాదు ఇతర విషయాలూ కారణం కావచ్చు. ఏదేమైనా రోజు ప్రారంభంలోనే మనసు బాగోకపోవడం వల్ల ప్రతికూల ఆలోచనలు ఆవహిస్తాయి. పని పైనా దృష్టి పెట్టలేం. కాబట్టి ఇలాంటప్పుడు మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. మనసు బాగోకపోయినా.. సమయానికి పని పూర్తి చేయాలని బలవంతంగా డెస్క్‌కే పరిమితమవుతుంటారు చాలామంది. నిజానికి దీనివల్ల పని ముందుకు కదలకపోగా.. మనసుపై మరింత ఒత్తిడి పడుతుంది. ఇలా పైపైన చేసే పని ద్వారా ఆశించిన ఉత్పాదకతనూ పొందలేం. కాబట్టి ఇలాంటప్పుడు పని నుంచి కాస్త విరామం తీసుకొని ప్రకృతితో గడపమంటున్నారునిపుణులు. మనసు బాగోకపోయినప్పుడు పది నిమిషాలు ప్రకృతితో మమేకమైతే ఒత్తిళ్లన్నీ మాయమై..తిరిగి పునరుత్తేజితం కావచ్చని ఓ అధ్యయ నంలో కూడా తేలింది. కాబట్టి మూడ్‌ని తిరిగి సెట్ చేసుకోవడానికి ఈ చిట్కా పాటించవచ్చు. ఒకవేళ పచ్చటి ప్రకృతి తమ చుట్టూ లేతనుకఉంటే.. ఆఫీస్‌లో మీకు నచ్చిన ప్రదేశం అంటూ ఒకటి ఉండే ఉంటుంది. కాబట్టి కాసేపు అక్కడ గడిపినా సమాన ఫలితాన్ని పొందచ్చంటున్నారు నిపుణులు. మీ బాస్ ఒప్పుకుంటే ఆ రోజంతా అక్కడే కూర్చొని పనిచేయచ్చు. వృత్తిరీత్యా ఇప్పుడు చాలా సమయం కంప్యూటర్, ల్యాప్‌టాప్ ముందు గడపాల్సి వస్తోంది. అయితే దాన్నుంచి వెలువడే బ్లూ లైట్ మన శరీరంలో మెలటోనిన్ అనే హార్మోన్ విడుదలను నియంత్రిస్తుంది. మనల్ని సుఖనిద్రకు ప్రేరేపించే హార్మోన్ ఇది. ఈ హార్మోన్ స్థాయులు తగ్గడం వల్ల రాత్రుళ్లు సరిగ్గా నిద్ర పోక.. దాని ప్రభావం మరుసటి రోజు పనిపై పడు తుంది. కాబట్టి.. పని వేళల్లో కాకుండా మిగతా సమయాల్లో ఇలాంటి గ్యాడ్జెట్లను పూర్తిగా పక్కన పెట్టమని చెబుతున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఇంట్లో వాళ్లతో, స్నేహితులతో సమయం గడపడం.. అభిరుచులపై దృష్టి సారించడం వల్ల మనసు మరింత ఉత్తేజితం అవుతుంది. అలాగే ఖాళీ సమయాల్లో వ్యాయామానికి సమయం కేటాయించినా శరీరంలో హ్యాపీ హార్మోన్ల స్థాయుల్ని పెంచుకోవచ్చు.

ఉదయం ఉత్సాహంగా పని ప్రారంభించినా.. ఉన్నట్లుండి మధ్యలో మూడ్ పాడవడం, పనిపై ఆసక్తి తగ్గిపోవడం..వంటివి మనలో చాలా మందికి అనుభవమే! ఇలాంటప్పుడు ఒక్కోసారి ఇంటికెళ్లిపోవాలనిపిస్తుం టుంది.

కానీ దానివల్ల ఆరోజు మనం పూర్తిచేయాల్సిన పనిలో మధ్యలోనే ఆగిపోతుంది. కాబట్టి ఇలాంటప్పుడు సానుకూల దృక్పథం నింపే వ్యక్తులతో మాట కలపడం మంచిదంటున్నారు నిపుణులు. □



### చెలి చిట్కా

★ పప్పు ధాన్యాలు నిలువవుంచిన పాత్రలకింద తాజా వేప ఆకులు వేస్తే పురుగులు రావు

★. పాలలో పుదినా ఆకులు వేస్తే విరగవు.


# పిల్లల ప్రవర్తన గమనించాలి

ప్రశ్న : నేను ఉగాదికి మా అక్క వద్దకు వెళ్లాను. అక్కడ నాలుగు రోజులు ఉన్నాను. వారు ఒక పెద్ద అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్ కొనుక్కుని కాపురం ఉన్నారు. అపార్ట్‌మెంట్‌లో వందకు పైగా కుటుంబాలు కాపురం ఉన్నారు. అక్కడ పిల్లలు ఆడుకోవడానికి ఖాళీ స్థలం ఉంది. కాబట్టి అక్కడ దాదాపు 20 మంది పిల్లలు ఆడుకుంటుంటారు. అయితే మా అక్క కూతురు ఒక అబ్బాయితో చాలా చనువుగా ఉండటం చూసాను. ఎనిమిదవ తరగతి చదివే అమ్మాయి, ఇంటర్ చదివే అబ్బాయి ప్రవర్తన కొంత అనుమానాస్పదంగా కనిపించింది. ఒకరి మీద ఒకరు పడటం, ఒకరి చేతిలోది ఒకరు లాక్కుని కొంత తిని కొంత తినిపించడం లాంటివి చూసాను. అందరు పిల్లలు ఇళ్లకు వెళ్లిపోయినా వారిద్దరే ఒంటరిగా మాట్లాడుకోవడం గమనించాను. ఒక్కోసారి ఒకరి ఒడిలో ఒకరు పడుకోవడం చూశాను. వారి ప్రవర్తన కొంత అనుమానాస్పదంగా ఉండటంతో మా అక్కకు చెప్పాను. అమ్మాయిని మందలించి జాగ్రత్తలు చెప్పాలని సూచించాను. దానికి మా అక్క స్పందన వేరుగా కనిపించింది. ప్రతి విషయాన్ని భూతద్దంలో చూడకూడదని నాకే హితవు చెప్పే ప్రయత్నం చేసింది. పిల్లలు అన్నాక కలివిడిగా ఉంటారని, సరదాగా ఆడుకుంటారని చెప్పింది. ఆ అబ్బాయిలో కొన్ని ప్రవర్తనాలోపాలు ఉన్న విషయం చెప్పాను. అతనిలో హైపర్ యాక్టివ్‌నెస్, మొండితనం, హింసాప్రవృత్తి ఉన్న విషయం వివరించాను. ఇప్పటి సమాజంలో జరుగుతున్న పరిణామాలను విశ్లేషించాను. టీనేజీ ప్రేమలు, దాడులు, గొడవలను గూర్చి కూడా తెలిపాను. అన్నీ విన్నప్పటికీ మన బంగారం మంచిదయితే ఎవరూ ఏమీ చేయలేరని బదులు చెప్పింది. తన కూతురు నిప్పులాంటిదని, అనవసరంగా ఏవేవో ఊహించుకోవద్దని చెప్పింది. అయితే నా మనసు మాత్రం కీడు శంకిస్తోంది. మా అక్కకు నచ్చచెప్పలేక వచ్చేసాను. నా ఆలోచన తప్పయితే చెప్పండి, సరిదిద్దుకుంటాను.

- ఒక సోదరి ,విశాఖపట్నం.

జవాబు : అమ్మా! మీ భావన వాస్తవానికి దగ్గరగా ఉంది. యుక్తవయసులో కోరికలు, వ్యామోహాలు వెంటాడుతుంటాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. అబ్బాయిలు, అమ్మాయిల్లో 10,12 ఏళ్ల వయసులో హార్మోన్లలో మార్పులు వస్తాయి. వ్యక్తిగత విషయాల పట్ల శ్రద్ధతో పాటు శ్రద్ధతో పాటు ఆకర్షణలకు గురయ్యే అవకాశం ఉంది. అయితే అందరి విషయంలో అలా జరగదు. కుటుంబ నేపథ్యం, సామాజిక విలువలు, ధర్మాలు, సంస్కారాలు, భయం, భక్తి లాంటి అనేక అంశాలు వారి ఆలోచనలను నియంత్రిస్తుంటాయి. కొద్దిశాతం మందిలో విపరీత భావాలధోరణి కనిపిస్తుంది. కొంతమంది హైస్కూల్, ఇంటర్ స్థాయిలోనే ఆకర్షణలకు గురవుతుంటారు. దానిని ప్రేమగా భ్రమిస్తారు. కొంతమంది లైంగిక కోర్కెలు తీర్చుకునే స్థితికి వెళతారు. మోజు తీరాక వ్యామోహం వికటిస్తుంది. దాడులు, హత్యలు, ఆత్మహత్యలు లాంటి సంఘటనలకు దారి తీసే ప్రమాదం ఉంది. టీనేజీ ప్రేమల్లో ఎక్కువ శాతం విఫలం అవుతుంటాయి. కాబట్టి తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ చూపాలి. వారి స్నేహాలు, ప్రవర్తనను గమనిస్తుండాలి. పిల్లల సంరక్షణతో పాటు వారి ప్రవర్తన సరిదిద్దాలి. అవసరం వచ్చినపుడు నియంత్రించాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లు టీనేజ్‌లో సరిదిద్దక పోతే వ్యక్తిగత జీవితం దెబ్బతినే అవకాశం ఉంటుంది. ఇక మీ అక్క కూతురు, ఆమె స్నేహితుని మధ్య సంబంధం కొంత అనుమానించవలసిందే. అయితే కాకిపిల్ల కాకికి ముద్దు అన్నట్లు మీ అక్క ప్రవరిస్తున్నట్లు భావించాలి. ఆఅబ్బాయిలో హైపర్ యాక్టివ్ లక్షణాలు ఉన్నాయంటున్నారు కాబట్టి మరింత జాగ్రత్త అవసరం. అవకాశం, వీలు దొరికినప్పుడు మీ అక్కకు సున్నితంగా మరొక్కసారి వివరించండి. □





**ఎన్.బి.సుధాకర్‌రెడ్డి**
**సైకాలజిస్టు**

వ్యథ

# గజానన మహారాజ్



అది పూనా నగరం. ఆగస్టు 17, 1925వ సంవత్సరం. 'నా ఫకీర్ తాజ్ వెళ్లిపోయాడు' అని బాబా జాన్ అన్నది తన దగ్గర ఉన్న సందర్శకులతో. ఎవరికీ అర్థం కాలేదు. తెల్లవారింది. వార్తాపత్రికలు తాజుద్దీన్ బాబా ఆగస్టు 17న మహా సమాధి చెందారన్న వార్తను ప్రచురించాయి. తాజుద్దీన్ బాబాను బాబా జాన్ 'నా ఖలీఫా' అనేది. షిరిడీలో కూడా అలాగే జరిగింది. 1910 రుషి పంచమి రోజున. 'నా ప్రాణం నన్ను విడచి పోతోంది, నా ఆత్మ శరీరాన్ని విడిచేస్తోంది' అని సాయి పలికి, ఎంతగానే దుఃఖంతో ఉన్నారని కపర్దే కుమారుడు తెలిపాడు. అంటే షేగాంలో గజానన్ మహారాజ్ శరీరాన్ని విసర్జించిన రోజు అది. సాయికి గజానన్‌కి గల అనుబంధం వర్ణనాతీతం. షేగాంలో భాద్రపద చవితినాడు గణపతిని ప్రతి ఇంటా పూజించిరి. మరుసటి దినమున గజానన తన వారిని దగ్గరకు పిలిచాడు గజానన్ మహారాజ్ 'చతుర్థి నాడు పార్థివ గణపతిని అర్చించి, పూజించి ఆ మరుసటి దినమున విసర్జన చేసి నిమజ్జనంగావింతురు. ఆ దినము నేడే. అటులనే ఈ పార్థివ దేహమును నేడే విసర్జించుచున్నాను. నేను మిమ్ములను కాపాడి, రక్షించి, ఉద్ధరించుటకు వచ్చితిని. ఈ శరీరము మనము కట్టుకుని వస్త్రమువలె విసర్జింపవలసి ఉన్నది' అని గజానన్ మహారాజ్ పలికారు. ఆయన భక్తులకు ఆయన గణపతి. భక్తులందరూ దుఃఖింపసాగారు. తండ్రిని ఏ కుమారులు వదులుకొందురు. షిరిడీలో ఉన్న సాయి బాబాయే తన ప్రాణం తనను విడిచి పోతోందని విలపించినపుడు, సామాన్య మానవులు ఆ వియోగాన్ని తట్టుకొనగలరా? ఆ సంగతి గజానన్‌కు తెలియని విషయం కాదు. 'నేను వెడలిపోతిని అని అనుకొనకుడు. మీ భక్తి యందు బేధము రానీయకుడు. నన్నెన్నడును మరువకుడు. నేనిచ్చటనే ఉండెదను. మిమ్ములను కాపాడెదను' అన్నారు గజానన్ అక్కడున్న వారితో. 'జై గజానన్' అంటూ ఆయన పాంచభౌతిక శరీరాన్ని విడిచారు. ఆయన భౌతిక శరీరాన్ని మాత్రమే విడిచారు. వారు ఎల్లప్పుడు తన వారిని విడువడు, మరువడు. అయితే ఆయన మనలను ఎట్లు జ్ఞప్తియందు ఉంచుకొనును. నిరంతరం గజానన్ మహారాజుల స్మరణయే సులభమార్గం. □

# హోమియోపతి వారసత్వాన్ని గౌరవించాలి

**ఏప్రిల్ 10 ప్రపంచ హోమియోపతి దినోత్సవం**

వైద్య ప్రపంచంలో ఏప్రిల్ 10 ఒక ముఖ్యమైన రోజును సూచిస్తుంది. అది హోమియోపతి స్థాపకుడు డా॥ శ్యామూల్ హావెమాన్ పుట్టిన రోజు. ఈ రోజను 'ప్రపంచ హోమియోపతి దినోత్సవంగా" జరుపుకుంటారు. డా॥ శ్యామూల్ దూరదృష్టితో సంపూర్ణ వైద్యం యొక్క మూలస్తంభంగా ఉన్న ఈ చికిత్సా శరీరం స్వయంగా స్వస్థత పొందగల సామర్థ్యాన్ని నొక్కిచెప్పింది. డా॥ హానెమాన్ యొక్క అద్భుతమైన పని, తత్వశాస్త్రం హోమియోపతి రంగాన్ని స్ఫూర్తిగా, ప్రభావితం చేస్తూనే ఉంది. ఈ రోజు అతని సహకారాన్ని, ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణపై హోమియోపతి యొక్క గాఢమైన ప్రభావాన్ని గుర్తించడానికి సరైన అవకాశంగా మారింది. 'హోమియోపతి ఆశ, వైద్యం యొక్క లోతైన వాగ్దానాన్ని కలిగించే సౌమ్యమైన, నాన్ ఇన్వాసివ్(దాడి చేయని) విధా నాన్ని వారితో ప్రతిధ్వని తరచుగా సాంప్రదా యక చికిత్సలతో ముడిపడి ఉన్న కఠినమైన దుష్ప్రభావాల నుండి విముక్తి పొందుతుంది' వేగవంతమైన జ్ఞాన విస్త రణ యొక్క నేటి వేగ వంతమైన ప్రపంచంలో, బయోకెమిస్ట్రీ జీవన రసాయన శాస్త్రము), పాథాలజీ (వ్యాధులను గూర్చిన విజ్ఞాన శాస్తము) వంటిరంగాలు నిరంతర అభివృద్ధి చెందుతున్నాయి. ఆసక్తికరంగా, డా॥ శ్యామూల్ మానవ శరీరంలో జీవనరసాయన, రోగ లక్ష ణ మార్పుల మధ్య సంక్లిష్ట సంబంధాలను అర్థం చేసుకోవడం యోకక 'ఆర్గానన్ ఆఫ్ హీలింగ్'లో కహనీమూఆన్ శరీరంపై వ్యక్తిగత మందు ప్రభా వాలను సమగ్రంగా తెలుసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఇప్పటికే గ్రహిం చారు. 1819 లోనే, తన పరిశోధనలో 'ఆర్గానన్ ఆఫ్ హీలింగ్'లో, హానీ మాన్ శరీరంపై వ్యక్తిగత మందుల ప్రభావాలను సమగ్రంగా తెలుసు కోవడం యొక్క ప్రాము ఖ్యతను నొక్కి చెప్పాడు. కాంతిపుంజమును మొదట నిశి తంగా పరిశీలించి, పరిశోధన పత్రం చేయాలి. ఈ ముందు చూపు ఆలో చన విధానం హోమియో పతి యొక్క మరింత సూక్ష్మమైన, సమాచార అభ్యాసం కోసం హానె మాన్ యొక్క దృష్టిని నొక్కి చెబుతుంది. ఇది జీవ రసాయన, రోగ లక్షణ ప్రక్రియల మధ్య సంక్లిష్ట పరస్పర చర్యను గుర్తించింది. ఈ వివరణాత్మక అవగాహన యొక్క విలువలను గుర్తించడం ద్వారా హోమియోపతి వైద్యులు ప్రతిరోగి యొక్క ప్రత్యేక అవసరాలను పరిష్కరించే నివారణలను మెరుగ్గా గుర్తించ గలరు, ఎంచుకోవచ్చు, చివరికి మరింత ప్రభావవంతమైన, వ్యక్తి గతీకరించిన సంరక్షణకు దారి తీస్తుంది. పోషకాహారం, హోమియోపతి : ఆరోగ్య సంరక్షణకు ఒక సమగ్ర విధానం :మానవ పోషణ శాస్త్రం అన్ని వయస్సుల సమూహాలు, జనాభాలో వ్యక్తుల ఆరోగ్యాన్ని ప్రోత్సహించడంలో, రక్షించడంలో, నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా పసితనం, బాల్యం, కౌమారదశ, అలాగే గర్భం, చనుబాలివ్వడం వంటి ఎదుగుదల, అభివృద్ధి యొక్క క్లిష్టమైన దశలలో, ఆహారం యొక్క సమృద్ధిని అంచనా వేయడానికి పోషకాహార అవసరాలను అర్థం చేసుకోవడం చాలా కీలకం. - **ద్యాస వర్షాస**



# చీని మార్కెట్ యార్డ్ లో మోసం చేస్తున్న దళారులు



అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ పండ్ల మార్కెట్ ను పరిశీలిస్తున్న అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి, సిపిఐ నాయకులు బృందం

## - ఎమ్మెల్యే, సిపిఐ బృందం ఆకస్మిక తనిఖీలో దళారుల మోసం బట్టబయలు
## - ఐదుగురు బ్రోకర్ల చేతిలో మార్కెట్ మాయాజాలం

**అనంతపురం ఏప్రిల్ 09,(ప్రభాత వార్త బ్యూరో)** అనంతపురం మార్కెట్ యార్డులో చీనీ రైతులకు దళారులచే జరుగుతున్న మోసం బట్టబయలు అయింది. బుధవారం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, జిల్లా కార్యదర్శి సి. జాఫర్, రాష్ట్ర రైతు సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు ఎ. కాటమయ్య, జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సి. మల్లికార్జున, పండ్లు తోటల సంఘం జిల్లా అధ్యక్షులు అనంత రాముడు మార్కెట్ యార్డ్ ను ఆకస్మికంగా తనిఖీకి వెళ్లిన సందర్భంగా రైతులకు జరుగుతున్న మోసం బృందాన్ని ఆశ్చర్య పరిసింది. మార్కెట్ యార్డ్ ను స్థావరంగా చేసుకొని బ్రోకర్లు అధికారికంగా రైతుల నుండి దోచుకొంటుంన్నారనేది తనిఖీకి బుధవారం వెళ్లిన బృందానికి స్పష్టమైంది. తనిఖీకి వెళ్లిన వారి సమక్షంలో రైతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. కేవలం ఐదు మంది బ్రోకర్ల చేతిలోకి మార్కెట్ యార్డ్ బందీ అయిపోవడం ఏమిటి దుర్మార్గ మని ఎమ్మెల్యే దగ్గుబాటి జగదీష్ మార్కెట్ యార్డ్ అధికారికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. ఐదు కాకుండా కనీసం 50 మంది వ్యాపారస్తులు పాల్గొనే విధంగా చేయడంతో పాటు ఇక నుండి బహిరంగ వేలం జరిగేటట్లు పాలనా పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని నాయకులు రైతులకు హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుబాటి రైతుల నుద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో జరుగుతున్న పరిణామాలపై గత నెల రోజులుగా తన సిబ్బందితో నిఘా ఉంచినట్లు ఆయన తెలిపారు. కేవలం ఐదు మంది వ్యాపారులు కూడబల్కొని ఈ తతంగానికి వడిగట్టారని విమర్శించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ మాట్లాడుతూ రైతు అనేక కష్టాలను అదిక మించి పండించిన చీనీ పంటను తక్కువ రేటుతో కొనుగోలు చేయడం ఇతర మార్కెట్ యార్డులో నున్న రేటు ఉన్నప్పటికీ ఇక్కడ మాత్రము రేటు పెంచక పోవడం బ్రోకర్ల వంశమైన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఇక్కడ జరుగుతున్న మోసం పై విచారణ చేపట్టాలని జగదీష్ డిమాండు చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతు నుండి 4 శాతం కమీషన్ వసూలు చేయాల్సి ఉండగా ఇక్కడ పది శాతం వరకు వసూలు అన్యాయమన్నారు.

సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ రైతులకు జరుగుతున్న మోసానికి బాధ్యులను గుర్తించి చర్యలు చేపట్టాలని రైతు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించాల్సిన మార్కెట్ యార్డ్ అధికారులు దుష్ట చర్యలకు పాల్పడటం అన్యాయ మన్నారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున మాట్లాడుతూ రైతు సంఘం

ఆధ్వర్యంలో మార్కెట్ యార్డులో జరుగుతున్న మోసాల పై రైతులు నుంచి ఫిర్యాదు తీసుకొని అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని రైతు సంఘం నాయకులు ప్రతి రోజు మార్కెట్ యార్డ్ ను సందర్శించండం జరుగుతుందని రైతు పక్షాన ఎంతటి ఉద్యమానైనా చేస్తుందని మల్లికార్జున హామి ఇచ్చారు.

# పారంపర్య వైద్యాన్ని ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలి

## - అడవిలోని ప్రతి మొక్క ఆయుర్వేద ఔషధమే
## - అంతర్జాతీయ సదస్సులో వక్తల పిలుపు

**తిరుపతి విద్య ఏప్రిల్ 9 ప్రభాత వార్త** పారంపర్య,ఆయుర్వేద వైద్యాన్ని ఆధునిక వైద్యంతో సమ్మిళితం చేయాలని రాయలచెరువు శ్రీ శక్తిపీఠం పీఠాధీశ్వరి శ్రీ రమ్యానంద భారతి స్వామిని పేర్కొన్నారు. ఎస్వీయూ వేదికగా వృక్ష శాస్త్ర విభాగం,పారంపర్య వైద్య మహా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న సాంప్రదాయ వైద్యంపై జరిగే అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవం సెనేట్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ భారతదేశంలో వృక్షజాతిలోని ఔషధం గుణాలు వెలికి తీసిన ఘనత ప్రాచీన భారతీయులదనని కొనియాడారు. అలాంటి ఔషధాలను ప్రస్తుత వైద్యంలో సమ్మిళితం చేసి ముందుకు తీసుకెళ్లవలసిన బాధ్యత వ్యక్తిపై ఉందన్నారు. వేదిక్ వర్సిటీ వీసీ రాణి సదాశివమూర్తి మాట్లాడుతూ ఆయుర్వేద వైద్య విధానాలు మన దేశం మర్చిపోయినా పాశ్చాత్య దేశాలు వాటిని ఆచరిస్తున్నాయన్నారు. ఆయుర్వేద,మంత్ర శాస్త్రం,యజ్ఞ యాగాలు నిర్వహించే సంబంధిత కుటుంబంలో 12వ తరానికి చెందిన వాడినని ఆయన గుర్తు చేసుకున్నారు ఎన్నారై డాక్టర్ కామేశ్వర రావు బద్రీనాథ్ మాట్లాడుతూ ఆధునిక వైద్యం,ప్రాచీన ఆయుర్వేద వైద్యా విధానం అనుసంధానం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ప్రపంచాన్ని వణికించినకరోనా రోగానికి విరుగుడు కనుగొన్న పారంపర్య వైద్యుడు ఆనందయ్య కృషి అభినందనీయమన్నారు. తితిదే అటవీ శాఖ అధికారి సెల్వం మాట్లాడుతూ దాదాపు 2000 ఏళ్ళ క్రిందట వున్న ఆయుర్వేద సంబంధిత గ్రంథాలు ప్రస్తుతం అందుబాటులో లేవని, అడవుల్లో జీవిస్తున్న గిరిజన తెగలకు ఆ వైద్యం గురించి ఇంకా అవగాహన ఉందన్నారు. అడవిలో ప్రతి మొక్క ఆయుర్వేదానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ మెడికల్ బోర్డు అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ కృత, త్రేతా,ద్వాపర యుగంలో మనుషులు ఆరోగ్యంగా వుండేవారనీ,కలియుగంలో మనిషికి ఆరోగ్యం, ఆయుష్షు రెండు తగ్గిపోవడం విచారకరమని ఇందుకు ప్రధాన కారణం పారిశ్రామీకరణ,హైబ్రిడ్ ఉత్పత్తులను వాడడమేనని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రేణు దీక్షిత్,ఎస్వీయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి,ఆచార్య కామాక్షి,విభాగ అధిపతి ఆచార్య నాగలక్ష్మీ దేవమ్మ,పారంపర్య వైద్య సంఘం అధ్యక్షులు వేణుగోపాలరెడ్డి,పుత్తూరు శల్య వైద్యులు చంద్రశేఖర్,బాలకృష్ణ, ఆచార్య విజయ, అధ్యాపకులు వేణు, అంకన్న,రూపేష్,శివాణి వివిధ రాష్ట్రాలకు చెందిన 400 మంది పారంపర్య వైద్యులు, ఎన్నారైలు పాల్గొన్నారు.

# మండలపరిషత్ ఇవోఆర్డీలు ఇకపై డిప్యూటీ ఎంపిడిఒలు

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని మండల పరిషత్‌లో ఇప్పటి వరకు ఈవోఆర్డీలుగా వ్యవహరింపబడుతున్న అధికారులు ఇకపై డిప్యూటీ ఎంపీడీవోలుగా వ్యవహరింపబడతారు..ఆ మేరకు వారి క్యాడర్‌ను అప్‌గ్రేడ్ చేసారు. ఇందుకు సంబంధించి జీఓ ఎంఎస్ నెంబర్ 35 బుధవారం విడుదల చేశారు. ఏపీ ముఖ్యమంత్రి ,పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖా మంత్రి పవన్ కల్యాణ్ ఎన్నికల సమయంలో ఈవోఆర్డీలుగా ఉన్నవారి క్యాడర్ మార్పు,మండల పరిషత్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం చేస్తామని వాగ్దానం చేసారు. తాజా ఉత్తర్వులతో ఆయన వాగ్దానం నేరవేర్చినట్లయింది. జీవోతో రాష్ట్రంలో దశాబ్దాలుగా పదోన్నతులకు నోచుకోని వేలాది మంది ఉద్యోగులకు ఉపశమనం లభించింది. ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగుల సంఘం నేతలు, ఉద్యోగులు ఒక ప్రకటనలో కృతజ్ఞతలు వ్యక్తంచేశారు. ఇంతవరకు ఎంపిడిఓ పోస్టులు భర్తీ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా చేపట్టేవారని.. దీన్ని నూతన జీఓ ప్రకారం రద్దు చేశారని వారు స్పష్టం చేశారు. ఇక నుండి ఎంపిడిఓలు పదోన్నతుల ద్వారా మాత్రమే వస్తారని చెప్పారు. ఎన్నో ఏళ్లుగా పంచాయతీ రాజ్ శాఖ ఉద్యోగులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్న నూతన జీఓ 35 ను విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు జీ ఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి చారిత్రిక నిర్ణయానికి కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ,గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, పంచాయతీ రాజ్ డైరెక్టర్ కృష్ణ తేజ మరియు పవన్ కళ్యాణ్ ఓఎస్డీ వెంకట కృష్ణ లకు పంచాయతీ సంఘ నేతలు మరియు ఉద్యోగలు అభినందనలు తెలిపారు.

# వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్ముతున్నామన్న ప్రచారం అబద్ధం

## బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్

**విజయవాడ,ఏప్రిల్9,ప్రభాతవార్తప్రతినిధి:** వక్ఫ్ బోర్డు ఆస్తులు అమ్మతున్నాం అనే ప్రచారం అబద్ధమని ఆ వార్తలను ఖండిస్తున్నామని రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ తెలిపారు.. వన్ టౌన్ లో గల రాష్ట్ర వక్ఫ్ బోర్డు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు ఆస్తులపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలంటే చాలా ఆలోచించి నిర్ణయాలు చేస్తామన్నారు. 69 వేల ఎకరాల పైచిలుక వక్ఫ్ బోర్డు భూములు ఉండగా అందులో 36,000 ఎకరాల భూములు ఆక్రమణలో ఉన్నాయన్నారు. మిగిలిన భూముల నుంచి వచ్చే రెవెన్యూ ద్వారానే వక్ఫ్ బోర్డు ఉద్యోగులకు జీతాలు, పేద ముస్లింలకు సంక్షేమ పథకాలు అమలు చేయాల్సి ఉంటుందన్నారు. ఏ పని చేయాలి అన్నా నిధులు అవసరం ఎంతైనా ఉంటుందన్నారు. ఏపీ వక్ఫ్ బోర్డు స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేయలేదన్నారు. వక్ఫ్ బోర్డు ఆదాయం పెంచేందుకు ఖాళీగా ఉన్న వక్ఫ్ బోర్డు స్థలాల్లో వాణిజ్య కార్య కలాపాలు నిర్వహించేందుకు ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ ఇవ్వమని వివిధ సంస్థలను కోరామన్నారు. అందుకు చాలా సంస్థలు ముందుకు రాగా ముఖ్యంగా యూకే, దుబాయ్ దేశాల నుండి వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చారన్నారు. అలా ఐడియాలు ఇచ్చిన సంస్థలు, వాటి పేర్లను రాష్ట్ర ప్రభుత్వానికి పంపితే వారి సూచనలను బట్టి ఆ తర్వాత టెండర్లకు వెళ్లటమా లేదా అనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు వక్ఫ్ బోర్డు ముందుకు వెళ్లతుందన్నారు. ఇది టెండర్ల ప్రక్రియ కాదన్నారు. ఉమ్మడి ఏపీలో వక్ఫ్ బోర్డు కోస్తా అభివృద్ధి గురించి పట్టించుకోలేదన్నారు. గతంలో ముస్లిం లకు వివిధ పథకాలు కావాలి అంటే వక్ఫ్ బోర్డు నుంచి వస్తాయి అనుకునే వాళ్ళమన్నారు.

వక్ఫ్ బోర్డు ఆదాయం ఎలా పెంచాలా అని అధికారులతో సమాలోచనలు చేస్తున్నామన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పటి నుంచి వుండేవన్నారు. ఈ రోజుకి వక్ఫ్ బోర్డు ఆస్తులు, రికార్డులు తెలంగాణ లోనే ఉన్నాయని, 70 శాతం నిధులు అక్కడే ఆగిపోయా య న్నారు. నేను చైర్మన్ అయిన తరువాత తెలం గాణ వక్ఫ్ బోర్డు చైర్మన్ ను కలవటం జరిగిం దన్నారు.



# ప్రతిష్టాత్మక అవార్డు రేసులో శ్రేయస్



**న్యూఢిల్లీ:** ప్లేయర్ ఆఫ్ ద మంత్ (మార్చి, 2025) నామినీస్ పేర్లను ఐసీసీ ప్రకటించింది. పురుషుల విభాగానికి సంబంధించి ఈ అవార్డు రేసులో జేకబ్ డఫీ (న్యూజిలాండ్), రచిన్ రవీంద్ర (న్యూజిలాండ్) శ్రేయస్ అయ్యర్ (భారత్) ఉన్నారు. అలాగే మహిళల విభాగంలో ఈ అవార్డు కోసం చేతన ప్రసాద్ (యూఎస్ఏ), జార్జియా వాల్ (ఆస్ట్రేలియా), అన్నాబెల్ సదర్ ల్యాండ్ (ఆస్ట్రేలియా) పోటీ పడుతున్నారు. న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫీ మార్చిలో పాకిస్తాన్‌తో జరిగిన 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో విశేషంగా రాణించాడు. రెండు 4 వికెట్ల ప్రదర్శనలు సహా 13 వికెట్లు తీసి లీడింగ్ వికెట్ టేకర్‌గా నిలిచాడు. కివీస్ స్పిన్ బౌలింగ్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర ఛాంపియన్స్ ట్రోఫీలో 3 వన్డేలు ఆడి 50.33 సగటున 151 పరుగులు చేశాడు.

అలాగే 4.66 ఎకానమీ రేట్‌తో 3 వికెట్లు తీశాడు. ఈ టోర్నీ సెమీఫైనల్లో దక్షిణాఫ్రికాపై 108 పరుగులు చేశాడు. ఇక శ్రేయస్ ఆ నెలలో ఆడిన 3 మ్యాచ్‌ల్లో 57.33 సగటుతో 172 పరుగులు చేశాడు. న్యూజిలాండ్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో 79 పరుగులు చేసిన అతడు, సెమీస్‌లో ఆసీస్‌పై 45, ఫైనల్లో న్యూజిలాండ్‌పై 48 పరుగులు చేశాడు.



### ఐసిసి మహిళ వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్‌లో..

## ఐర్లాండ్‌పై పాక్ విజయం

**న్యూఢిల్లీ:**ఐసీసీ మహిళల వన్డే వరల్డ్ కప్ క్వాలిఫయర్-2025 టోర్నమెంట్‌కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఈ మ్యాచ్‌లు బుధవారం ప్రారంభమయ్యాయి. ఈ రోజు రెండు మ్యాచ్‌లు జరగ్గా, తొలి మ్యాచ్‌లో ఐర్లాండ్‌పై పాకిస్థాన్, వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ విజయాలు సాధించాయి. ఐర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 49 ఓవర్లలో 217 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం ఛేదనలో చేతులెత్తేసిన ఐర్లాండ్ 44 ఓవర్లలో 179 పరుగులకే కుప్పకూలింది. ఫలితంగా పాకిస్థాన్ 38 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఇక రెండో మ్యాచ్‌లో పటిష్టమైన వెస్టిండీస్‌పై స్కాట్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన స్కాట్లాండ్ 45 ఓవర్లలో 244 పరుగులకు ఆలౌట్ కాగా, వెస్టిండీస్ 46.2 ఓవర్లలో 233 పరుగులకు ఆలౌట్ అయి లక్ష్యానికి 12 పరుగుల దూరంలో నిలిచిపోయింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ అజేయ శతకంతో (114 పరుగులు) వీరోచితంగా పోరాడినప్పటికీ విండీస్ గెలుపు సాధించలేకపోయింది. గత వరల్డ్ కప్‌లో (2022) సెమీస్ వరకూ చేరిన వెస్టిండీస్ ఈసారి వరల్డ్ కప్‌కు (2025) నేరుగా అర్హత సాధించలేకపోగా, క్వాలిఫయర్స్ లోనూ పరాభవాన్ని ఎదుర్కొంది.

# 'ఐపిఎల్'లో ఫాస్టెస్ట్ సెంచరీ



## టాప్ 5లో అగ్రస్థానంలో క్రిస్ గేల్

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) అంటే బ్యాటర్లు ఆధిపత్యం చెలాయించే టీ20 క్రికెట్ అనేది తెలిసిందే. ప్రతి సంవత్సరం అనేక రికార్డులు నమోదవుతుంటాయి. కొన్ని బద్దలవుతుంటాయి. ఈ క్రమంలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి మాట్లాడితే, ఐపీఎల్ చరిత్రలో చాలానే ఫాస్టెస్ట్ సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో అగ్రస్థానంలో నిలిచిన పేరు యూనివర్సల్ బాస్ క్రిస్ గేల్ దే కావడం విశేషం. గేల్ కేవలం 30 బంతుల్లో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేశాడు. గేల్ తర్వాత ట్రావిస్ హెడ్, విల్ జాక్స్ వంటి ప్లేయర్లు కూడా ఈ లిస్ట్‌లో చోటు దక్కించుకున్నారు. 2013లో పూణే వారియర్స్ పై రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున ఆడిన సమయంలో క్రిస్ గేల్ 30 బంతుల్లో సెంచరీ చేసిన సెంచరీ ఇప్పటికీ ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీగా నిలిచింది. ఈ ఇన్నింగ్స్ అత్యంత వేగవంతమైనది మాత్రమే కాదు, టీ20 క్రికెట్ చరిత్రలో అత్యంత చిరస్మరణీయమైన ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచింది. ఆ మ్యాచ్‌లో గేల్ 175 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఇది కూడా ఓ రికార్డు. ఇక గేల్ తర్వాత, యూసుఫ్ పఠాన్ పేరు నిలిచింది. పఠాన్ 2010లో రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడుతున్నప్పుడు ముంబై ఇండియన్స్‌పై 37 బంతుల్లో సెంచరీ చేశాడు. పఠాన్ చేసిన ఈ సెంచరీ భారత బ్యాట్స్‌మన్ చేసిన వేగవంతమైన సెంచరీలో మొదటి కావడం విశేషం. అలాగే 2013లో కింగ్స్ 11 పంజాబ్ తరపున ఆడిన డేవిడ్ మిల్లర్ 38 బంతుల్లో సెంచరీ చేయగా, 2024ల సన్ రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్ ట్రావిస్ హెడ్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుపై 39 బంతుల్లో ఫాస్ట్ సెంచరీలు చేశారు, ఈ జాబితాలో తాజాగా (2025) జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ ప్లేయర్ ప్రియాంష్ ఆర్యచెన్నై సూపర్ కింగ్స్‌పై కేవలం 39 బంతుల్లో తన సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రెండవ భారతీయుడిగా ప్రియాంష్ రికార్డులకెక్కాడు.



# వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్లు సురుచి, విజయ్‌లకు స్వర్ణం

### నిరాశపరచిన మనూ భాకర్

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ షూటర్లు అదరగొట్టారు. రెండు స్వర్ణ పతకాలతో సత్తా చూపించారు. దీంతో ఈ టోర్నీలో భారత్ ఖాతాలో 4 స్వర్ణాలు, 1 రజతం, 1 కాంస్యంతో కలిపి మొత్తం 6 పతకాలతో అగ్రస్థానంలో ఉంది. అర్జెంటీనాలో జరిగిన మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో 18 ఏళ్ల అమ్మాయి సురుచి ఇందర్‌సింగ్, పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో విజయ్‌వీర్ సిద్ధూ పసిడి పతకాలను సొంతం చేసుకున్నారు. ఎనిమిది మంది షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన ఫైనల్లో సురుచి 244.6 పాయింట్లు స్కోరు చేసి అగ్ర స్థానాన్ని దక్కించుకుంది. సురుచి ధాటికి చైనా ద్వయం కియన్ వె 241.9 పాయింట్లతో రజత పతకానికి పరిమితం కాగా, డబుల్ ఒలింపిక్ మెడలిస్ట్ జియాంగ్ రాన్‌జిన్ 221 పాయింట్లతో కాంస్య పతకంతో సరిపెట్టుకుంది. 41 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్‌లోనూ సురుచి తన ఆధిపత్యం చాటుకుంది. సురుచి 583 పాయింట్లు స్కోర్ చేసి టాప్ ర్యాంక్‌లో నిలిచింది. ఇక భారత్ స్టార్ షూటర్, పారిస్ ఒలింపిక్స్‌లో డబుల్ మెడలిస్ట్ మనూ భాకర్ నిరాశపరచింది.

మనూ 574 పాయింట్లు స్కోరు చేసి 13వ స్థానంతో సంతృప్తి పడి ఫైనల్‌కు అర్హత సాధించడంలో విఫలమైంది. భారత్‌కే చెందిన మరో షూటర్ సయం 572 పాయింట్లతో 17వ స్థానంలో నిలిచింది. ఆరుగురు షూటర్ల మధ్య ఎలిమినేషన్ పద్ధతిలో జరిగిన పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్ ఫైనల్లో విజయ్‌వీర్ సిద్ధూ 29 పాయింట్లు స్కోరు చేసి విజేతగా నిలిచాడు. ప్రపంచ కప్ చరిత్రలో 22 ఏళ్ల విజయ్‌వీర్ వ్యక్తిగత విభాగంలో పసిడి పతకం గెలవడం ఇదే తొలిసారి. కాగా ఇటలీకి చెందిన రికియార్డో మజెట్టి 28 పాయింట్లతో రజత పతకాన్ని నెగ్గగా, చైనాకు చెందిన యాంగ్ యుహావో 23 పాయింట్లతో కాంస్య పతకం కైవసం చేసుకున్నాడు. 24 మంది షూటర్లు పోటీపడ్డ క్వాలిఫయింగ్ ఈవెంట్‌లో విృయ్‌వీర్ 579 పాయింట్లు సాధించి మూడో స్థానంలో నిలిచ ఫైనల్‌కు అర్హత సాధించాడు. కాగా భారత్‌కే చెందిన గుర్‌ప్రీత్ సింగ్ 575 పాయింట్లతో 10వ స్థానంలో, అనీశ్ 570 పాయింట్లతో 13వ స్థానంలో నిలిచారు.

# బిల్లీ జీన్ కింగ్ కప్ టోర్నీలో భారత్‌కు నిరాశ

### గెలిచి ఓడిన రష్మిక.. సహజ, అంకిత-ప్రార్థన జోడీ ఓటమి



**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిల్లీ జీన్ కింగ్ కప్2025 ఆసియా ఓసియానియా గ్రూప్-1 మహిళల టీమ్ టెన్నిస్ టోర్నమెంట్‌లో భాగంగా సొంతగడ్డపై భారత్‌కు శుభారంభం లభించ లేదు. పుణేలో ప్రారంభమైన ఈ టోర్నీలో భారత్ తమ తొలి లీగ్ మ్యాచ్‌లో పరాజయం పాలైంది. న్యూజిలాండ్ జట్టుతోజరిగిన తొలి మ్యాచ్‌లో భారత్ 1-2తో ఓటమిని చవిచూసింది. న్యూజిలాండ్ జట్టులో ప్రపంచ 245వ ర్యాంకర్ లులు సన్ సింగిల్స్ మ్యాచ్‌తో పాటు, డబుల్స్‌లోనూ బరిలోకి దిగి తమ జట్టును విజయతీరాలకు చేర్చింది. ఇక తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ అమ్మాయి, ప్రపంచ 345వ ర్యాంకర్ భమిడిపాటి శ్రీవల్లి రష్మిక 6-1, 6-1తో న్యూజిలాండ్‌కు చెందిన ఐశిదాస్‌పై అలవోకగా గెలిచింది. దాంతో భారత్ 1-0 ఆధిక్యంలోకి వెళ్లింది. కేవలం 57 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో రష్మిక కేవలం రెండు గేమ్‌లు కోల్పోయింది. ఆరు ఏస్‌లు సంధించిన రష్మిక నాలుగు డబుల్ ఫాల్ట్‌లు కూడా చేసింది. తొలి సర్వ్‌లో 20 పాయింట్లు నెగ్గిన రష్మిక రెండో సర్వ్‌లో తొమ్మిది పాయింట్లు సాధించింది. తన సర్వీస్‌ను ఒక్కసారి కూడా చేజార్చుకోని రష్మిక ప్రత్యర్థి సర్వీస్‌ను ఐదుసార్లు బ్రేక్ చేసింది. రెండో మ్యాచ్‌లో గెలిస్తే భారత్ 2-0తో విజయాన్ని ఖాయం చేసుకునేది కానీ న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ లులు సన్ 6-3, 6-3తో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న హైదరాబాద్ అమ్మాయి యామలపల్లి సహజను ఓడించింది. దాంతో స్కోరు 1-1తో సమమైంది. 73 నిముషాలు పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో సహజ తన సర్వీస్‌ను మూడుసార్లు చేజార్చుకుంది. ఆరు ఏస్‌లు సంధించిన లులు సన్ రెండు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. స్కోరు 1-1తో సమం కావడంతో చివరిదైన డబుల్స్ మ్యాచ్ కీలకంగా మారింది. సింగిల్స్‌లో భారతన నవంబర్ వన్ అంకిత రైనా, డబుల్స్‌లో భారత్ నవంబర్ వన్ ప్రార్థన తొంబారే జత కట్టి ఈ మ్యాచ్‌లో బరిలోకి దిగారు. అయినప్పటికీ భారత్‌కు ఓటమి తప్పలేదు. 83 నిముషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో అంకిత-ప్రార్థన ద్వయం 3-6, 4-6తో లులు సన్-మోనిక్యూ బ్యారీ జోడీ చేతిలో ఓడిపోవడంతో న్యూజిలాండ్ 2-1తో విజయాన్ని అందుకుంది.

## వాణిజ్యం

# రెపోరేటు 0.25% తగ్గించిన ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 9:** గృహ రుణ వినియోగదారులకు రిజర్వ్‌బ్యాంకుఆఫ్ ఇండియా మరోమారు గుడ్‌న్యూస్‌చెప్పింది. రెపోరేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించింది. అంతేకాకుండా ఆర్‌బిఐ తన వైఖరిని సైతం 'తటస్థం' నుంచి 'సర్దుబాటు' ధోరణికి మార్చింది. దీంతో భవిష్యత్‌లో మరిన్ని కోతలు ఉండే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చింది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో ఎన్నాళ్లగానో ఇఎంఐ భారం మోస్తున్న గృహరుణ వినియోగ దారులకు మరోమారు ఊరట కలిగిందనే చెప్పాలి. ఎవరైతే ఫ్లోటింగ్ రేట్‌పై గృహ రుణాన్ని తీసుకొని ఉంటారో వారికి ఇఎంఐ తగ్గనుంది.

## తగ్గనున్న గృహ ఇఎంఐ భారం..

ముఖ్యంగా 2019 అక్టోబరు 1 తర్వాత జారీ చేసిన గృహ రుణాలన్నీ ఫ్లోటింగ్ రేటుతో జారీ అయినవే. కాబట్టి ఆ మేర బ్యాంకులు వడ్డీరేట్లను సవరిస్తాయి. పాత వినియోగదారులకే కాదు, కొత్తగా రుణాలు తీసుకునేవారు తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు. పైగా ఎక్కువ మొత్తం రుణం పొందేందుకు అవకాశం ఉంటుందని బ్యాంకింగ్ నిపుణులు చెబుతున్నారు. ఆర్‌బిఐ రెండు దఫాల్లో ఇప్పటి వరకు 50 బేసిస్ పాయింట్లు తగ్గించింది. దీంతో ఆ మేర ఇఎంఐ తగ్గుతుంది. ఉదాహరణకు 20యేళ్ల కాలవ్యవధికి రూ.50లక్షల రుణం తీసుకుంటే, ఇంతకుముందు 9శాతం వడ్డీ అనుకుంటే, నెలకు రూ.44,986 చెల్లించాల్సి వచ్చేది. ఆర్‌బిఐ రెండు దఫాల్లో



తీసుకున్న నిర్ణయంవల్ల ఆ మొత్తం రూ.43,391 కు తగ్గనుంది. అంటే దాదాపు నెలకు రూ.1600 వరకు ఆదా అవుతుంది. దీర్ఘకాలంలో మొత్తంగా రూ.4.70 లక్షల మేర ఆదా అవుతుంది. ఆర్‌బిఐ తాజా నిర్ణయంతో వడ్డీ రేట్లు తగ్గి గృహ విక్రయాలు పుంజుకుంటాయని రియల్ ఎస్టేట్ సమాఖ్యలు క్రెడాయ్, నరెడ్కో ఆశాభావం వ్యక్తం చేశాయి. ఆర్‌బిఐ తాజా నిర్ణయంపై హర్షాతిరేకం వ్యక్తం చేశాయి. వృద్ధికి ఊతమిచ్చేందుకు తీసుకున్న ఈ నిర్ణయం రియల్ ఎస్టేట్ రంగానికి కూడా దన్నుగా నిలుస్తుందని పేర్కొంటున్నాయి.



**ముంబై, ఏప్రిల్ 9:** దేశ బ్యాంకింగ్ నియంత్రణ సంస్థ, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బీఐ ఎంపిసి వరుసగా రెండవసారి రెపో రేటును 0.25 శాతం తగ్గించింది. ఆ తర్వాత రెపోరేటు 6.25 శాతం నుంచి 6 శాతానికి తగ్గింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలతో ఇబ్బంది పడుతున్న సమ యంలో ఆర్‌బిఐ నుండి ఈ నిర్ణయం వచ్చింది. దీని తర్వాత ప్రపంచంలో ద్రవ్యోల్బణం, మాంద్యం పెరిగే అవకాశం పెరిగింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి వెళ్లే అవకాశాన్ని పరిగణనలోకి తీసుకుంటే, ఆర్‌బిఐ తీసుకున్న ఈ నిర్ణయం చాలా మెరుగైనదిగా ఉంది. ఆర్బీఐ ఎంపీసీలోని మెజారిటీ సభ్యులు 0.25 శాతం కోతను సిఫార్సు చేశారు. ఆ తర్వాత రెపో రేటును ఇంత తగ్గించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేకత ఏమిటంటే ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వరుసగా రెండోసారి ఆర్‌బిఐ పాలసీ రేటును తగ్గించారు. ఫిబ్రవరి నెలలో జరిగిన పాలసీ సమావేశంలో కూడా వడ్డీ రేట్లను 0.25 శాతం తగ్గించారు. ఈ తగ్గింపు దాదాపు 5 సంవత్సరాల తర్వాత అంటే 56 నెలల తర్వాత కనిపించింది. ఈ తగ్గింపు తర్వాత సామాన్య ప్రజలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని భావిస్తు న్నారు. బ్యాంకింగ్ రంగంలో గృహ రుణాలు, కారు రుణాలు, రిటైల్ రుణాల ఖర్చు తగ్గుతుంది. దీని నుండి రియల్ రంగం ఎంతో ప్రయోజనం పొందుతారు. గత కొన్ని నెలలుగా మాంద్యం ఎదుర్కొంటున్న ఈ రంగంలో ఇళ్లకు డిమాండ్ పెరగవచ్చు. మార్చి నెల ద్రవ్యో ల్బణ గణాంకాలు వెల్లడికానప్పటికీ, ఫిబ్రవరి నెలలో దేశ ద్రవ్యోల్బ ణం 4 శాతం కంటే తక్కువగా ఉంది. గణాంకాలను పరిశీలిస్తే, దేశ రిటైల్ ద్రవ్యోల్బ ణం 3.6 శాతంగా ఉంది. ఇది 7 నెలల్లో కనిష్ట స్థాయికి చేరుకుంది. దీనికి ప్రధాన కారణం ఆహార ద్రవ్యోల్బణం తగ్గడమేనని చెబుతున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఏప్రిల్ నెలలో కూడా రిటైల్ ద్రవ్యోల్బణం 4 శాతం కంటే తక్కువగా ఉండవచ్చు. రాబోయే రోజుల్లో ఈ సమస్య తప్పదు. దానికి ఒక కారణం ఉంది. ఈసారి వేడి తీవ్రంగా ఉంటుందని వాతావరణ శాఖ అంచనా.

## ట్రంప్ నిర్ణయాలతో అమెరికా సెల్ఫ్‌గోల్: రఘురామ్ రాజన్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** ట్రంప్ నిర్ణయాల తో అమెరికా సెల్ఫ్‌గోల్ చేసుకొందని ప్రముఖ ఆర్థిక వేత్త, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుతం అమెరికాచైనా మధ్య తీవ్రస్థాయిలో జరుగుతున్న వాణిజ్యయుద్ధం భారత్‌కు మంచి అవకాశాలు సృష్టిస్తుందని పేర్కొన్నారు. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలు తలపడి నప్పుడు వాణిజ్యంలో కొంత అస్థిరత ఉంటుందని చెప్పారు. ఈ సమయంలో భారత్ సరైన నిర్ణయాలు తీసుకొంటే లబ్ధిపొందుతుందన్నారు. ఆయన మాట్లాడుతూ, ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సమయంలో భారత్ చురుగ్గా వ్యవహరించి పెట్టుబడులు పెరిగేలా.. ఎగుమతులకు ప్రోత్సాహం లభించేలా అమెరికాతో వాణిజ్య చర్చలు జరపాలన్నారు. ట్రంప్ నిర్ణయాలు స్వల్పకాలానికి అమెరికాకు సెల్ఫ్‌గోల్‌లా పనిచేస్తాయని రాజన్ హెచ్చరించారు. ఆ దేశంలో నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టి ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించేందుకు సౌకర్యవంతంగా ఉన్న సమయంలో సొంత ఆర్థికవ్యవస్థనే ఆయన పట్టాలు తప్పిస్తున్నారన్నారు. అమెరికాకు ఎగుమతులు చేయడంపై ఆధారపడిన వియత్నాం వంటి దేశాలు ఈ నిర్ణయాలతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయని చెప్పారు. వీటితో పోలిస్తే భారత్‌పై టారిఫ్‌ల ప్రభావం పరిమితిగా ఉంటుందని చెప్పారు. మన జీడీపీతో పోలిస్తే ఎగుమతులు తక్కువగా ఉండటమే ఇందుకు కారణమని రాజన్ అభిప్రాయపడ్డారు. మన వృద్ధిరేటు పైనా పెద్దగా ప్రతికూల ప్రభావం ఉండదన్నారు. భారత్ ఇప్పుడు ఒక్క అమెరికాపైనే కాకుండా, టారిఫ్‌ల విధానాన్నే పూర్తిగా సరళీకరించాల్సి న సమయం ఆసన్నమైందని చెప్పారు. భారత్ ఇప్పుడు ఆర్థిక రక్షణాత్మక వైఖరి నుంచి దూరంగా జరిగి వాణిజ్య, పెట్టుబడుల వాతావరణాన్ని సంస్కరించాల్సి న అవసరం ఉందని రాజన్ అభిప్రాయపడ్డారు. తూర్పు, ఉత్తర దేశాలతోపాటు ఆర్సీఈపీ, ఆసియాన్ వంటి గ్రూపులు, చైనా, జపాన్ వంటి దేశాలతో వాణిజ్య సంబంధాలు బలోపేతం చేసుకోవాలన్నారు.



బీజింగ్‌తో న్యూఢిల్లీ వాణిజ్య లోటు ఉన్నా బ్యాలెన్స్‌గా వ్యవహరించి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ట్రంప్ టారిఫ్‌ల దెబ్బను తప్పించుకోవడానికి చైనా నుంచి వెళ్లిపోవాలని నిర్ణయించుకొన్న కంపెనీలకు భారత్ ఓ ఆకర్షణీయమైన ప్రదేశమని రాజన్ వెల్లడించారు. మనం సరైన నిర్ణయాలు తీసుకొంటే అమెరికా తక్కువ టారిఫ్‌లు విధించిన దేశాల్లో భారత్ ఉండటం, దేశీయంగా ఉన్న బలమైన మార్కెట్ వంటి భారీగా పెట్టుబడులను తీసుకొచ్చే అవకాశం ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించే నిర్ణయాలు తీసుకోవడంతో పాటు పన్ను చట్టాలను మరింత సరళీకరించాలి.

## గోల్డ్ లోన్స్‌పై త్వరలో ఆర్‌బిఐ మార్గదర్శకాలు..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 9:** బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు సంబంధించి నిబంధనలు కఠినతరం కానున్నాయి. దీనికి సంబంధించి మార్గదర్శకాలు జారీ చేస్తామని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించింది. దీంతో ముత్తూట్ ఫైనాన్స్, ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ వంటి రుణ జారీ సంస్థల షేర్లు భారీగా క్షీణించాయి. బంగారు ఆభరణాలు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవడం ఇటీవల విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో వీటిని అడ్డుకొనేందుకు ఆర్‌భిఐ చర్యలకు సిద్ధమవుతోందని కొన్ని రోజుల క్రితమే వార్తలు వచ్చాయి. దీనిపై ఆర్‌బిఐ తాజాగా స్పందించింది. వివిధ రకాల నియంత్రణ సంస్థలు అనుసరి స్తున్న మార్గదర్శకాలను సమన్వయం చేయడంతో పాటు, సాధ్యమైనంత వరకు రిస్క్ తగ్గించేందుకు త్వరలో సమగ్ర నిబంధనలతో మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొంది. ఎంపిసి సమావేశ వివరాల వెల్లడి సందర్భంగా ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా ఈ వ్యాఖ్యలు చేశారు. ఆర్‌బిఐ ప్రకటనతో ముత్తూట్ ఫైనాన్స్ షేర్లు 10శాతం మేర పతనమయ్యాయి. బిఎస్ఇలో ఆ కంపెనీ షేర్లు రూ.2063కు చేరాయి. ఐఐఎఫ్ఎల్ షేర్లు కూడా 8శాతం మేర క్షీణించాయి. మణప్పురం షేర్లు 3శాతం, చోళమండలం షేర్లు 4.7శాతం మేర పడ్డాయి.






Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.